జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం








రంగారెడ్డి మంగళవారం 30 డిసెంబర్ 2025 సంపుటి : 15 సంచిక : 281 వెల: రూ.5 పేజీలు: 08 RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com




## సీఎం రేవంత్‌కు షేక్‌హ్యాండ్ ఇచ్చి

# వెళ్లిపోయిన కేసీఆర్

- మూడోసారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్..
- బీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలతో భేటీ
- కృష్ణా జలాల పంపిణీపై జరగనున్న శీతాకాల సమావేశాలు రణరంగాన్ని తలపించే అవకాశాలున్నాయి.

**హైదరాబాద్**

తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు ప్రారంభం అయ్యాయి. సమావేశాలకు హాజరైన ప్రతిపక్ష నేత కేసీఆర్.. పట్టుమని అరగంట కూడా ఉండకుండా వెళ్లిపోయారు. అయితే ఈలోపే సభలో ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకున్నాయి. మూడోసారి అసెంబ్లీకి వచ్చిన కేసీఆర్.. బీఆర్ఎస్ఎల్పీలో ఎమ్మెల్యేలతో భేటీ అయ్యారు. ఆపై శాసన సభ ప్రారంభం అయ్యి.. జాతీయ గీతం ఆలాపన దాకా ఉన్నారు. అంతకంటే కాస్త ముందు.. సీఎం రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేత వద్దకు వెళ్లి పలకరించారు. - మిగతా3లో

# ఏపీలో ఇక 28 జిల్లాలు

- అన్నమయ్య జిల్లా కేంద్రం మదనపల్లె
- గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి మార్కాపురం జిల్లా
- పోలవరం కేంద్రంగా మరో జిల్లా
- బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు
- ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర
- పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపిన కేబినెట్



**అమరావతి**

ఆంధ్రప్రదేశ్‌లో జనవరి 1వ తేదీ నుంచి 28 జిల్లాలు కానున్నాయి. ఈ మేరకు అమరావతి రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సోమవారం జరిగిన కేబినెట్ సమావేశంలో పలు నిర్ణయాలకు ఆమోదం తెలిపారు. అనంతరం క్యాబినెట్ నిర్ణయాలను మంత్రులు నాదెండ్ల మనోహర్, సత్యకుమార్‌తో కలిసి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదుల మేరకు జిల్లాల ఏర్పాటులో మార్పులు, చేర్పులు చేసినట్లు తెలిపారు. 9 జిల్లాల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదని.. 17 జిల్లాల్లో కొన్ని మార్పులు చేసినట్లు వెల్లడించారు. ప్రజల కోరిక మేరకు డివిజన్లు, మండలాలు మార్చామన్నారు. గత ప్రభుత్వం సరిగా - మిగతా3లో



## అరావళి'పై 'సుప్రీం' స్టే పాత ఉత్తర్వుల నిలిపివేత

- గత నవంబర్ 20న సుప్రీంకోర్టు.. కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ సూచించిన నిర్వచనాన్ని ఆమోదించింది.
- స్థానిక భూతలానికి 100 మీటర్లు లేదా అంతకంటే ఎక్కువ ఎత్తులో ఉన్న ప్రాంతాలనే అరావళి శ్రేణిగా గుర్తించాలి
- కేవలం ఎత్తును ప్రాతిపదికగా తీసుకుంటే, దాదాపు 90 శాతం అరావళి ప్రాంతం రక్షణ కోల్పోతుంది



## పాకిస్థాన్‌లో కొత్త టెర్రరిస్ట్ లీడర్

- హఫీజ్, మసూద్ పనికిరారని భావిస్తున్న పాక్ ప్రభుత్వం
- ముఖాలు మార్చుకుంటున్న పాకిస్థాన్ టెర్రరిజం
- తెరపైకి కొత్త ఉగ్ర నేత యాకూబ్ షేక్
- యాకూబ్ ను 2012లోనే ఉగ్రవాదిగా గుర్తించిన అమెరికా

## బంగ్లాదేశ్ చొరబాటుదారులు ఎక్కడున్నా పంపించేస్తాం

- పొరుగు దేశం నుంచి రాష్ట్రంలోకి చొరబడిన బంగ్లాదేశీయులు ఇక్కడి ప్రజల సంస్కృతి, గుర్తింపులపై బెదిరింపులకు పాల్పడుతున్నారు
- ఆ ఓటుబ్యాంకును రక్షించుకునేందుకే ప్రతిపక్ష కూటమి ఓటరు జాబితా ప్రత్యేక ముమ్మర సవరణ(ఎస్ఐఆర్)ను వ్యతిరేకిస్తోంది
- కేంద్ర హోంమంత్రి అమిత్ షా



## అమరావతిలో రహదారి పనులు

# రయ్ రయ్

- 60 మీటర్ల వెడల్పుతో ట్రాఫిక్ ఫ్రీ 'ట్రంక్ రోడ్లు'
- వేగం పుంజుకున్న ప్రధాన రహదారుల నిర్మాణ పనులు
- వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలు
- ట్రాఫిక్ సమస్యలు రాకుండా 50, 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులు



**అమరావతి**

ప్రజా రాజధాని అమరావతిలో ప్రధాన రహదారుల (ట్రంక్ రోడ్ల) నిర్మాణ పనులు వేగం పుంజుకున్నాయి. వచ్చే వందేళ్ల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ సమస్యలు రాకుండా విశాలంగా, అధునాతన సదుపాయాలతో వీటిని నిర్మిస్తున్నారు. హైస్పీడ్ కనెక్టవిటీతో పాటు ట్రాఫిక్ సమస్యలు రాకుండా 50, 60 మీటర్ల వెడల్పుతో ఆర్టీరియల్ రహదారులు నిర్మిస్తున్నారు. ఈ-11, ఈ-13, ఈ-15 రహదారులను ఎన్‌హెచ్ 16కు అనుసంధానం చేయనున్నారు. అమరావతికి రవాణా సౌకర్యం కోసం సీడ్ యాక్సెస్ రోడ్డు నిర్మిస్తున్నారు. 9 వరుసలతో (ఈ-3) దీని నిర్మాణం జరుగుతోంది. ఈ రహదారుల్లో భూగర్భ విధానంలో వరద నీటి నిర్వహణ, తాగు నీరు, డ్రైనేజీలు, విద్యుత్తు, - మిగతా3లో




## ఢిల్లీని కమ్మేసిన పొగమంచు..

- విమాన, రైలు సేవలపై ప్రభావం..
- రెడ్ అలర్ట్ ఇష్యూ చేసిన ఐఎండీ
- అతిసమీపంలో వెళ్తున్న వాహనాలు కూడా కనిపించని పరిస్థితి
- ఢిల్లీ ఎయిర్‌పోర్టుకు రాకపోకలు సాగించే దాదాపు 128 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి

## తిరుమల ఘాట్ రోడ్డులో పొంచి

# ఉన్న ప్రమాదాలు



- మలుపుల్లో జాగ్రత్త!
- మితిమీరిన వేగంతో తిరుమల ఘాట్ రోడ్డులో తరచూ ప్రమాదాలు
- వైకుంఠ ఏకాదశి రద్దీ నేపథ్యంలో జాగ్రత్తలు తప్పనిసరి

**అమరావతి**

వైకుంఠ ఏకాదశి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో ఆర్టీసీ బస్సులు, వ్యక్తిగత వాహనాలు, ద్విచక్ర వాహనాల్లో తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య భారీగా ఉంది. తిరుమలకు వెళ్లేందుకు రెండో ఘాట్, కిందకు దిగేందుకు మొదటి ఘాట్‌రోడ్డులను అందుబాటులో ఉండగా వాహనదారులు మాత్రం ఎక్కడో ఒక చోట ప్రమాదాలకు గురవుతున్నారు. మలుపులపై అవగాహన లేక కొందరు, వేగంగా వచ్చి మరికొందరు ప్రమాదాల బారిన పడుతున్న నేపథ్యంలో అప్రమత్తంగా గమ్యస్థానాలను చేరుకోవాలని టీటీడీ అధికారులు సూచిస్తున్నారు. 2023లో ప్రమాదాల బారినపడి 60 మంది వరకు గాయపడగా, ముగ్గురు భక్తులు మృతిచెందారు. 2024వ సంవత్సరంలో మొదటి ఘాట్‌లోని మలుపుల వద్ద రెండు ద్విచక్రవాహన ప్రమాదాల్లో ఇద్దరు మృతిచెందారు. అప్రమత్తత ఎంతైనా అవసరం: 2025వ సంవత్సరంలో మొత్తం 28 ప్రమాద కేసులు నమోదయ్యాయి. గాయపడినవారు 17 మంది ఉండగా, ఐదుగురు భక్తులు మృతిచెందారు. మద్యం సేవించి వాహనాన్ని నడిపే (డ్రంక్ అండ్ డ్రైవ్) - మిగతా3లో




## మహా రాజకీయాల్లో కీలక పరిణామం..

- కలిసిపోయిన పవార్ కుటుంబం.. మున్సిపల్ ఎన్నికల్లో కలిసి పోటీ
- ప్రస్తుతం సీట్ల సర్దుబాటు జరుగుతోంది
- త్వరలో అధికారిక ప్రకటన వస్తుంది

# గుంటూరుకు మహర్దశ

**గుంటూరు :** గుంటూరు త్వరలో మిలియన్ ప్లస్ సిటీగా మారనుంది. 18 గ్రామాలను జీఎంసీలో విలీనం చేసేందుకు కౌన్సిల్ ఆమోదం తెలిపింది. దీంతో గుంటూరు జనాభా ;పది లక్షలకు పైగా చేరనుంది. మిలియన్ ప్లస్ సిటీగా మారితే.. కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పథకాలు, భారీ నిధులతో గుంటూరుకు మహర్దశం పట్టనుంది. రాజధాని అమరావతికి దగ్గర ఉండటం కూడా కలిసి వచ్చే అంశం. అయితే, ఈ విలీనంపై కొందరు అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు.గుంటూరు నగరాన్ని మిలియన్ ప్లస్ సిటీగా మార్చేందుకు రంగం సిద్ధమైంది. ఇప్పటి వరకు రాష్ట్రంలో మిలియన్ ప్లస్ నగరాలుగా విశాఖపట్నం, విజయవాడ మాత్రమే ఉండగా, ఇప్పుడీ జాబితాలోకి గుంటూరు కూడా చేరనుంది. 18 గ్రామాలను గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ (జీఎంసీ)లో విలీనం చేసేందుకుగాను, కౌన్సిల్ తాజాగా ఆమోదం తెలిపింది. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత, గుంటూరు నగరం 10 లక్షల జనాభాను దాటి మిలియన్ ప్లస్ సిటీగా అవతరిస్తుంది. మిలియన్ ప్లస్ సిటీగా మారడం వల్ల, కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రత్యేక పథకాలు, భారీ ఎత్తున నిధులు గుంటూరుకు లభించనున్నాయి.పది లక్షల కంటే ఎక్కువ జనాభా ఉన్న నగరాలను మిలియన్ ప్లస్ సిటీలుగా పరిగణిస్తారు. 2011 లెక్కల ప్రకారం గుంటూరు జనాభా 7.43 లక్షలు. ప్రస్తుతం ఇది 9.40 లక్షలకు చేరుకుందని అంచనా. అయితే దీనిలో విలీనం చేయనున్న 18 గ్రామాల్లో సుమారు 65 వేల మంది జనాభా ఉంది. వీరందరినీ కలిపితే గుంటూరు జనాభా పది లక్షలు దాటుతుంది. ఈక్రమంలోనే కౌన్సిల్ 18 గ్రామాలను జీఎంసీలో విలీనం చేసే ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది.అయితే, కొందరు సభ్యులు ఈ విలీన ప్రక్రియపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. గ్రామాల విలీనం వల్ల నిర్వహణపరమైన సమస్యలు తలెత్తుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే అధికారులు, సిబ్బంది కొరత ఉందని, జీఎంసీపై భారం పెరుగుతుందని వారు అభిప్రాయపడ్డారు. దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలని తూర్పు ఎమ్మెల్యే నసీర్ సూచించారు. ఈ ప్రక్రియను పూర్తి చేయడానికి మరో మూడు రోజులే గడువు ఉంది.పైగా ఈ విలీన ప్రక్రియ ఆఖరి క్షణాల్లో హడావుడిగా జరుగుతోందని విమర్శలు వస్తున్నాయి. అధికారులు, ప్రజాప్రతినిధులు సంవత్సరం పొడవునా ఈ అంశాన్ని పట్టించుకోకుండా, చివరి నిమిషంలో గ్రామాల విలీనంపై దృష్టి సారించడంపై విమర్శలున్నాయి. జీఎంసీ అధికారులు మూడు నెలల క్రితమే డీపీవోకు లేఖ రాసి, డిసెంబర్ 31 తుది గడువు అని చెప్పినా, ఈ నెల మొదట్లో ప్రత్యుత్తరం రావడంతోనే చర్చ మొదలైంది.జొన్నలగడ్డ, గొర్లవారిపాలెం, తోకవారిపాలెం, దాసుపాలెం, మల్లవరం, చినపలకలూరు, తురకపాలెం, చల్లావారిపాలెం, వెంగళాయపాలెం, ఓబులనాయుడుపాలెం, లాల్‌పురం గ్రామాల్లో గ్రామసభలు తీర్మానాలు చేశాయి. లామ్, కొర్నిపాడు, పుల్లడిగుంట, తక్కెళ్లపాడు, అగతవరప్పాడు, వెనిగండ్ల, పెదకాకాని గ్రామాల్లో ఎమ్మెల్యేల ఆమోదం, పంచాయతీల తీర్మానం జరగాల్సి ఉంది.




**విలీనం వల్ల ప్రయోజనాలు:**

కేంద్ర ప్రభుత్వ ప్రాజెక్టులు, ప్రత్యేక పథకాలు, నిధులు లభించనున్నాయి.

భవిష్యత్తులో స్మార్ట్‌సిటీ నగరాల జాబితాలో చేరే అవకాశం ఉంది.

విలీన గ్రామాల పరిధిలో దాదాపు 3 వేల ఎకరాల ప్రభుత్వ భూములున్నాయి. వీటిపై కేంద్ర, రాష్ట్ర సంస్థలు, పరిశ్రమలు ఏర్పాటై ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి.

జిల్లా కేంద్రానికి 30 కిలోమీటర్ల దూరంలోనే రాజధాని అమరావతి రూపుదిద్దుకోవడం, విలీన గ్రామాల పరిసరాల్లో ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) వెళ్లడం కూడా కలిసొచ్చే అంశాలు.

జీఎంసీలో అదనపు కమిషనర్ పోస్టుతో పాటు మరికొన్ని విభాగాలు, పోస్టులు మంజూరవుతాయి.

సర్కిళ్లు, జోన్లు ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని సభ్యులకు వివరించారు.

# ఏపీలో కొత్త కూటమికి స్పేస్ ఉందా

**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి రాష్ట్ర ప్రజలకు స్పష్టమైన అవగాహన ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో మూడు ప్రధాన ప్రాంతీయ పార్టీలు కీలకంగా ఉన్నాయి. వాటిలో సీనియర్ పార్టీగా తెలుగుదేశం పార్టీ కొనసాగుతుండగా, రెండో స్థానంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీఉంది. ఇక 2024 ఎన్నికల తర్వాత జనసేన పార్టీ కూడా అధికార కూటమిలో భాగంగా మూడవ ప్రాంతీయ శక్తిగా నిలిచింది. జాతీయ పార్టీలుగా కాంగ్రెస్, బీజేపీ ఉన్నప్పటికీ, వాటిలో బీజేపీ మాత్రమే కూటమి రాజకీయాలతో ప్రభావం చూపుతోంది. కమ్యూనిస్టు పార్టీలు కూడా ఉన్నా, పెద్దగా రాజకీయ ప్రభావం చూపించలేకపోతున్నాయి.ఈ పరిస్థితుల్లో ఏపీలో మరో కొత్త ప్రాంతీయ పార్టీకి అవకాశం ఉందా అనే ప్రశ్న మళ్లీ తెరపైకి వచ్చింది. కొత్త పార్టీలు ఏర్పడినా, వాటిని ఆదరించే రాజకీయ ఖాళీ నిజంగా ఉందా అనే చర్చ కూడా కొనసాగుతోంది. గత నాలుగు నుంచి ఐదు దశాబ్దాల రాజకీయ చరిత్రను పరిశీలిస్తే, ఏపీలో ఎక్కువగా రెండు పార్టీల మధ్యే పోటీ నడుస్తూ వచ్చింది.ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీటీడీపీ మధ్య పోరు ఎన్నో ఏళ్లపాటు కొనసాగింది. రాష్ట్ర విభజన తర్వాత అదే పోరు టీడీపీ వర్సెస్ వైసీపీగా మారింది. జనసేన మూడవ పార్టీగా రంగప్రవేశం చేసినా, కావాల్సినంత రాజకీయ స్థలం లేదని భావించి కూటమిలో భాగమై అధికారంలో కొనసాగుతోందన్న అభిప్రాయం ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో కొత్త రాజకీయ ప్రయోగాలు ఎంతవరకు ఫలిస్తాయన్నది రాజకీయ వర్గాల్లో చర్చకు దారి తీస్తోంది.పార్టీ పెట్టడం సులువే అయినా, దానికి సరైన స్పేస్ ఉందా లేదా అన్నది ముఖ్యమని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవల ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ చేసిన వ్యాఖ్యలు ఆసక్తి రేపాయి. బీసీలు, మైనారిటీలు, ఎస్సీ, ఎస్టీ, కాపులు కలిసి ఒక బలమైన రాజకీయ వేదిక ఏర్పడుతుందని ఆయన చెప్పారు. ఈ వ్యాఖ్యల తర్వాత రంగానాడు పేరుతో విశాఖపట్నంలో వంగవీటి రంగా వర్ధంతి సందర్భంగా నిర్వహించిన భారీ సభ మరింత చర్చకు కారణమైంది.ఈ సభకు రంగా కుమార్తె ఆశాకిరణ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆమె రాజకీయ పార్టీ ఏర్పాటు గురించి స్పష్టంగా చెప్పకపోయినా, రాష్ట్రవ్యాప్తంగా పర్యటించి రంగా ఆశయాల కోసం పోరాడతానని ప్రకటించారు. ఆమె తన ప్రసంగంలో టీడీపీ, జనసేన, వైసీపీపై విమర్శలు చేయడంతో, ఆమె భవిష్యత్ రాజకీయ అడుగులపై ఊహాగానాలు మొదలయ్యాయి. ముఖ్యంగా ఆమె వైసీపీలో చేరుతారన్న వార్తలపై ఈ ప్రసంగం ఒక రకమైన సమాధానంగా మారింది.ఇదే సభకు నిర్వహణ బాధ్యతలు తీసుకున్న రాధా రంగా మిత్రమండలినేతలు, తాము ఏపీలో ఒక బలమైన రాజకీయ శక్తిగా అవతరిస్తామని ప్రకటించడంతో కొత్త చర్చకు దారి తెరచింది. రాజకీయ శక్తి అంటే పార్టీనేనా? రంగానాడు ఒక రాజకీయ వేదికగా మారుతుందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. కొత్త పార్టీ వస్తే అదే పేరుతో ఏర్పడుతుందా అనే చర్చ కూడా సాగుతోంది.ఈ సభలో పాల్గొన్న తెలంగాణకు చెందిన బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య కూడా బీసీలు, బడుగులు, కాపులు కలసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. దీంతో బహుజన వర్గాల కోసం ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ఏర్పడుతుందా అన్న ఆసక్తి పెరిగింది. ఆశాకిరణ్ రాష్ట్ర పర్యటన పూర్తయ్యాక ఆమె ప్రసంగాలు, ఆలోచనలు చూసిన తర్వాతే ఈ అంశంపై స్పష్టత వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.



**చీలిక కోసం ఆరాటం**

2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీవిజయం సాధించింది.. అయితే తెరపైకి కాపు రిజర్వేషన్ ఉద్యమం వచ్చింది. ఎన్నికల్లో భాగంగా కాపులను బీసీల్లో చేరుస్తామని హామీ ఇచ్చినందున అమలు చేయాల్సిందేనని కాపు రిజర్వేషన్ ఉద్యమ నాయకుడు ముద్రగడ పద్మనాభం డిమాండ్ చేశారు. అప్పట్లో ఉద్యమం పతాక స్థాయికి చేరింది. ఈ క్రమంలోనే తునిలో రైలు విధ్వంసం ఘటన చోటుచేసుకుంది. 2015లో ఈ ఘటన జరిగింది. అయితే అప్పట్లో ఈ ఘటన వెనుక వైసీపీ హస్తం ఉందని ఆరోపణలు వచ్చాయి. సాక్షాత్ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. దీని వెనుక వైసిపి గుండాలు ఉన్నారని ఆరోపించారు. అయితే ఈ ఘటనతో కాపు సామాజిక వర్గంలో చేంజ్ కనిపించింది. అప్పటి తెలుగుదేశం పార్టీకి దూరమయ్యారు కాపులు. కాపుల్లో టిడిపి ప్రభుత్వం పట్ల అసంతృప్తి మొదలు కావడానికి తుని విధ్వంస ఘటన ఒకటి కారణం.ఇప్పుడు రంగా సేన ద్వారా కాపులు రాజకీయంగా యాక్టివ్ కావాలని భావిస్తున్నారు. అదే విషయాన్ని వైసిపి అనుకూల మీడియా హైలైట్ చేస్తోంది. తద్వారా కాపు సామాజిక వర్గంలో చీలికను ఆశిస్తున్నట్టు కనిపిస్తోంది. విశాఖలో ఈరోజు జరుగుతున్న భారీ బహిరంగ సభకు ఎక్కువమంది వైసిపి సానుభూతిపరులే వెళ్తుండటం కొత్త చర్చకు దారితీస్తోంది. ఇప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రంగంలోకి దిగి కాపులను సమీకరించినట్లు ప్రచారం సాగుతోంది. త్వరలో వంగవీటి ఆశా కిరణ్ సైతం వైసీపీలో చేరుతారని ఒక ప్రచారం ఉంది. కూటమిలో కాపులు దూకుడుగా ఉన్నారు . దానికి కళ్లెం వేయాలని చూస్తోంది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ. అందుకే కాపు సేన ద్వారా ప్రయత్నాలు చేస్తోందన్న టాక్ ఉంది. అప్పట్లో తుని రైలు విధ్వంసం మాదిరిగానే.. ఈ సభతో టిడిపి పట్ల కాపుల్లో వ్యతిరేకత ప్రారంభమవుతుందని ఆశిస్తోంది. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# ఆస్కింగ్ వర్సెస్ సేయింగ్....

**అనంతపురం :** జస్ట్ ఆస్కింగ్ పేరుతో సోషల్ మీడియాలో బీజేపీని వ్యతిరేకించే నటుడు ప్రకాష్ రాజ్ కు, బీజేపీ జాతీయ కౌన్సిల్ మెంబర్ అయిన విష్ణువర్ధన్ రెడ్డికి మధ్య సోషల్ మీడియాలో వార్ జరుగుతోంది. విశాఖపట్నంలో కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలో మాట్లాడిన ప్రకాష్ రాజ్.. మావోయిస్టుల్ని ఎందుకు కాల్చి చంపుతున్నారని.. వారిని జన జీవన స్రవంతిలోకి వచ్చేలా చూడాలన్నారు. అదే సమయంలో ఆరెస్సెస్ లో మహిళలకు ఎందుకు ప్రాధాన్యత ఇవ్వరని ప్రశ్నించారు. ఈ విమర్శలపై బీజేపీ జాతీయ కౌన్సిల్ సభ్యులు విష్ణువర్ధన్ రెడ్డి స్పందించారు. అయితే ఆయన స్పందనపైనా ప్రకాష్ రాజ్.. వెంటనే రియక్ట్ అయ్యారు కాలిందా అంటూ స్పందించారు. దీనికి విష్ణువర్ధన్ రెడ్డి ఘాటుగా రిప్లయ్ ఇచ్చారు. కాలిన వాసన ఎక్కడ వస్తుందో మీ మాటల ద్వారానే తెలిసిపోతోందని నిజం చెప్పులేసుకునేలోపు అబద్ధం ప్రపంచం అంతా చుట్టి వస్తుందన్నట్లుగా ఉద్దేశపూర్వకంగా చేసే తప్పుడు ప్రచారాలకు వెంటనే కౌంటర్ ఇవ్వకపోతే మీలాంటి వాళ్లు చేసే తప్పుడు ప్రచారాలు వేగంగా ప్రజల్లోకి వెళ్తాయన్నారుమావోయిస్టులు ఎంతో మంది అమాయకుల్ని చంపారు. అందులో ఎక్కువ మంది గిరిజనులు ఉన్నారు. పోలీసులు ఉన్నారు. రాజకీయ నేతలు ఉన్నారు. ఏ కారణంతో చంపినా? అసలు అలా చంపే హక్కు ఉందని ఎప్పుడైనా ప్రశ్నించారా .. అడవిలో తమ పట్టు సడలిపోతుందని అడవి బిడ్డల్ని ఇన్‌ఫార్మర్ల పేరుతో ఇష్టారీతిన చంపినప్పుడు మాట్లాడారా.. అని ప్రశ్నించారు. మావోయిస్టులు లొంగిపోవడానికి అన్ని అవకాశాలు కల్పించారని.. లొంగిపోయిన వాళ్లు వేల మంది ఉన్నారని.. విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీలో పండిపోయిన నేతలు కూడా ఆరెస్సెస్ ఎంత గొప్పదో చెబుతున్నారని ఇప్పుడు ఆరెస్సెస్ గురించి ఎందుకు వ్యతిరేకతంగా మాట్లాడతారని ప్రశ్నించారు. అన్నీ తెలిసినా ఎర్రపార్టీల నీడకు వెళ్లి చల్లగా నాలుగు అబద్దాలు చెప్పారని మేం స్పందించేసరికి నీకు కాలిందా అని రివర్స్ లో ప్రశ్నించారు. గతంలోనూ వీరి మధ్య వాదోపవాదాలు జరిగాయి.

## ఏపీలో ఇక 28 జిల్లాలు..

-మొదటిపేజీ తరువాయి

ఆలోచించకుండా జిల్లాల విభజన చేసిందని విమర్శించారు. గతంలో పారదర్శకంగా చేసుంటే ఈ సమస్యలు వచ్చేవి కావని మంత్రులు నాదెండ్ల, సత్యకుమార్ వ్యాఖ్యానించారు. గ్రేటర్ విజయవాడ, గ్రేటర్ తిరుపతి ప్రతిపాదనలు ఉన్నాయి. గ్రేటర్ సిటీలుగా అభివద్ధి చేస్తామని సీఎం అన్నారు. రాజముద్రతో 21.8 లక్షల పాస్‌బుక్‌లు పంపిణీ చేస్తున్నాం. జవనరి 9లోగా పాస్‌బుక్‌ల పంపిణీ పూర్తి చేస్తాం. తప్పులు సరిచేశాకే పాస్‌బుక్‌లు ఇవ్వాలని ఆదేశించాం. పాస్‌బుక్‌లపై గత పాలకుల ఫొటోలు తొలగించాం. పోలవరం పరిసర ప్రాంతాలను అభివద్ధి చేస్తామని సీఎం చంద్రబాబు చెప్పారు. రాయచోటిని మరింత అభివద్ధి చేసేందుకు సీఎం హామీ ఇచ్చారు. మంత్రి మండిపల్లిని పిలిచి సీఎం చంద్రబాబు ఓదార్చారు. పరిపాలనా సౌలభ్యం కోసం నిర్ణయాలు తీసుకున్నాం" అని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా రూ. 50 వేల కోట్ల వరకూ ఎన్టీఆర్ భరోసా పేరిట పింఛన్లు అందించాం. సచివాలయాల విషయంలోనూ చాలా మార్పులు చేశాం. ఇప్పటి వరకు రూ. 1200 కోట్లు వెచ్చించి రోడ్లను వేశాం. రూ. 2,500 కోట్లు మంజూరు చేసి రోడ్లను మరమ్మతు చేయిస్తున్నాం. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ప్రతి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమం తీసుకొచ్చారు. గ్రామ, వార్డు సచివాలయాలను స్వర్ణ గ్రామం, స్వర్ణ వార్డుగా మారుస్తున్నాం అని మనోహర్ తెలిపారు.

క్యాబినెట్ నిర్ణయాలు ఇవే..

విశాఖలో ఆసుపత్రి నిర్మాణానికి భూమి కేటాయింపు. పెనుగొండను వాసవీ పెనుగొండగా మార్చేందుకు ఆమోదం. మార్కాపురం, గిద్దలూరు, కనిగిరి, యర్రగొండపాలెం కలిపి జిల్లా. బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు .

అన్నమయ్య జిల్లా పేరు అలాగే ఉంటుంది.. జిల్లా కేంద్రం మాత్రం మదనపల్లె బనగానపల్లె, అడ్డరోడ్డును డివిజన్లగా ఏర్పాటు. ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర. అద్దంకి నియోజకవర్గం బాపట్ల జిల్లా నుంచి ప్రకాశం జిల్లాకు మార్పు. ప్రకాశం జిల్లాలో అద్దంకి సబ్‌డివిజన్‌లోనే దర్శి నియోజకవర్గం. రాజంపేటను కడప జిల్లాలో, రైల్వేకోడూరును తిరుపతి జిల్లాలోకి, కడపలోకి సిద్ధవటం, ఒంటిమిట్ట మార్పు. ప్రత్యేక రెవెన్యూ డివిజన్‌గా మడకశిర .

## సైబర్ నేరాలకు నిలయం చైనా

-మొదటిపేజీ తరువాయి

వివరిస్తాం. సంక్రాంతి పండుగ తర్వాత వర్క్‌షాప్ ఉంటుంది. సరికొత్త పోలీసింగ్ కనిపించేలా వర్క్‌షాప్ ద్వారా తెలియజేస్తాం. చట్టానికి అందరూ సమానమే. వ్యతిరేకంగా వెళ్లేవారిపై చర్యలు తీసుకుంటాం. ఎప్పటికప్పుడు నిఘా ఉంచి మావోయిస్టులను పట్టుకున్నాం. గతేడాదితో పోలిస్తే ఈసారి రాష్ట్రంలో క్రైం మ్రేట్ చాలా తగ్గిందని ఆంధ్రప్రదేశ్ డీజీపీ హరీష్ కుమార్ గుప్తా తెలిపారు.

## అమరావతిలో రహదారి పనులు రయ్ రయ్

-మొదటిపేజీ తరువాయి

ఇంటర్‌నెట్ వంటి సదుపాయాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఎన్-7 రహదారిపై వంతెన నిర్మాణం, అనంతవరం సమీపంలో ఈ-5 రోడ్డు నిర్మాణపనులు వేగంగా పుంజుకున్నాయి. 2026 ఫిబ్రవరి చివరి నాటికి ఈ-3 రోడ్డును ప్రకాశం బ్యారేజ్ సమీపంలో మంగళగిరి రోడ్డుకు అనుసంధానం చేసే పనులు పూర్తి చేసే లక్ష్యంతో ఏడీసీఎల్ ముందుకుసాగుతోంది. ఇందుకోసం తాడేపల్లి వద్ద స్టీల్ బ్రిడ్జి నిర్మిస్తున్నారు. ఏడాదిలో ప్రధాన రహదారులన్నీ ఒక రూపు సంతరించుకుంటాయని, ప్రస్తుతం ట్రంక్ రోడ్లు నిర్మాణాల్లో మౌలిక సదుపాయాల ఏర్పాటు పనులు వేగంగా జరుగుతున్నాయని ఏడీసీఎల్ (అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) సీఈ నరసింహమూర్తి తెలిపారు.

**చెన్నై- కోల్‌కతా రహదారితో అనుసంధానం**

మరోవైపు రాజధాని అమరావతిని యర్రబాలెం నుంచి చెన్నై- కోల్‌కతా జాతీయ రహదారితో (ఎన్‌హెచ్-16) అనుసంధానించే ఇ-13 రోడ్డు నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. రాజధాని మాస్టర్‌ప్లాన్‌లో భాగంగా నెక్కల్లు నుంచి యర్రబాలెం వరకు ప్రతిపాదించిన ఇ-13 రహదారిని ఇప్పుడు ఎన్‌హెచ్-16 వరకు పొడిగిస్తున్నారు. ఇది విజయవాడ- మంగళగిరి మధ్య డీజీపీ కార్యాలయం సమీపంలో ఎన్‌హెచ్-16తో కలుస్తుంది. యర్రబాలెం నుంచి నుంచి ఎన్‌హెచ్-16 వరకు సుమారు 3.54 కి.మీ. ఈ రహదారి మార్గంలో కొండలు ఉన్నాయి. సుమారు కిలోమీటరు పొడవున కొండలపై ఘాట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఈ రహదారి నిర్మాణం కొంత దూరం ఎలివేటెడ్ కారిడార్, ఆ తర్వాత కొంత దూరం కొండపై రహదారి, మళ్లీ కొంత దూరం ఎలివేటెడ్ కారిడార్, మళ్లీ కొంత దూరం కొండపైన, ఆ తర్వాత ఫ్లైఓవర్, చివర్లో ట్రంపెట్ ఇలా సాగుతుంది. రహదారి నిర్మాణానికి మంగళగిరి ఎయిమ్స్ సమీపంలోని కొండను చదును చేయడం వంటి పనులు చురుగ్గా సాగుతున్నాయి.

**రాజధానిలోని నెక్కల్లు నుంచి ఎన్‌హెచ్-16 వరకు 11 కి.మీ.**

రాజధాని మాస్టర్‌ప్లాన్ ప్రకారం ఇ-13 రహదారిని నెక్కల్లు నుంచి యర్రబాలెం వరకు 7.5 కి.మీ. దూరం నిర్మిస్తున్నారు. ఇది ఆరు వరుసల రహదారి. 2024లో రాజధాని పనుల్ని పునఃప్రారంభించాక అమరావతిని బయటి ప్రాంతాలతో అనుసంధానించేందుకు కొన్ని రహదారుల్ని పొడిగించాలని ప్రభుత్వం నిర్ణయించింది. దానిలో భాగంగా ఇ-13 రహదారిని యర్రబాలెం నుంచి ఎన్‌హెచ్-16 వరకు పొడిగిస్తున్నారు. ఈ దూరం సుమారు 3.54 కి.మీ. దీన్ని కూడా ఆరు వరుసలుగా నిర్మిస్తున్నారు. మధ్యలో కొంత అటవీ భూమి ఉండటంతో రోడ్డు నిర్మాణానికి కేంద్ర అటవీ, పర్యావరణశాఖ అనుమతులు తీసుకున్నారు. రూ.384 కోట్ల అంచనా వ్యయంతో రోడ్డు నిర్మాణం చేపట్టారు.

## తిరుమల ఘాట్ రోడ్డులో పొంచి ఉన్న ప్రమాదాలు

-మొదటిపేజీ తరువాయి

కేసులు 40, పెట్టీ కేసులు 1090 నమోదైన నేపథ్యంలో అధికారులు సైతం తనిఖీలు పెంచాల్సిన అవసరం ఉంది.

**వీటిని మాత్రం దృష్టిలో ఉంచుకోవాలి**

తిరుమలకు వెళ్లేటటువంటి మొదటి ఘాట్‌రోడ్డు పొడవు 19 కిలోమీటర్లు ఉండగా తిరుమల నుంచి తిరుపతికి దాదాపు 58 మలుపులు ఉన్నాయి. వాహనాలు కిందకు దిగాలంటే కనీసం 40 నిమిషాల వ్యవధిని తప్పనిసరిగా తీసుకోవాలి. రెండో ఘాట్‌రోడ్డు 18 కిలోమీటర్లు ఉండగా ఆరు మలుపులు ఉన్నాయి. ఈ దారిలో కనీసం 28 నిమిషాల సమయం పాటించాలి. వేగనియంత్రణకు అలిపిరి, తిరుమలలో టోల్‌గేట్లను టీటీడీ ఏర్పాటు చేసింది. నైపుణ్యం కలిగిన డ్రైవర్లు మాత్రమే ఇటువంటి మార్గంలో సురక్షితంగా వాహనాన్ని నడపగలిగే సామర్థ్యం ఉంటుంది. సుదూర ప్రాంతాల నుంచి సొంత వాహనాల్లో వచ్చే చోదకులకు మలుపులపై అవగాహన ఉండదు. అందుకే కనీస వేగంలో వెళ్లేలా చూసుకోవాలి. నిద్రమత్తులో ఉన్నవారు తగిన విశ్రాంతి తీసుకున్న తర్వాతే తిరుగు ప్రయాణం కావడం, కొండపైకి రావడం వంటివి చేయాలి. ద్విచక్ర వాహనదారులు విధిగా శిరస్త్రాణం ధరించాలి. స్థానికంగా కార్లు, జీపులు నడిపే డ్రైవర్లు విధిగా నిబంధనలను పాటించాలి. వేగంగా వెళ్లి టోల్‌గేట్లకు ముందు ఆపడం వంటివాటిని మానుకోవాలి. గతంలో: తిరుమల పర్వత మార్గాలు ఎంత అందంగా ఉంటాయో, అంతే ప్రమాదకరంగా కూడా ఉంటాయి. ముఖ్యంగా వర్షాకాలంలో కొండచరియలు జారిపడే ప్రమాదం ఎప్పుడూ ఉంటుంది. గత కొన్ని సంవత్సరాలుగా పలుమార్లు పెద్ద పెద్ద రాళ్లు రహదారిపై పడుతుండటంతో వాహన రాకపోకలు తీవ్ర అంతరాయం కలిగింది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తోంది. అదే 'రాక్ బోల్టింగ్', 'రాక్ ఫెన్సింగ్' విధానమని అంటారు. రాక్ బోల్టింగ్ అంటే ఏమిటి?: రాక్ బోల్టింగ్ అంటే పర్వత ప్రాంతాల్లో కొండచరియలు విరిగిపడకుండా నిరోధించే ఆధునిక ఇంజినీరింగ్ పద్ధతిగా భావించవచ్చు. దీనిలో పెద్ద రాళ్లు లేదా కొండగోడలలో ఉక్కు బోల్టులను బిగించి వాటిని కాంక్రీటుతో బలపరుస్తారు. ఆపై వాటి చుట్టూ ఇనుప వలలను వేస్తారు. ఈ పద్ధతి ద్వారా కొండలోని రాళ్లు కదలకుండా పటిష్ఠంగా ఉండేందుకు దోహదపడతాయి. తిరుమల ఘాట్ రోడ్లలో ఈ పద్ధతిని ఉపయోగించడం ద్వారా, వర్షాల సమయంలో రాళ్లు జారిపడే ప్రమాదాలు గణనీయంగా తగ్గనున్నాయి. మద్రాస్ నిపుణుల సాయంతో: టీటీడీ అధికారులు ఈ ప్రాజెక్టుకు ఐఐటీ మద్రాస్‌తో పాటు ఇతర సంస్థల నిపుణులను సైతం సంప్రదించారు. వీరు ఘాట్ రోడ్లలోని అతి ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి, అక్కడ తగిన రాక్ బోల్టింగ్ విధానాన్ని సూచించారు. ప్రస్తుతం తిరుమల ఘాట్ రోడ్లలో పలు సున్నిత ప్రాంతాలను గుర్తించారు. ప్రతి ప్రాంతంలో రాళ్ల స్థితి, మట్టిరకం, వర్షపాతం, రహదారి ఎత్తు వంటి అంశాలను పరిశీలించి తగిన బోల్టింగ్ డిజైన్ అమలు చేస్తున్నారు.

# తుగ్గలి రైల్వే స్టేషన్లో కొత్తగా నడవనున్న ప్యాసింజర్ ట్రైన్ల ను ఆపాలని





## తుగ్గలి స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రం అందజేసిన బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మన్న

**తుగ్గలి డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** నంద్యాల ఎంపీ బైరెడ్డి శబిర విన్నపం మేరకు రైల్వే అధికారులు గుంతకల్ విజయవాడ మధ్య కొత్తగా నడవబోతున్న ప్యాసింజర్ ట్రైన్లు ను తుగ్గలి రైల్వే స్టేషన్ లో ఆపాలని బిజెపి పార్టీ ఆధ్వర్యంలో సోమవారము ప్రజలు తహసిల్దారు కు, రైల్వే స్టేషన్ మాస్టర్ కు వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మండల అధ్యక్షులు లక్ష్మన్న, బిజెపి నాయకులు రాంపల్లి రంగయ్య, టిడిపి నాయకులు బెస్త కృష్ణయ్య, రాతన కొత్తూరు కోటేశ్వరరావు లు మాట్లాడుతూ నంద్యాల ఎంపీ బైరెడ్డి శబిర విన్నపం మేరకు రైల్వే అధికారులు నంద్యాల గుంతకల్ మధ్య పగలుపూట ప్యాసింజర్ ట్రైన్లు తిప్పేందుకు కొత్త ప్యాసింజర్ ట్రైన్లు ఈ మార్గం గుండా త్వరలో నడవనున్నాయని అన్నారు. అయితే ఈ ఈ ప్యాసింజర్ ట్రైన్లు తుగ్గలి రైల్వే స్టేషన్లో ఆగవని ట్రైన్ షెడ్యూల్లో ఉందన్నారు. తుగ్గలి రైల్వే స్టేషన్ కు 10 కిలోమీటర్ల దగ్గర్లోనే బంగారు ఉత్పత్తి చేసే జొన్నగిరి గోల్డ్ మైన్స్, భారతదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన అశోకుని శిలా శాసనాలు, ప్రసిద్ధిగాంచిన పెరవలి రంగనాథ స్వామి ఆలయంలో ఉన్నాయన్నారు. అలాగే తాలూకా హెడ్ క్వార్టర్ పత్తికొండ కూడా ఉందన్నారు. వీటితోపాటు దాదాపు 20 గ్రామముల ప్రజలు తుగ్గలి రైల్వే స్టేషన్ నుండే ఇతర ప్రాంతాలకు వెళుతున్నారని అన్నారు. అంతేగాక గుంతకల్ నంద్యాల మధ్య ఉండే రైల్వే స్టేషన్లో అత్యధికంగా ఆదాయం వచ్చే రైల్వే స్టేషన్ కూడా తుగ్గలి రైల్వే స్టేషన్ అని అన్నారు. అందువల్ల తుగ్గలి రైల్వే స్టేషన్లో కొత్తగా నడవనున్న ప్యాసింజర్ ట్రైన్ల ను ఆపాలని కోరారు. ఈ విషయంపై త్వరలో గుంతకల్ రైల్వే డిఆర్ఎం ను, పార్లమెంటు సభ్యులు బస్తిపాటి నాగరాజును, శాసనసభ్యులు కెఈ శ్యామ్ కుమార్ ను కూడా కలిసి వినతి పత్రం అందజేస్తామని తెలిపారు.

# వాడపల్లి దేవస్థానం డైరెక్టర్గా శ్రీనివాస్ యాదవ్ ప్రమాణ స్వీకారం





## ఎటపాక టీడీపీ నాయకుల ఘన సన్మానం భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు దక్కాలని ఆకాంక్ష

**ఎటపాక, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** ప్రముఖ పుణ్యక్షేత్రం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు నూతన డైరెక్టర్గా రంపచోడవరం నియోజకవర్గ అబ్జర్వర్ కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ సోమవారం అధికారికంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ఎటపాక మండల తెలుగుదేశం పార్టీ నాయకులు
ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ యాదవ్ నియామకం పట్ల ఎటపాక టీడీపీ శ్రేణుల్లో హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. స్వామివారి ఆశీస్సులతో ఈ కీలక బాధ్యతలను స్వీకరించిన ఆయనకు నాయకులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. పార్టీ పట్ల ఆయన చూపిస్తున్న అంకితభావం, సేవా దృక్పథానికి గుర్తింపుగా ఈ పదవి లభించిందని నాయకులు ఈ సందర్భంగా కొనియాడారు. రానున్న కాలంలో శ్రీనివాస్ యాదవ్ మరిన్ని రాష్ట్ర స్థాయి, ఉన్నత నామినేటెడ్ పదవులను అధిరోహించి ప్రజలకు మరింత సేవ చేయాలని నాయకులు ఆకాంక్షించారు. దేవస్థానం అభివృద్ధిలో ఆయన తనదైన ముద్ర వేస్తారని పార్టీ కార్యక ర్తలు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎటపాక టీడీపీ మండల అధ్యక్షులు బొల్లా పుల్లయ్య ,వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు, అరకు పార్లమెంట్ కార్యదర్శి ముప్వా శ్రీనివాస్ ,సొసైటీ చైర్మన్ మాచినేని రాజేష్, మాజీ ఎంపీపీ రాయి మాధవరావు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి సాగుతో పండించిన పంటలే ఆరోగ్యానికి శ్రేయస్కరం




**- చాగలమర్రి , రూరల్ డిసెంబర్29(ప్రజా జ్యోతి న్యూస్) :** ప్రకృతి సాగుతో పండించిన పంటలను ఆహారంగా తీసుకోవడం ఆరోగ్యానికి శ్రేయస్కరమని ప్రకృతి వ్యవసాయ మండల ఇన్చార్జి పి. నాగేశ్వరరెడ్డి,ఎంపీడీఓ కార్యాలయ సీనియర్ సహాయకులు బాలనరసింహులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ ఆవరణలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన కూరగాయలు,ఆకుకూరల స్టాల్ ఏర్పాటు చేశారు. ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల పట్ల ప్రజలు చూపిన స్పందనపై నిర్వాహకులు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయ విధానాలు భూసారాన్ని కాపాడుతూ తక్కువ ఖర్చుతో సాగు చేయడానికి దోహదపడతాయని, పర్యావరణ సమతుల్యతను నిలబెట్టడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. సహజంగా పండిన ఆహార పదార్థాలను వినియోగించడం ద్వారా రసాయనాల ప్రభావం తగ్గి ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చన్నారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ రూపసి రాజ్ ,కమ్యూనికేషన్స్ ఎన్ఎఫ్ఐ అభిషేక్ రాజ్, జిఎస్డబ్ల్యూఎస్ సిబ్బంది పర్వీన్,హరిత,యూనిట్ ఇన్చార్జ్ నిరంజన్, ఐసీఆర్పీలు భాషా, లక్ష్మీ నరసమ్మ, రైతులు పాల్గొన్నారు.



**డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి):** కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి శ్రీధర్రెడ్డి, డి.పి.ఓ వసుమతి,డ్వామా పి.డి.గంగా భవాని, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ డిప్యూటీ డైరెక్టర్ నాగ శేకర్ ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేసి అర్జీదారుడు సంతృప్తి చెందేలా నిర్ణీత గడువులోపు అర్జీలను పరిష్కరించాలన్నారు. ప్రధానంగా భూసమస్యలు, ఇతర రెవెన్యూ అంశాలకు మరియు పింఛన్లకు సంబంధించి అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని వాటిని పరిష్కరించే దిశగా అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలన్నారు. పరిష్కరించలేని సమస్యను ఎందుకు పరిష్కరించలేకపోతున్నారో అర్జీదారులకు సవివరంగా వివరించాలన్నారు. ప్రజా సమస్య పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను బియాండ్ యస్.యల్ .ఏ పోకుండా చూడాలని అధికారులకు సూచించారు. సజావుగా సాగేందుకు అన్ని ఏర్పాట్లును జిల్లా అధికారులు చేపట్టారు. వీటిలో సహాయకులతో కూడిన అర్జీ స్వీకరణ కౌంటర్లు, రిసెప్షన్ సదుపాయం, జిల్లా మరియు మండల స్థాయి అధికారుల హాజరు, వికలాంగులకు ప్రత్యేక సదుపాయాలు, తాగునీటి సౌకర్యం, అర్జీల పర్యవేక్షణ, ప్రత్యేక క్యూ లైన్లు తదితర ఏర్పాట్లు చేయడంతపాటు షామ్యానలు వేసి నీడను కల్పించారు. సోమవారం జరిగిన ప్రజాపిర్యాదుల పరిష్కార వేదికలో నూతనంగా ఫిర్యాదుల స్వీకరణకు డివిజనుల వారీగా రెవెన్యూ క్లినిక్ ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి అర్జీల సప్పర పరిష్కారానికి శ్రీకారం చుట్టారు.

# పేదలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్నఆర్ధిక సహకారం అభినందనీయం.



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. డిసెంబర్ 30. :** అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులకు ఆర్ధిక ఇబ్బందులు పడుతున్న పేదలకు వసుధ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు అన్నారు. పోడూరు గ్రామానికి చెందిన గుబ్బల మోహనరావు భవన నిర్మాణ కార్మికునిగా పనిచేస్తున్నాడు. నాలుగు నెలల కిందట మోహనరావు భవన నిర్మాణ పనుల్లో ఉండగా ఒకటో అంతస్థ నుంచి ప్రమాదవశాత్తు కిందకు పడిపోయాడు. ఈ ప్రమాదంలో అతను వెన్నుముకకు తీవ్ర గాయమై అనారోగ్యంతో అప్పటినుంచి మంచానికే పరిమితం అయ్యాడు. అతను వైద్య ఖర్చులకు కుటుంబ సభ్యులు ఆర్ధికంగా ఇబ్బందులు పడుతున్నారు. అతని దీనస్థితిని వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు కు తెలియగా ఆయన వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు ఈ విషయాన్ని వివరించారు. వెంటనే స్పందించిన మంతెన వెంకటరామరాజుకుమానవతా హృదయంతో మోహనరావు వైద్య ఖర్చులకు వసుధ ఫౌండేషన్ నుండి రూ. 20 వేల ఆర్ధిక సాయం మంజూరు చేశారు. సంబంధిత చెక్కును సోమవారం పోడూరులో పాలకొల్లు క్షత్రియ పరిషత్ అధ్యక్షులు చేకూరి సూరిబాబు, సొసైటీ చైర్మన్ రుద్రరాజు శివాజీరాజు చేతుల మీదుగా బాధితుడు మోహనరావు తల్లి గుబ్బల పద్మావతికి అందజేశారు. ఈ సందరరేగా చేకూరి సూరిబాబు, మాట్లాడుతూ పేద రోగులకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆ సంస్థ చైర్మన్ మంతెన వెంకట్రామరాజు అందిస్తున్న ఆర్ధిక సహాయం సూర్తిదాయకమన్నారు. రుద్రరాజు శివాజిరాజు మాట్లాడుతూ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి అనారోగ్యం పాలైన మోహనరావు కు వైద్య ఖర్చులకు ఆర్థికసాయం అందించడం వసుధ పౌండేషన్ అందిస్తున్న ఆర్ధిక సేవలకు నిదర్శనం అన్నారు. బాధితుడు మోహనరావు, కుటుంబ సభ్యులు, పలువురు గ్రామస్తులు వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకటరామరాజుకు కృతజ్ఞతలు తెలిపారు. స్థానిక పెద్దలు రుద్రరాజు ఆంజనేయరాజు. వసుధ ఫౌండేషన్ కన్వీనర్ పెనుమత్స బుద్ధరాజు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

## మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు



**తుగ్గలి డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి) :** తుగ్గలి మండలంలో రబి 2025-26 గాను సుమారుగా 12 వేల ఎకరాల పంట నమోదు జరుగుతా ఉంద ఇప్పటివరకు మూడు వేల ఎకరాలలో పంట నమోదు కార్యక్రమం జరిగి ఉన్నదిరైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు కార్యక్రమం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు. అలాగే ఏపీ ఎఫ్ ఆర్ అనే పోర్టల్ లో రైతుల విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమానికి ఇంకా 3500 మంది రైతులు పెండింగ్లో ఉన్నారు జొన్నగిరి 535 తుగ్గలి 878 చెన్నంపల్లి ఎనిమిది వందల నలభై మూడు జి ఎర్రగుడి 458 బొందిమడుగుల 421 పెండేకల్ 680 ఎద్దులదొడ్డి 440 రాతన 388 పగిడిరాయి 375 పైన తెలిపిన గ్రామాల రైతులందరూ రైతు సేవ కేంద్రాలకు వచ్చి ఆంధ్రప్రదేశ్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ రిజిస్టర్ విశిష్ట సంఖ్యను పొందవలెను ఈ నెంబర్ లేనియెడల పిఎం కిసాన్ కూడా పడదు మండలంలో యూరియాకు ఎటువంటి ఇబ్బంది లేదు అవసరమైన రైతులు మండల వ్యవసాయ అధికారులు సంప్రదించవలెను అని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలిపారు

## గూడూరు డివిజన్ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

## DSP గీతా కుమారి ప్రజలకు డీఎస్పీ సూచనలు



**డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నూతన సంవత్సర వేడుకల్లో ఎవరైనా అల్లర్లకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు. 31వ తేదీ రాత్రి ఎవరైనా బైక్ రేసింగ్ నిర్వహిస్తే వారిపై చర్యలు తీసుకుంటాను. రోడ్లపై కేకులు కట్ చేయరాదు DJ లు భారీ శబ్దాలతో స్పీకర్లు డాన్స్ కార్యక్రమాలు కార్యక్రమాల నిర్వహించరాదు .తల్లిదండ్రులు చిన్న పిల్లలకు స్కూటర్లు ఇవ్వవద్దు ప్రమాదాల జరిగితే తల్లిదండ్రులపై కూడా చర్యలు తీసుకుంటాము. నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కల్పిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాము. నివాసాల ముందు ముగ్గులు వేసేటప్పుడు మహిళల అప్రమత్తంగా ఉండాలి మెడలో విలువైన ఆభరణాలు ధరించవద్దు. పండుగల సందర్భంగా సొంత గ్రామాలకు వెళ్ళేటప్పుడు సంబంధిత పోలీస్ స్టేషన్ లో తెలియజేయండి దొంగతనాలు జరగకుండా ఇంటిపై నిఘ ఉంచుతాము. ప్రజలందరూ నూతన సంవత్సర వేడుకలను కుటుంబ సభ్యులతో ప్రశాంతంగా జరుపుకోండి డిఎస్పి గీతా కుమారి .

# శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తొలి చైర్మన్ గా ఏలూరి శిరీష



**డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి) :** నెల్లూరు నగరంలోని ప్రముఖ దేవస్థానమైన శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి దేవస్థానం తొలి చైర్మన్ గా ఏలూరు శిరీష ఎంపికయ్యారు. ఈ మేరకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి లాంఛనంగా ప్రకటించారు. అనంతరం ఆమె దేవస్థానంలో ఏర్పాటుచేసిన ప్రమాణస్వీకార కార్యక్రమంలో పాల్గొని ప్రమాణస్వీకారం చేశారు. తెలుగుదేశం పార్టీలో చురుగ్గా పనిచేస్తూ నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డికి సన్నిహితంగా ఉన్న నెల్లూరు చెరువు డిస్ట్రిబ్యూటరీ కమిటీచైర్మన్ ఏలూరు శివయ్య నాయుడు సతీమణి ఏలూరు శిరీష కావడం గమనార్హం. పార్టీ పట్ల విధేయతగా పనిచేస్తుండడంతో ఈ మేరకు ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి ఈ కీలక పదవిని వారికి అప్పగించారు. గతంలో వంశపారపర్యంగా శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి చైర్మన్ లను నియమించేవారు. అయితే తొలిసారిగా ప్రభుత్వం నూతనంగా ఇచ్చిన జీవోతో ఆలయ చైర్మన్ ను చైర్మన్ అధికారికంగా నియమించారు.

# పెట్రోల్ బంక్ ల మీద అపార్థాలు వద్దు .. అసోసియేషన్ బాధ్యులు



**డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ):** నెల్లూరు జిల్లాలోని పెట్రోల్ బంకుల మీద ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని పెట్రోల్ బంక్ అసోసియేషన్ సభ్యులు ,బాధ్యులు డిసెంబర్ 29న ప్రెస్ క్లబ్ ద్వారా ప్రజలకు తెలిపారు. ఇథనాల్ %జు 10,జు 20 %అనే రెండు రకాలుగా పెట్రోల్ కలిసి వస్తుందని వాటి వలన పాత వాహనాలు చెడిపోతాయని నూతన వాహనాలు వాడితే ఇబ్బందులు ఉండవని కానీ ఇథనాల్ కలిసినటువంటి పెట్రోల్ మాత్రమే మనకు అందుబాటులో ఉందని ఈ విషయం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ఇథనాల్ తో కూడిన పెట్రోలు మరియు మామూలు పెట్రోల్ ప్రజలకు అందుబాటులో ఉంచే విధంగా చూడాలని తెలిపారు. కొంతమంది పెట్రోల్ లో నీరు కలిపామని ఆరోపణలు చేస్తున్నారు అది వాస్తవం కాదని పేర్కొన్నారు. అలాగే డెన్సిటీ అనేది సమంగా ఉండకపోవడానికి కారణం వివిధ రకాల కంపెనీలు వివిధ రకాలుగా పంపిణీ చేస్తున్నందున ఈ పరిస్థితి ఏర్పడింది దీనికి కూడా కారణం ప్రభుత్వమే అని తెలిపారు. లోకంలో కూడా తేడాలు వస్తున్నాయి దానికి గల కారణం మొత్తం నాలుగు ఐదు రకాలుగా మిషన్లు ఉన్నాయి ఒక్కొక్క మిషన్లో కొంత తేడా అనేది వస్తుంది అని తెలిపారు. ఏది ఏమైనా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ తరపున ప్రజలకు సేవ చేయడానికి నిరంతరం కృషి చేస్తామని ఆ సంస్థ బాధ్యులు ప్రజలకు హామీ ఇచ్చారు.

## శాంతి భద్రతల పరిరక్షణలో ఉత్తమ సేవలకు..ఎటపాక సీఐ,ఎస్సై కు జిల్లా ఎస్పీ అభినందనలు

సీఐ కన్నపరాజు,ఎస్సై అప్పలరాజుకు ప్రశంసా పత్రంతో సత్కారం







**ఎటపాక,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**అల్లూరి సీతారామరాజు జిల్లా పోలీస్ యంత్రాంగం పనితీరును సమీక్షించేందుకు జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అమిత్ బర్ధర్ ఐపీఎస్ ఆధ్వర్యంలో సోమవారం పాడేరు పట్టణంలో వార్షిక నేర సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో నేర నియంత్రణ,చట్ట వ్యవస్థ పరిరక్షణ,ప్రజా భద్రత అంశాలపై జిల్లా అధికారులతో ఎస్పీ విస్తృతంగా చర్చించారు.ఈ సమావేశంలో 2025 సంవత్సరంలో విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన అధికారులను ఎస్పీ బర్ధర్ అభినందించారు.ప్రత్యేకంగా ఎటపాక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.కన్నపరాజు,ఎటపాక సబ్ ఇన్‌స్పెక్టర్ జి.అప్పలరాజు ప్రజా భద్రత,నేరాల నివారణ,శాంతి భద్రతల పరిరక్షణలో చూపిన కృషికి గాను ఎస్పీ చేతుల మీదుగా ప్రశంశా పత్రాలు అందుకున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అమిత్ బర్ధర్ మాట్లాడుతూ,ప్రజలతో సన్నిహితంగా మమేకమై బాధ్యతాయుతంగా పనిచేస్తేనే పోలీస్ వ్యవస్థపై నమ్మకం మరింత బలపడుతుందని అన్నారు.నేరాలపై కఠినంగా వ్యవహరించడంతో పాటు, బాధితులకు న్యాయం అందేలా అధికారులు మరింత చురుకుగా పనిచేయాలని సూచించారు.సమావేశంలో జిల్లా పోలీస్ అధికారులు,వివిధ విభాగాల సిబ్బంది పాల్గొని,రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు.

## 4 వ సారి జిల్లా కార్యదర్శిగా అబ్దుల్ లతీఫ్

: యూటీఎఫ్ నంద్యాల



**ప్యాపిలి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** జిల్లా 4 వ కౌన్సిల్ సమావేశాలు నిన్నటి రోజున నంద్యాల లోని నేషనల్ పీజీ కళాశాల లో జరిగాయి.కార్యక్రమంలో రాష్ట్ర జిల్లా నాయకులు విద్యారంగ సమస్యలపై భవిష్యత్ కార్యాచరణపై మాట్లాడారు.అనంతరం 4వ జిల్లా నూతన కార్యవర్గానికి ఎన్నికలు జరిగాయి.ముఖ్య అతిథిగా యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు ,ఎన్నికల అధికారి గా యూటీఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షులు సురేష్ కుమార్, ఎన్నికల పరిశీలకునిగా సుబ్బారెడ్డి వ్యవహరించగా నంద్యాల జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవ ంగా ఎన్నికైంది.యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ చేస్తున్న పోరాటాలు,ఉద్యమాలు మరీ ముఖ్యం గా ఉపాధ్యాయులకు అందిస్తున్న విస్తృత సేవలను ,సామాజిక స్పృహ లో భాగంగా ఈ మధ్యనే నంద్యాల రవికుమార్ కి 50 వేల ఆర్థిక సహాయం అందించడం.ఇలా అన్ని అంశాలలో ముందు వరుసలో ఉన్న యూటీఎఫ్ ప్యాపలి మండల శాఖ సేవలను గుర్తించి గతంలో 3 పర్యాయాలు యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గా పనిచేసిన అబ్దుల్ లతీఫ్ ను మరోసారి జిల్లా కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు యూటీఎఫ్ ప్యాపలి మండల గౌరవాధ్యక్షులు శేషయ్య, అధ్యక్షులు రాజేంద్ర,సహాధ్యక్షులు నాగమణి,రహీం,ఆర్థిక కార్యదర్శి సాలయ్య,మదన్ గోపాల్,వెంకటేశ్వర రావు, మద్దయ్య నాయుడు,రమేష్ నాయుడు,అమీర్ బాషా,ఆంజనేయ ప్రసాద్,బాషా,మద్దిలేటి తదితరులు తెలియచేశారు.

## అర్హులకు న్యాయం చేయండి

వై.ఎస్.ఆర్,కాంగ్రెస్,జిల్లా ఆర్టీఐ అధ్యక్షులు బొడ్డు సత్యన్నారాయణ



**వి.ఆర్.పురం,డిసెంబర్29(ప్రజా జ్యోతి)**అర్హులకు అన్యాయం చేయొద్దని,18ఏళ్ళు నిండిన ప్రతీఒక్కరికీ న్యాయం చేయాలని వై.ఎస్.ఆర్,పార్టీ నాయకులు ఆర్టీఐ,జిల్లా అధ్యక్షులు బొడ్డు సత్యన్నారాయణ,అధికారులకు విజ్ఞప్తి చేశారు.సోమవారం ప్రెస్ నోట్, విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వరరామచంద్రాపురం ,మండలం వడ్డెగూడెం గ్రామపంచాయతీ పరిధిలోని పోలవరం నిర్వాసితుల జాబితాను,ఇటీవల ఐ.టి.డి.ఏ, ప్రాజెక్టు, అధికారులు విడుదల చేయడం జరిగిందని,అర్హులైన నిర్వాసితులకు అన్యాయం జరిగిందని ఆరోపించారు. అన్ని ఆధారాలుఉండి,పూర్వం నుండి తాత ముత్తాతల కాలం నుండి ఇక్కడే జీవిస్తున్న అసలైన నిర్వాసితులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి అన్నీ ఆధారాలున్నా,నిర్వాసితులను గుర్తించి వారికి తగు న్యాయం చేయాలని,కోరారు.అలాగే 18 సంవత్సరాలు నిండి ఉన్న యువతీ యువకులకు కూడా ఆర్"అండ్"ఆర్ ప్యాకేజీ ఇచ్చి న్యాయం చేయాలని కటాఫ్ డేట్ తర్వాత 18 సంవత్సరాల నిండిన వారు చాలామంది యువతీ యువకులు ఉన్నారని గ్రామాలు ఖాళీచేసే నాటికి వారందరికీ కూడా పోలవరం ప్యాకేజీ ఇచ్చి వారిని ఆదుకోవాలని ,సూచించారు.అలాగే రీవాల్యుయేషన్ చేసిన ఇళ్లకు పరిహారం చెల్లించాలని కట్ ఆఫ్ డేట్ తర్వాత పెళ్లిళ్లు అయినా యువతీ యువకులకు ప్యాకేజీ అమలు చేయాలని కోరారు. కొంతమంది నిర్వాసితులకు సెస్ డేటా ఫ్యామిలీ మ్యాపింగ్ అని శాఖలుచూపి వారిని అనార్హులుగా గుర్తించివారిని అర్హులలిస్టు నుండి తొలగించారని వారిని గుర్తించి అర్హుల జాబితాలో పెట్టి పోలవరం నిర్వాసితులకి ఇచ్చే నష్టపరిహారాన్ని వీరికూడా అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# “సోమిరెడ్డి ముమ్మాటికీ అవినీతిపరుడే”


## మనుబోలు మండల వైకాపా నాయకులు



**డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**సర్వేపల్లి నియోజకవర్గం, మనుబోలు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడిన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండల కన్వీనర్ హరగోపాల్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దాసరి భాస్కర్ గౌడ్, రాష్ట్ర సోషల్ మీడియా విభాగం సంయుక్త కార్యదర్శి ఆవుల తులసిరామ్ యాదవ్, తదితరులు. తెలుగుదేశం పార్టీ నాయకులు పెట్టే అక్రమ కేసులకు భయపడం.పత్రిక సమావేశాలు పెడితే పోలీసులను అడ్డుపెట్టుకొని నాయకుల గొంతు నొక్కాలని చూస్తున్న సోమిరెడ్డి సంస్కారం గురించి జిల్లా ప్రజలందరికీ తెలుసు. మాట్లాడితే సోమిరెడ్డి భాషా, సంస్కారం గురించి తెలుగుదేశం పార్టీ నాయకులు మాట్లాడటం, దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది.సోమిరెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులను నీచంగా తిడుతున్నాడని, చెప్పుకోలేని భాష వాడుతున్నాడని మీ నాయకులే బాహాటంగా మాట్లాడుతూ బాధపడుతున్నారు.నిన్న పత్రికా సమావేశంలో మాట్లాడిన నాయకులు, వాళ్ల గుండెల మీద చేతులు వేసుకొని చెప్పమనండి.సోమిరెడ్డి వాడుతున్న భాష గురించి మీ నాయకులే బయట నీచంగా మాట్లాడుతున్న మాట వాస్తవం కదా!మస్తాన్ నాయుడు సోమిరెడ్డి కళ్లలో ఆనందం కోసం మాట్లాడినాడే తప్ప, వేదాయపాళెం టీ బంకులో సోమిరెడ్డిని తిట్టే తిట్లు, సోమిరెడ్డి అవినీతి గురించి చెప్పే మాటలు విని, తోటి టిడిపి నాయకులు కూడా ఛీదరించుకుంటున్నారు.ఇరిగేషన్ పనులకు సంబంధించి షట్టర్లు బిగించకుండానే బిల్లులు చేసుకున్నారని మాట్లాడుతున్న తెలుగుదేశం నాయకులు, ప్రభుత్వం మీది, అధికారంలో ఉండేది మీరు కాంటాక్టర్లపై కేసులు పెడితే, వాస్తవాలు బయటకు వస్తాయి. అలా చేయకుండా పత్రికల ముందు మేకపోతు గంభీర్యాలు ప్రదర్శిస్తూ, కాంట్రాక్టర్లతో బేరసారాలు మాట్లాడుతున్న మాట వాస్తవం కాదా! మీకు దమ్ము, ధైర్యం ఉంటే షట్టర్లు బిగించకుండానే బిల్లులు చేసుకున్న మాట వాస్తవమైతే, కాంట్రాక్టర్లపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు.షట్టర్ నిర్మాణంలో అవకతవకలు జరిగాయని మాట్లాడటం కాదు, మీకు ధైర్యం ఉంటే, ఏ పార్టీ నాయకులు అవినీతికి పాల్పడి ఉంటే, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సవాల్ విసురుతున్నాం. షట్టర్లు బిగించకుండా, బిలులు చేసిన ఇంజనీరింగ్ అధికారులపై చర్యలు తీసుకునే దమ్ము సోమిరెడ్డికి ఉందా!అధికారులపై చర్యలు తీసుకుంటే, సోమిరెడ్డి పాపాల చిట్టా బయట పడుతుందని, పత్రికల ముందు మాట్లాడి, వెళ్లిపోతున్నాడు. ఇరిగేషన్ కనుపూరు కాలువ పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నది వాస్తవం కాదా !వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే అధికారులు కాకాణి చుట్టూ తిరిగి తప్పు చేశాం, క్షమించమని కోరిన మాట వాస్తవం కాదా!రాత్రింబవళ్లు కాలువలపై తిరిగి సాగునీరు సక్రమంగా అందించి, పంటలు పండించిన లష్కర్ల జీతాలు తెలుగుదేశం నాయకుల అకౌంట్ లో పడితే, వాటిని స్వాహా చేసిన మాట వాస్తవం కాదా!అవినీతి, అక్రమ సంపాదనలో మునిగి తేలుతున్న సోమిరెడ్డికి, తెలుగుదేశం నాయకులకు మా నాయకుడు కాకాణి గురించి మాట్లాడే స్థాయి, అర్హత ఉందా!కనుపూరు కాలువను సర్వనాశనం చేసి, ఈరోజు మస్తాన్ నాయుడు చిలుక పలుకులు పలుకుతున్నాడు.కనుపూరు కాలువ నుండి బండేపల్లి కాలువ వరకు పూడికతీత పనులలో వాటాలు వేసుకొని సోమిరెడ్డి, మీరు పంచుకొని తిన్నారు.మేము మళ్లీ, మళ్లీ చెబుతున్నాం, సర్వేపల్లి ఇరిగేషన్ పనులకు పట్టిన దరిద్రం సోమిరెడ్డి.సోమిరెడ్డి అవినీతి పుణ్యమా అంటూ రైతులు తీవ్రమైన ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు.అధికారం ఎక్కడ ఉంటే, అక్కడ చేరి మాట్లాడే నాయకుల మాటల గురించి పట్టించుకోవల్సిన అవసరం లేదు.ఐదేళ్లపాటు గోవర్ధన్ రెడ్డి గారి చంక నాకి ఇప్పుడు ఆయన గురించి మాట్లాడుతున్న నీచుడు భాస్కర్ రెడ్డి.భాస్కర్ రెడ్డి అవినీతి గురించి మాట్లాడాలంటే రోజు సరిపోదు.పోలీస్ కేసులకు భయపడేటువంటి వ్యక్తులం కాదు.మా నాయకుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి గారి నాయకత్వంలో అన్నింటికీ సిద్ధపడి మాట్లాడుతున్నాం.మా నాయకుడు కాకాణి గురించి మాట్లాడితే, తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరిస్తున్నాం.

## తెప్పోత్సవానికి సర్వాంగ సుందరంగా!శ్రీరామగిరి ఆలయం!..





శ్రీశ్రీరామగిరిశ్రీ సుందర సీతారాముచంద్రస్వామి వైకుంఠ ఏకాదశి ఆధ్యనోత్సవాల్లోప్రధమ ప్రధాన ఘట్టం తెప్పోత్సవం...

రంగు రంగుల విద్యుత్ కాంతులతో శ్రీరామగిరి రామయ్య సన్నిధి...

భారీగా తరలి వచ్చిన భక్తులు!..



**వి.ఆర్.పురం,డిసెంబర్29(ప్రజా జ్యోతి)**రైతులు,వ్యవసాయ కూలీలు వ్యవసాయ పనుల్లో బిజీగాఉన్నా!వ్యాపారులు, సామాన్య ప్రజలు,భక్తులు శ్రీ శ్రీరామగిరి శ్రీసుందర సీతారాముల దర్శనభాగ్యంకోసం భారీగా తరలివచ్చారు.ఊహించిందే ఐనా గోదావరి పరివాహాప్రాంతంలో విపరీతంగా!చలిఉన్నా ఏకాంతసేవలో శ్రీ సీతారాముల తెప్పోత్సవం కనులకు కనువిందుగా చూపరులను విశేషంగా ఆకర్షిస్తూ భజన బృందాల గీతాలాపణలో,కోలాటాల నృత్యాలు ప్రేక్షకులను కట్టిపడేశాయి.రవికుల తిలకా రారా నిన్నుఎత్తిముద్దులాడేదరా కోసలరామా రారా కోదండ రామా రారా అంటూ గీతాళాపణతో శ్రీరామగిరి, ప్రాంగణంలో భక్తి పారవశ్యం వెల్లువిరిచింది.గోదావరి,శబరి తీరంలో భారీపోలీస్ బందోబస్తు మధ్య తెప్పోత్సవం దేదివ్యమానంగా జరిగింది.వంలాది భక్తులు శ్రీరామనామస్మరణతో శ్రీరామగిరి మారుమ్రోగింది. విద్యుత్ ద్వీపాలతో అలంకరించిన హంస వాహనంపై శ్రీసీతారాములు కొద్దిసేపు కనువిందుచేశారు.శ్రీసీతారాముల తెప్పోత్సవం చూసేందుకు భక్తులు పోటెత్తారు.ఆలయ అర్చకులు పురుషోత్తమాచార్యులు,వేద మంత్రాలతో బ్రహ్మాండంగా తెప్పోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో వేదపండితులు, శ్రీరామగిరి ఆలయ దేవస్థానం చైర్మన్ పెందుర్తి సుదర్శన్ రావు, ఆలయ కమిటీ సభ్యులు, ఆలయ అధికారులు,గ్రామస్తులు భక్తులు వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**డోన్ ప్రజా జ్యోతి:** నంద్యాల జిల్లా ఎస్పీ మరియు డోన్ డిఎస్పి ఆదేశాల మేరకు పట్టణంలోని వెంకటేశ్వర డిగ్రీ కాలేజ్ లో మహిళా రక్షణ, బాల్య వివాహాలు, రోడ్డు యాక్సిడెంట్స్, యువత మత్తు పదార్థాల వలన జరిగే నష్టాల గురించి డోన్ పట్టణ సీఐ ఇంతియాజ్ భాష ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎల్ఈడి స్క్రీన్ లో వీడియోస్ చూపిస్తూ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ఇంతియాజ్ భాష విద్యార్థిని విద్యార్థుల కు వీటివల్ల జరిగే నష్టాన్ని వివరిస్తూ బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని విద్యార్థులకు తెలిపారు. అంతేకాక అమ్మాయిలకు రాకపోకల యందు ఏదైనా ఇబ్బంది ఉంటే తమ దృష్టికి కానీ. శక్తి టీం దృష్టికి గాని, కాలేజీ యజమాన దృష్టికి కానీ తీసుకొని రావాలని అలాకాకుండా తమలో తామే బాధపడుతూ ఉండడం మంచిది కాదని, ఎవరికో ఒకరికి చెబితే వచ్చిన సమస్య మరొక సారి రాకుండా పరిష్కారం చేసే దిశగా చర్యలు చేపడతామని అం దువలన రాకపోకల యం దు అమ్మాయిలకు కలిగే అసౌక ర్యాలని తమ దృష్టికి తీసుకు వస్తే పరిష్కారం చూపుతామని సీఐ తెలిపారు.అమ్మాయిలకు సమస్య సృష్టించేవారు ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి ఉండదని అటువంటివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అమ్మాయిలు అత్యవసరమైతే 100 ,112 నెంబర్లకు ఫోన్ చేయవచ్చని తెలిపారు.సి శక్తి టీం ఉమెన్ కానిస్టేబుల్ లక్ష్మి మరియు కాలేజీ యాజమాన్యం పాల్గొన్నారు.




# పట్టణం లో ట్రాఫిక్ కు అడ్డంకులు ఉండకూడదు

**ఎస్ ఐ: నాగార్జున**




**ప్యాపిలి డిసెంబర్ 29ప్రజాజ్యోతి:** ప్యాపిలి మండల కేంద్రంలో వ్యాపారస్తులు, కిరాణం, బట్టలు, ఎరువు, పెయింట్, ఎలక్ట్రికల్ షాపులు, తోపుడు బండ్ల వ్యాపారస్తులకు ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన సదస్సు నిర్వహించారు. సోమవారం ఎస్సై నాగార్జున మాట్లాడుతూ దుకాణాల ముందు రోడ్డుపై వాహనాలు ఆపకుండా ఫుట్‌పాత్ వినియోగం, లోడింగ్--అన్‌లోడింగ్ సమయంలో ట్రాఫిక్ అంతరాయం లేకుండా దుకాణదారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్యాపిలిలో తోపుడు బండ్లు కేటాయించిన ప్రదేశాల్లోనే ఉంచాలని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చూసుకోవాలని సూచించారు. అలాగే రోడ్డుపై ఆవులు, పందులు, కుక్కల వల్ల కలిగే ఇబ్బందులపై యజమానులు బాధ్యత తీసుకోవాలని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్యాపిలి బస్టాండ్ ఆవరణలో విచ్చలవిడిగా ద్విచక్రవాహనాలు నిలిపి బస్సుల రాకపోకలకు అంతరాయం కలిగిస్తున్న వాహనదారులకు ఇప్పటి వరకు 200 వాహనాలు పైన రూ.35 వేలు జరిమానా విధించినట్లు తెలిపారు. సరైన పత్రాలు లేని 30 బైక్‌లను ఆర్టీవో అధికారులకు అప్పగించినట్లు తెలిపారు. ప్యాపిలి పోలీసు స్టేషన్ పరిధిలో ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించుకోవాలని, ఒక బైక్‌పై త్రీబుల్, నలుగురు ప్రయాణించవద్దని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాగార్జున? డిప్యూటీ ఎంపీడీవో శివకుమార్ గౌడ్ పాల్గొన్నారు. ట్రాఫిక్ నియంత్రణకు ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం ..జయప్రదం చేయండి.



**::మహావాది వినోద్ కుమార్**

**అనంతపురం డిశంబర్ 29 (ప్రజాజ్యోతి ప్రతినిధి) :** విదరఅష్ట వినాయకులలో మొదటిదైన నాగానది తీర నాగపూర్ టెకిడి స్వయంబు సిందూర వర అశ్వద్ద వృక్ష మూల గణపతి దివ్య సన్నిధిలో సనాతన ధర్మ పరి రక్షణార్థం అన్యోన్య బ్రాహ్మణ సహాయంతో నూతన సంవత్సర మొదటి శనివారం 3 న పుష్య పూరిమ, ఆర్ద్రా నక్షత్రం, శివ ముక్కోటి, శాఖంబరి జయంతి పుణ్య పర్వ దినాన ""108 వ గణపతి అథర్వ శిర్ష సహస్ర అభిషేకం "" చేయ శివ సంకల్పమైనది. మహారాష్ట్ర శీతాకాల రాజధాని, ఆరెంజ్ సిటీ అయిన నాగపూర్ లోని టేకిడి గణపతి దేశం లోనే అత్యంత అరుదైన గణపతి.అదే రోజు సాయంత్రం విదర్ అష్ట వినాయకులలోని రాంటేక్ లోగల అష్ట దశ (18) భుజ గణపతి వద్ద 109 వ గణపతి సహస్ర అభిషేకం చేయడం విశేషం.4-1-2026 ఆదివారం ఉదయం విదర్అష్ట వినాయకులలో ఒకటైన "అదాస " గణపతి వద్ద 110 వ గణపతి అథర్వ శీర్ష సహస్ర అభిషేకం జరుగును. రాబోయే నూతన సంవత్సరం లో శృంగేరి లో 121 వ గణపతి సహస్ర అభిషేకం జరుగును. అపురూపమైన అభిషేకం లో భక్తులు పాల్గొని తరించ వాలేనని ఈ కార్యక్రమం సమన్వయ కర్త మహావాది వినోద్ కుమార్ తెలిపారు.

# నిబంధనలు పాటిస్తేనే ప్రయాణం సురక్షితం

**చింతూరు ఆర్టీఓ హెచ్చరిక**

**ప్రయాణం కంటే ప్రాణాలే ముఖ్యం**

**వాహనదారులు బాధ్యతగా వ్యవహరించాలి**

**నిర్లక్ష్యానికి తావిస్తే కఠిన చర్యలు తప్పవు**



**ఎటపాక,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి) :**వాహనదారులు రవాణా నిబంధనలు కచ్చితంగా పాటిస్తేనే ప్రయాణం సురక్షితమని, ప్రయాణం కంటే ప్రాణాలే ముఖ్యమని చింతూరు మోటార్ వెహికల్స్ ఇన్‌స్పెక్టర్ బండారు చలపతిరావు స్పష్టం చేశారు. చింతూరు డివిజన్ పరిధిలో నిర్వహిస్తున్న పర్యటనలో భాగంగా సోమవారం ఎటపాక మండలం తోటపల్లి, నెల్లిపాక ప్రధాన జాతీయ రహదారిపై వాహనదారులకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా వాహనాలపై తనిఖీలు నిర్వహించి టాక్సులు, ఫిట్‌నెస్, ఇన్సూరెన్స్, డ్రైవింగ్ లైసెన్స్ తదితర అన్ని ధృవపత్రాలు చెల్లుబాటులో ఉండాలని సూచించారు.రోడ్ ప్రమాదాలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, రోడ్ సేఫ్టీ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని వాహనదారులకు సూచించారు.నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన ఆయన, పరిమితికి మించి లోడ్ లేదా ప్రయాణికులను తరలించడం ప్రాణాలకు ప్రమాదకరమని గుర్తుచేశారు. వాహనదారులు పోలీస్,రవాణా శాఖ అధికారులకు సహకరించి సురక్షిత ప్రయాణానికి తోడ్పడాలని కోరారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయ సాధన ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమౌవుతుంది





## గుంతకల్లులో ఘనంగా ప్రపంచ మాదిగల మహా సమ్మేళనం

**గుంతకల్లు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ప్రపంచ మాదిగల దినోత్సవాన్ని పురస్కరించు కొని సోమవారం గుంతకల్లు పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ నగర్ నందు గల అంబేద్కర్ భవనం నందు రాయలసీమ దళిత సంఘం (ఆర్డీఎస్) వ్యవస్థాపక అధ్యక్షులు తగరం రామాంజనే యులు ఆధ్వర్యంలో మాదిగల మహా సమ్మేళనం నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏపీ ఎమ్మార్పీ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సువర? రాజు,రిటైర్డ్ తాసిల్దార్ జిఎంవి చలపతి హాజరయ్యా రు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ముఖ్య అతిథులు, నాయకు లు మాట్లాడుతూ భారత రాజ్యాంగం నిర్మాత, మాజీ కేంద్ర న్యాయశాఖ మంత్రి, దళితుల అభివృద్ధి ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మరియు స్వాతంత్రం సమరయోధుడు, సంఘసం స్కర్త, రాజకీయ వేత్త, మాజీ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి, మాజీ భారత ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ వీరి ఆశయ సాధన ద్వారానే మాదిగల అభివృద్ధి సాధ్యమౌ వుతుందని, మాదిగలు రాజకీయ,ఆర్థిక, వ్యాపార, సామాజిక అన్ని రంగాలలో ఎదిగాలని, ముఖ్యంగా మాదిగ పిల్లల చదువుల విషయంలో వారి తల్లిదండ్రులు ప్రత్యేక తీసుకోవాలని, ద్వారానే అభివృద్ధి సాధించగలమని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, బాబు జగ్జీవన్ రావ్ ఆలోచన విధానాలతో ముందుకు సాగి అభివృద్ధి ఫలాలు అందుకో వాలని, మాదిగ జాతి అంతా ఐకమత్యంతో ఏకమై అభివృద్ధి చెంది, రాజ్యాధికారం వైపు నడవాలని పేర్కొన్నారు. అనంతరం తగరం. రామాంజ నేయులు ఈ కార్యక్రమానికి వచ్చిన నాయకులను శాలవా లు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పట్టణ కార్యదర్శి సాకే గోపినాథ్, కాటిక కాపరి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జగ్గలి రమేష్ బాబు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి వై భీమ లింగ, ఎమ్మెస్పి జిల్లా గౌరవ అధ్యక్షు లు సి. నరసింహులు మాదిగ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి అంజనా ప్రసాద్, ఏపీ ఎమ్మార్పీఎస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఎమ్మార్పీఎస్ నియోజవర్గం ఇంచార్జ్ ఎల్లిపాయల.ఆనంద్, మెండ్ల కేశవ, బిజెపి నాయకు లు కృష?మూర్తి, నాలుగో వార్డు టిడిపి మాజీ కౌన్సిలర్ ప్రమీలమ్మ, ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షురాలు జ్యోతి, ఎమ్మార్పీఎస్ మహిళ విభాగము ఇంచార్జ్ సునీత, ఆర్డీఎస్ కర్నూలు జిల్లాఅధ్యక్షులు యనమల. రామా జ నే యు లు,ఆర్ డి ఎస్ నియోజకవర్గం ఇన్చార్జ్ రవికుమార్ ఆర్ డి ఎస్ యూత్ విభాగము బండారి సురేంద్రబాబు పాల్గొన్నారు

# సిఐటియు అఖిలభారత మహాసభల జీపు జాత

**చలో విశాఖ సిఐటియు 18వ. మహాసభలు జయప్రదం చేయండి. సిఐటియు రాష్ట్ర నాయకులు దివాకర్.**




**పత్తికొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** సిఐటియు 18వ అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన జీపు జాత కార్యక్రమం సోమవారం పత్తికొండకు చేరుకొంది. ఈ సందరరేగా జీపు జాతకు పత్తికొండ సిఐటియు మండల కార్యదర్శి ఎం రవిచంద్ర ఆధ్వర్యంలో మండల కమిటీ ఘనంగా స్వాగతం పలికారు. స్థానిక అంబేద్కర్ సర్కిల్ దగ్గర 18వ సిఐటియు అఖిలభారత మహాసభలను జయప్రదం చేయాలని జీపు జాత కార్యక్రమంలో వచ్చిన నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందరరేగా సిఐటియు రాష్ట్ర నాయకులు దివాకర్, సిఐటియు జిల్లా కార్యదర్శి గోపాల్, సిఐటియు ఆటో కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ప్రభాకర్, మాట్లాడుతూ కార్మికుల కర్షకులు పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాల పట్ల ఆల్ ఇండియా మహాసభల్లో చర్చించడం జరుగుతుందని ఈ మహాసభలకు కా ర్మికులు స్వఛరేదంగా పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పత్తికొండ మండల అధ్యక్షులు గోపాల్ మద్దికేర మండలం కార్యదర్శి బురుజుల రాముడు, పత్తికొండ సిఐటియు ఆటో కార్మిక సంఘం అధ్యక్షులు శేఖర్ సివిల్ సప్లై యామాలి యూనియన్ కార్మికులు పెద్ద హుస్సేన్ పరమేష్ ఆటో కార్మికులు హుస్సేన్ ఎన్టీఆర్ పాల్గొన్నారు.

# కడప మేయర్ - మార్నింగ్ విజిట్



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** కడప మేయర్ మార్నింగ్ విజిట్ లో భాగంగా 1వ డివిజన్ కార్పొ రేటర్ చెన్నయ్య, 2 వ డివిజన్ ఇంచార్జ్ లు రామకృష?, సుబ్బ రాయుడు, వైయస్సార్ టి యు సి రాష్ట్ర నాయకులు సుదర్శన్ రా యల్ ల ఆధ్వర్యంలో కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్ అలాగే డిప్యూటీ మేయర్ నిత్యా నంద రెడ్డి దేవుని కడప నందు పర్యటించారు. తిరుమల తిరుపతి తొలి గడప - దేవుని కడప . రేపు వైకుంఠ ఏకాదశి కడప నగ రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వా మి ఆలయం పరిసరాలు చుట్టూ స్వీపింగ్ చేయాలని, మాడ వీధు లను నీటి ట్యాంకర్ల ద్వారా శుభ్రం చేయాలని ఎంహెచ్ఓ రమేష్ ని మేయర్ ఆదేశించారు. దేవుని కడప లోని ఆలయం బయట నగర పాలక సంస్థ నిర్మించిన పబ్లిక్ టాయిలెట్ ను మేయర్ పరిశీలించి అనంతరం టాయిలెట్స్ శుభ్రం చేపించి వాటర్ కనెక్షన్ ఇవ్వవలసినదిగా ఇంజనీరింగ్ అధికారులు డి ఈ బాల మల్లేశ్వర్, ఏ ఈ లు ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి లను ఆదేశించారు. ఆలయం చుట్టూ ఉన్న పరిసరాలను జెసిబి ద్వారా క్లీన్ చేసి పార్కింగ్ కు అనువుగా ఉంచాలని మరియు బ్లాక్ అయిన డ్రైనేజ్ వాటర్ ను గలారే మిషన్ లతో క్లీన్ చేయాలని శానిటేషన్ అధికారులు పూజిత్ రెడ్డి ,నరేష్ ,బాబు, నాగసుబ్బయ్యల కు మేయర్ ఆదేశించారు. టీటీడీ ఆధ్వర్యం లో దేవుని కడప ఆలయం శోభాయమానం గా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. రేపటి నుండి పబ్లిక్ టాయిలెట్ నిర్వహణ టీటీడీ వారికి అప్పగిస్తామని మేయర్ తెలిపారు.వైకుంఠ ఏకాదశి సందరరేగా ఫోన్లో డీఎంహెచ్వో తో ఈరోజు రాత్రి నుండి రేపటి వరకు ఒక అంబులెన్స్ ను అలాగే ఒక మెడికల్ క్యాంప్ గుడి ఆవరణలో అందుబాటులో ఉంచాలని మేయర్ ఆదేశించారు. పోలీసు అధికారులకు భక్తులకు ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ సమస్య లేకుండా చేయాలని మేయర్ కోరారు. మేయర్ పాక సురేష్ కుమార్ ని, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డిని డివిజన్ ఇంచార్జిలు రామకృష?, సుబ్బరాయుడు లు స్థానిక నాయకులు శివ ,రవి లు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ కార్పొరేటర్లు, డివిజన్ ఇంచార్జ్ లు బాలస్వామి రెడ్డి, శ్రీ రంజన్ రెడ్డి,సుబ్బరాయుడు, వైఎస్ఆర్సిపి నాయకులు రెడ్డయ్య, సచివాలయ సెక్రెటరీ లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మద్దికేర మండలంలో ఎస్ఎఫ్ఐ ఆవిరావ దినోత్సవ వేడుకలు



**మద్దికేర డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) :** మద్దికేర మండల కేంద్రంలో స్థానిక కెవిఆర్ బాలికల పాఠశాల, బీసీ హాస్టల్ ముందు ఎస్ఎఫ్ఐ ఆవిరావే దినోత్సవ వేడుకలను ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు కడవల రవికుమార్, యుటిఎఫ్ నాయకులు ఎంజి నాగరాజ్, విశ్వనాథ్ చేతులతో ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి సంతోష్, ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు పడవల రవికుమార్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం ఆవిరావే వేడుకలను మద్దికేర మండలంలో జరుపుకోవడం చాలా గర్వకారణం అని ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం స్వాతంత్రం ,ప్రజాస్వామ్యం, సోషలిజం అనే ముఖ్య లక్షణాలతో ఏర్పడైందని విద్యార్థుల కోసం చేస్తున్నటువంటి కృషి నీ మరువరానిదని నిరంతరం విద్యార్థుల్లో ఉంటూ విద్యార్థుల కోసం, వారి సమస్యలు తీర్చడం కోసం, విద్యార్థుల ఔన్నత్యం కోసం విద్యార్థి సంఘం నిరంతరం పోరాటం చేస్తూనే ఉందని విద్యార్థుల కోసం విద్యారంగంలో ఉన్న సమస్యల కోసం పోరాడుతున్న ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘమైన మద్దికేర మండలంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల సాధించడం, మద్దికేరలో మూతపడిన హాస్టల్ లో తిరిగి పునరు ప్రారంభించేలా చేయడం, విద్యారంగంలో ఉన్న తీర్చడమే సఫై ముఖ్యమని తెలియజేశారు. ఎస్ఎఫ్ఐ ఆవిరాగే దినోత్సవ సందరరేగా యుటిఎఫ్ నాయకులు ఎంజి నాగరాజు, విశ్వనాథ్ సార్ లు మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం విద్యార్థుల కోసం చేసినటువంటి కృషిని గుర్తుచేస్తూ నిరంతరం విద్యార్థుల హక్కుల కోసం, ప్రతి ఒక్కరికి ఇద్దరు అందించే లక్ష్యం గా చేసినటువంటి ఏకైక విద్యార్థి సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని, విద్యార్థులకు ఆదర్శప్రాయంగా ఉన్న ఏకైక సంఘం ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు అనిల్, బషీర్, వంశి, శివ తదితరులు, డి వైఫై మండల కార్యదర్శి హరి, డివైఎఫ్ఐ నాయకులు తదితరులు , కార్యక్రమంలో చిన్న, ఓంకార్, శివ లు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం డాష్‌బోర్డు నుంచి ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఎచ్చు రాము



**కూనవరం,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):**అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గం కూనవరం మండలానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ ఇన్‌చార్జి ఎచ్చు రాము సీఎం డాష్‌బోర్డు ద్వారా ఉత్తమ కార్యకర్త అవార్డును అందుకుని ప్రత్యేక గుర్తింపు పొందారు.ఈ అవార్డును ఎమ్మెల్యే మిర్యాల శిరీష దేవి ఎచ్చు రాము కి స్వయంగా చేతుల మీదుగా అందజేశారు.పార్టీ బలోపేతం కోసం బూత్ స్థాయిలో ఆయన చేసిన నిరంతర సేవలు,అంకితభావం,క ృషికి గుర్తింపుగా ఈ అవార్డు లభించిందని నాయకులు తెలిపారు.ఈ సందరరేగా ఎచ్చు రాముని పార్టీ శ్రేణులు, కార్యకర్తలు అభినందిస్తూ, ఆయన సేవలు మరెందరికో ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు.ఉత్తమ కార్యకర్త అవార్డు అందుకున్న ఎచ్చు రాముకి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత సేవలు అందించాలని కోరారు.

# కూనవరం శబరి తీరంలో శబరి మాత విగ్రహానికి నూతన శోభ

భక్తిభావంతో స్వఛరేదంగా రంగుల సేవ

బండారి నాగేశ్వరరావు ప్రశంసనీయం






**కూనవరం,డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి):** కూనవరం మండల కేంద్రంలోని శబరి నది తీరాన,శబరి బ్రిడ్జి సమీపంలో కొలువై ఉన్న శబరి మాత విగ్రహం నూతన శోభను సంతరించుకుంది.విగ్రహానికి రంగుల పనులు పూర్తి కావడంతో శబరి మాత రూపం అత్యంత శోభాయమానంగా మెరిసిపోతోంది.స్థానిక భారత్ హోటల్ అధినేత బండారి నాగేశ్వరరావు ప్రతి ఏటా మాదిరిగానే ఈసారి కూడా తన దాత ృత్వాన్ని చాటుకున్నారు. ఎటువంటి లాభాపేక్ష లేకుండా, కేవలం శబరి మాతపై ఉన్న అచంచలమైన భక్తితో ఆయన స్వయంగా ఖర్చులు భరించి విగ్రహానికి రంగులు వేయించారు.ఇందుకోసం ప్రత్యేక పెయింటర్‌ను నియమించి,విగ్రహం మరింత ఆకర్షణీయంగా,భక్తులను పరవశింపజేసేలా తీర్చిదిద్దారు.నిరంతరం శబరి మాత సేవలో తరిస్తూ,విగ్రహ పునరుద్ధరణకు క ృషి చేస్తున్న నాగేశ్వరరావు సేవాభావం ఎంతో అభినందనీయమని స్థానికులు కొనియాడారు.ఆధ్యాత్మిక చింతనతో ఆయన చేస్తున్న ఈ కార్యక్రమం పట్ల భక్తులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనను హ ృదయపూర్వకంగా అభినందించారు.

# టిడిపి కార్యకర్త మృతికి సంతాపం



**– చాగలమర్రి , డిసెంబర్ 29(ప్రజా జ్యోతి న్యూస్):** చాగలమర్రి పట్టణంలోని కొత్త ఎస్సీ కాలనీకి చెందిన టిడిపి కార్యకర్త,భూమా కుటుంబ అభిమాని మేడిదిన్నె పాపన్న (55) అనారోగ్యంతో సోమవారం మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న టిడిపి నాయకులు,నంద్యాల పార్లమెంటరీ బిసి సెల్ స్పోక్‌పర్సన్ సల్లా నాగరాజు యాదవ్ కాలనీకి చేరుకుని మృతి చెందిన పామన్న మ ృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించి మ ృతుడి కుటుంబ సభ్యులకు తమ ప్రగాడ సానుభూతి తెలియజేసారు. సంతాపం తెలిపిన వారిలో టిడిపి నాయకులు టిఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నర్సింహుడు,నియోజకవర్గం సిసిఎల్ ఉపాధ్యక్షుడు కపినేని ఓబులేసు, దూదేకుల సంఘం మండల అధ్యక్షులు టైలర్ భాష, వెంకటయ్య, పీరయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

# సఖి సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** ప్రొద్దుటూరు అనిబిసెంట్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలోని మహిళా స్వశక్తి భవన్ నందు ప్రొద్దుటూరు పురపాలక సంఘం మెప్మా ఆధ్వర్యంలో జరిగే సఖి సురక్ష కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బచ్చల పుల్లయ్య,చల్లా రామలింగా రెడ్డి,మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా నిర్వాహకులు అప్రమత్తంగా ఉండాలి

## ఆళ్ళగడ్డ డీఎస్పీ ప్రమోద్ కఠిన హెచ్చరిక




**ఆళ్లగడ్డ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 29 :** ఆళ్ళగడ్డ డివిజన్ పరిధిలో సోషల్ మీడియాను దుర్వినియోగం చేసే వారిపై ఏ మాత్రం ఉపేక్ష ఉండదని ఆళ్లగడ్డ డీఎస్పీ ప్రమోద్ స్పష్టంగా హెచ్చరించారు.కులం , మతం , రాజకీయ పార్టీ లేదా ఏ వర్గాన్నైనా అవమానించే, కించపరిచే వ్యాఖ్యలు , సందేశాలు , ఫోటోలు , వీడియోలను ట్విట్టర్ , వాట్సాప్ , ఫేస్‌బుక్ , ఇన్‌స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో పోస్ట్ చేసినా , షేర్ చేసినా , ప్రోత్సహించినా తప్పకుండా చట్టపంమైన చర్యలు తీసుకుంటామని ఆయన తేల్చిచెప్పారు. అభ్యంతరకర పోస్టులు ఉన్న సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లపైనా కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ స్పష్టం చేశారు. గ్రూప్ అడ్మిన్లు తమ గ్రూపులను నిరంతరం పర్యవేక్షిస్తూ , ఎవరైనా వివాదాస్పద లేదా అభ్యంతరకర పోస్టులు పెట్టిన వెంటనే పోలీసుల ద ృష్టికి తీసుకురావాలని ఆయన ఆదేశించారు.అదేవిధంగా ఫ్లెక్సీలు , బ్యానర్లు , హోర్డింగ్స్ ఏర్పాటు విషయంలో కూడా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు.వివాదాస్పదమైన , అవమానకరమైన లేదా చట్ట విరుద్ధమైన అంశాలు ఉన్న ఫ్లెక్సీలను ఏ పరిస్థితుల్లోనూ అనుమతించబోమని హెచ్చరించారు.ఫ్లెక్సీలు ఏర్పాటు చేసేముందుసంబంధిత పంచాయతీ నుండి ముందస్తు అనుమతి తీసుకోవడంతో పాటు , సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తప్పనిసరిగా సమాచారం ఇవ్వాలన్నారు. అనుమ తులు లేకుండా లేదా నిబంధనలకు విరుద్ధంగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేస్తే , వాటిని తక్షణమే తొలగించడంతో పాటు కఠిన చట్టపంమైన చర్యలు తీసుకుంటామని డీఎస్పీ ప్రమోద్ హెచ్చరించారు.

# ప్రజల సొమ్ము కోట్లలో చర్చ మాత్రం పది నిమిషాలు!

## ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులదే: ఇర్ఫాన్




**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** ప్రొద్దుటూరు మున్సిపాలిటీలో వంద కోట్ల బడ్జెట్ ఆమోదం కోసం నిర్వహించిన కీలక కౌన్సిల్ సమావేశాన్ని కేవలం పది నిమిషాల్లోనే ముగించడం వెనుక మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రూ.1.23 కోట్ల లావాదేవీలపై చర్చ తప్పించుకునే ప్రయత్నమే కారణమని ప్రొద్దుటూరు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఇరాన్ భాష అన్నారు. నేడు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, చిన్న చిన్న ప్రారంభోత్సవాలు, ఓపెనింగ్ కార్యక్రమాలకు బిజీగా ఉండే ఎమ్మెల్యే వంద కోట్ల బడ్జెట్ ఉన్న అత్యంత కీలక సమావేశానికి హాజరు కాకపోవడం అనేక ప్రశ్నలకు దారి తీస్తోందన్నారు. సమావేశానికి హాజరైన కౌన్సిలర్లు కూడా చర్చ లేకుండానే సభను త్వరగా ముగించడం ప్రజల్లో అనుమానాలు పెంచుతోందని తెలిపారు. మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌లో అక్షరాలా రూ.1 కోటి 23 లక్షల మేర చట్టవ్యతిరేక లావాదేవీలు జరిగాయని, దీనిపై మున్సిపాలిటీ కమిషనర్ స్వయంగా ధ్రువీకరించారని గుర్తు చేశారు.ఈ సమావేశం కేవలం పది నిమిషాల్లో ముగియడం వెనుక ప్రస్తుత ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే మధ్య ఉన్న చీకటి ఒప్పందాలే కారణమని ఇరాన్ భాష ఆరోపించారు. ఈ అంతర్గత అవగాహనల గురించి ఇరు పార్టీలకు చెందిన కౌన్సిలర్లకే పూర్తిగా అవగాహన లేకపోవడంతో, వారు కూడా పరిస్థితిని అర్థం చేసుకోలేని స్థితిలో సమావేశాన్ని త్వరగా ముగించారని తెలిపారు. పది నిమిషాల్లోనే కీలక కౌన్సిల్ సమావేశం ముగియడం చూసి, ఇరు పార్టీల కౌన్సిలర్లు కూడా ఆశ్చర్యానికి లోనయ్యారని, ఈ పరిస్థితి ఏ విధంగా ఏర్పడిందో తమకే అర్థం కాలేదని వారు వ్యాఖ్యానించినట్లు ఇరాన్ భాష వెల్లడించారు. ఒకవైపు మున్సిపాలిటీ ఉద్యోగులకు జీతాలు చెల్లించలేని పరిస్థితి ఉండగా, మరోవైపు రికార్డులు లేకుండా కోట్ల రూపాయల లావాదేవీలు జరగడం ఆందోళన కలిగించే విషయమని అన్నారు. సామాన్యుడికి ఇంటి పన్ను కట్టక పోతే వడ్డీ, చక్రవడ్డీ విధిస్తే, ధనికులకు మాత్రం నిబం ధనలు వర్తించవా అని ప్రశ్నించారు. మున్సిపాలిటీ చైర్‌పర్సన్‌కు పర్యటనల కోసం వాహన సౌకర్యం ఉన్నప్పటికీ, ఎక్కడెక్కడ పర్యటించారో, ఏ సమస్యలు పరిష్కరించారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు పట్టణంలో పరిష్కరించిన ప్రధాన సమస్యల వివరాలు వెల్లడించాలని కోరారు. ఈ వ్యవహారాలు గతంలో పనిచేసిన కమిషనర్ల కాలంలోనూ జరిగి ఉంటే, వారిపైనా చర్యలు తీసుకోవాలని, బాధ్యులెవరో గుర్తించి బాధ్యత వహింపజేయాలని ఇరాన్ భాష అన్నారు. ఈ అవకతవకలు టీడీపీ, వైసీపీ ప్రభుత్వాల హయాంలోనే కొనసాగినట్లుగా కనిపిస్తోందని, అధికారంలో ఎవరు ఉన్నా ప్రజల సొమ్ముపై జవాబు చెప్పాల్సిన బాధ్యత తప్పదన్నారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి, ప్రస్తుత ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఇద్దరూ ఈ అంశంపై ప్రజలకు స్పష్టత ఇవ్వాలని కోరారు.మున్సిపాలిటీ పెట్రోల్ బంక్‌కు సంబంధించిన రూ.1.23 కోట్ల లావాదేవీలు, వడ్డీ--చక్రవడ్డీ వివరాలపై 48 గంటల్లో బహిరంగ చర్చకు రావాలని పిలుపునిచ్చారు. ప్రశ్నలకు సమాధానం ఇవ్వకపోతే ప్రజల తీర్పు తప్పదని హెచ్చరిం చారు.బీసీ వార్డుల అభివ ృద్ధి, బీసీలకు అందించిన పథకాలు, పెన్షన్లు, సేవా కార్యక్రమాలపై కూడా చైర్‌పర్సన్ సమాధానం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రజల సొమ్ముతో గౌరవ వేతనాలు తీసుకుంటూ కనీసం పది నిమిషాలు ప్రజా సమస్యలపై చర్చకు సమయం కేటాయించలేకపోవడం బాధాకరమన్నారు. యువ ఓటర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ప్రతి ఓటరు అడిగే ప్రశ్నలకు ప్రజాప్రతినిధులుగా బాధ్యతతో సమాధానం చెప్పాల్సిందేనని ఇరాన్ భాష గుర్తు చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు జవాబు చెప్పకుండా తప్పించుకుంటే, ఎంత పెద్ద నాయకులైనప్పటికీ వారిని గద్దె దింపే సత్తా ప్రజలకే ఉందని స్పష్టం చేశారు.మున్సిపాలిటీ పెట్రోల్ బంక్ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపించాలని, ఎవరు డబ్బులు తీసుకున్నారు, ఎవరు లబ్ధిపొందారు, ఎంత వడ్డీ చెల్లించారు? అనే అంశాలన్నింటిపై పూర్తి స్థాయి దర్యాప్తు జరగాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందని ఇరాన్ భాష తెలిపారు.

# విఆర్వో పై చర్యలు తీసుకోవాలి

– నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న విఆర్వో

– జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన గ్రామస్తులు



**శ్రీకాకుళం ,ప్రజాజ్యోతి న్యూస్ :** పొందూరు మండలం క ృషాపురం గ్రామ విఆర్వో గా ఉంటూ రాపాక 2 గ్రామ అదనపు బాధ్యతలను నిర్వహిస్తున్న శంకర్ రావు పై చర్యలు తీసుకోవాలని రాపాక , తండ్యాం ,క ృషా?పురం గ్రామ ప్రజలు కోరారు. ఈ మేరకు సోమవారం జెడ్పీ లో నిర్వహించిన పీజీఆర్ఎస్ లో కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందరరేగా ఆయా గ్రామాల ప్రజలు ,బోట్లపేట గ్రామానికి చెందిన గుర్రాల సుమంత్ మాట్లాడుతూ విఆర్వో శంకర్ రావు ప్రతీ చిన్న విషయానికి లంచాలు వసూలు చేస్తున్నారని , ప్రభుత్వ డబ్బును దుర్వినియోగం చేస్తున్నారని , రికార్డులను తారుమారు చేస్తున్నారని ,రైతుల నుండి లంచం డిమాండ్ చేస్తున్నారని ఆరోపించారు. తన బంధువుల పేరుతో ప్రభుత్వ భూములను డీ పట్టాలుగా మార్చి ,రెవెన్యూ వ్యవహారాలు చేయడంలో వేధిస్తున్నారన్నారు. విఆర్వో పేద కుటుంబానికి చెందిన వ్యక్తి అయినప్పటికీ అతని పేరు మీద ,బినామీల పేరుతో భూములను కొనుగోలు చేస్తూ డీ పట్టా పొందుతున్నారన్నారు. వాంద్రంగి గ్రామ ప్రజలను వేధించడం ద్వారా 0.04 సెంట్లు భూమి పొందారని , సర్వే నెంబర్ 101-1 లో బినామీల పేరుతో డీ పట్టా ద్వారా 80 సెంట్లు , 1.27 సెంట్లు పొందారన్నారు. పొందూరు గ్రామ సర్వే నెంబర్ 175 - 19 లో 0.08 సెంట్ల వీటితోపాటు పలుకొన్ని చోట్ల అక్రమంగా భూములను పొందారని తెలిపారు. రెవెన్యూ పని నిమిత్తం వచ్చిన వారు అడిగినంత ఇవ్వకుంటే అన్నీ సక్రమంగా ఉన్నప్పటికీ ఫైల్స్ పక్కన పడేసి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు.వాంద్రంగిలో మద్దువలస ఛానెల్ ను తవ్వడానికి స్థానికంగా ఉన్న రైతులైన సింహాచలం , రాజ్యలక్ష్మి తదితరులకు ఎన్ఓసి ఇవ్వడానికి శంకర్ రావుకు రూ. 3 లక్షలు డిమాండ్ చేశారని , రూ. 2 లక్షలు తీసుకొని మిగతా సొమ్ము కోసం వారిని వేధిస్తున్నారన్నారు. విఆర్వో చేసిన అవినీతి , భూకబ్జాల చిట్టా పెద్దది ఉందని విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పిర్యాదు చేసిన వారిలో మన్నె అనసూయమ్మ , మన్నె శ్రీనివాస రావు , మన్నె సూర్యకుమారి , మన్నె రాజ్యలక్ష్మి , పిడుగు లక్ష్మి , తదితరులు ఉన్నారు.

# వైకుంఠ ఏకాదశికి వైభవంగా ముస్తాబైన శ్రీ శ్రీ శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి రాతి దేవాలయం

నేడు వైభవంగా మోక్ష ,ఉత్తర ద్వారా ప్రవేశం

ఆలయ వ్యవస్థాపకులు తలారి శకుంతలమ్మ ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ



**గుంతకల్లు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని గుంతకల్లు మండలంలోని కసాపురం గ్రామంలో శ్రీశ్రీశ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవాలయం సోమవారం అంగరంగ వైభవంగా రాతి దేవస్థానం విద్యుత్ కాంతుల తో చుట్టూ పరివార దేవతలతో విరాజిల్లుతున్న శ్రీవారి దేవస్థానం ముస్తాబు చేశారు. ఈ సందరరేగా ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ మాట్లాడుతూ హిందు ధర్మంలో అత్యంత పవిత్రమైన రోజు వైకుంఠ ఏకాదశి ఎంతో ముఖ్యమైనది దీనినే ముక్కోటి ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ పర్వదినం నాడు ఉత్తర ద్వారా దర్శనం చేసుకుంటే జన్మజన్మల పాపాలు తొలగిపోయి ముక్కోటి పుణ్యఫలాలు వస్తాయని హిందువుల నమ్మకం అని తలారి రామ్ చరణ్ తేజ తెలిపారు. సోమవారం రాత్రి 11:55 నిమిషాలకు మోక్ష ద్వారం ప్రారంభమగును తెల్లవారుజామున 4 గంటలకు ఉత్తర ద్వార దర్శనం భక్తాలు చేసుకుని స్వామి అమ్మవారి అనుగ్రహం ఆశీస్సులు పొందా లని,అనంతరం సోమవారం రాత్రి 8 గంటల నుంచి భజన కార్యక్రమాలు నిర్వహించడం జరుగును,మంగళవారం వైకుంఠ ఏకాదశి ఉదయం 8:0 గంటల వరకు మయూరి ఆర్కెస్ట్రా వారిచే భక్తి రంజని కార్యక్రమం ఉదయం 8:0 నుంచి 10:30 వరకు అనంత రం భరతనాట కార్యక్రమాలు నిర్వహించడం జరుగును, అనంతరం స్వామివారి ప్రసాద వితరణ నిర్వహించడం జరుగును, భక్తాదులకు స్వామి వారి దర్శన విషయం లోఎటువంటి ఇబ్బందుల జరగకుండా చూసుకుంటా మని, భక్తాదులు స్వామి అమ్మవారిని దర్శించి వారి అనుగ్రహం ఆశీస్సులు పొందాలని ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ తెలిపారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆలయ వ్యవస్థాపకు లు తలారి శకుంతలమ్మ, ఆలయ ధర్మకర్త తలారి రామ్ చరణ్ తేజ,ఆలయ కమిటీ సభ్యులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముక్తి రామలింగేశ్వర స్వామి హుండీ లెక్కింపు



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ..** స్థానిక రామేశ్వరం లోని ముక్తి రామలింగేశ్వర స్వామి దేవస్థానం హుండీ సోమవారం లెక్కించారు. దాదాపు 5 నెలలకు గాను హుండీ ఆదాయం 2,67,314 రూపాయలని దేవస్థానం ఈవో శ్రీధర్ తెలిపారు. ఈ లెక్కింపులో కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ ఏ కిరణ్ కుమార్ రెడ్డి, ఆలయ ధర్మకర్త సన్నుతి శ్రీనివాసులు, అర్చకులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో ఇరుముడులు కట్టుకొని గోవింద మాలధారుల పాదయాత్ర.





**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 29 ...** రుద్రవరం మండల కేంద్రంలోని శ్రీ వాసాపుర వెంకటేశ్వర స్వామి దేవసానంలో గోవింద మాలధారణ ఉత్సవాలు ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. సోమవారం కొండమాయపల్లె గ్రామం లోని ఆంజనేయ స్వామి ఆలయంలో 15 మంది భక్తులు భక్తిశ్రద్ధలతో ఇరుముడి కట్టుకున్నారు. అనంతరం అక్కడి నుండి కోలాట ప్రదర్శనల మధ్య గోవింద నామస్మరణ చేస్తూ రుద్రవరం మీదుగా వాసాపురం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నంద్యాల పట్టణానికి చెందిన డాక్టర్ హరినాథ్ రెడ్డి కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. పాదయాత్రలో పాల్గొన్న భక్తులందరికీ ఆలయ చైర్మన్ సింగతల మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. 21 రోజుల దీక్ష పూర్తి చేసుకున్న భక్తులు, రేపు వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని స్వామివారికి ఇరుముడులు సమర్పించి మాల విరమణ చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు మరియు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బొందలకుంట గ్రామంలో రైతులకు యూరియా పంపిణీ.

## రైతు సేవా కేంద్రాల్లో రైతు సోదరులకు అందుబాటులో యూరియా బస్తాలు ఉన్నాయి. మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిష్ణారెడ్డి.



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ముద్దనూరు మండలంలోని బొందలకుంట రైతు సేవా కేంద్రంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి మారెడ్డి వెంకట క్రిషా?రెడ్డి తెలిపారు. ఆయన మాట్లాడుతూ బొందలకుంట రైతు సేవా కేంద్రానికి 220 బస్తాలు లేదా 9.9 మెట్రిక్ టన్నులు వచ్చింది అని తెలిపారు.అలాగే యామవరం రైతు సేవా కేంద్రంలో 220 బస్తాలు లేదా 9.9 మెట్రిక్ టన్నులు రైతులకు అందుబాటులో ఉంది అన్నారు. రైతులకు డిబిటి పద్ధతిలో యూరియా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. రైతులు యూరియాను అనవసరంగా వాడరాదు అన్నారు.అవసరం మేరకే ,సిపారస్ చేసిన మేరకే ఆయా పంటలకు వాడుకోవాలి అన్నారు. మండలంలో ప్రస్తుతం యామవరం,బొందలకుంట రైతు సేవా కేంద్రాల్లో 440 బస్తాలు యూరియా అందుబాటులో ఉంది అని వచ్చిన రైతులకు డిబిటి పద్ధతిలో పంపిణీ చేస్తున్నామని తెలిపారు.యూరియాను దుర్వినియోగం చేయరాదు అన్నారు .రానున్న రెండు రోజుల్లో కొత్రపాడు, శెట్టివారి పల్లె,కొత్తపల్లె, కొలవలి రైతు సేవా కేంద్రాలకు ఒక్కొక్క రైతు సే వా కేంద్రానికి 9.9 మెట్రిక్ టన్నుల చొప్పున యూరి యా వ స్తుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహా యకురాలు కల్పన, మహిళా పోలీసు నందిని,పకృతి వ్యవ సాయ సిబ్బంది ముని భూపాలుడు ,శ్రీదేవి, యమున పాల్గొన్నారు.

# ప్రొద్దుటూరు రాజీవ్ సర్కిల్ సిప్ ఇన్ బార్ వద్ద మహిళా సంఘం ఆధ్వర్యంలో ధర్నా

## అర్ధరాత్రి వరకు మద్యం షాపులు తెరవొద్దు

## నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఐద్వా డిమాండ్




**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ...** నూతన సంవత్సరం సందర్భంగా కూటమి ప్రభుత్వం మద్యం షాపులను అర్ధరాత్రి వరకూ తెరిచి ఉంచొద్దని మహిళా సంఘం (ఐద్వా) పొద్దుటూరు కమిటీ డిమాండ్ చేసింది. నూతన సంవత్సరం పేరుతో అర్ధరాత్రి వరకు తెరిచి ఉంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆ సంఘం ఐద్వా జిల్లా కార్యదర్శి ముంతాజ్ బేగం మాట్లాడుతూ ప్రొద్దుటూరు సిపిన్ బార్ వద్ద ధర్నా చేయడం జరిగింది . నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఈ నెల 30 నుంచి జనవరి 1వ తేదీ తెల్లవారు జాము వరకు మద్యం అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గత అనుభవాలు తెలుపుతున్నాయని వివరించారు. యువత మద్యం అధికంగా సేవించి రోడ్లపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారని వెల్లడించారు. రోడ్ల ప్రమాదాలకు గురై కొందరు ప్రాణాలు కోల్పోతున్నారని, దీంతో వారి కుటుంబాల్లో విషాద ఛాయలు కమ్ముకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బెల్ట్‌షాపులు నిర్వహిస్తే తాట తీస్తామని ప్రభుత్వం చెబుతూ గ్రామాల్లో మాత్రం బెల్ట్‌షాపుల పేరుతో విచ్చలవిడిగా మద్యం విక్రయాలు జరుపుతోందని పేర్కొన్నారు. మద్యాన్ని ఆదాయ వనరుగా చూస్తున్న ప్రభుత్వ విధానాన్ని నిలదీస్తేనే కొత్త సంవత్సరం మహిళల జీవితాల్లో వెలుగులు ఉంటాయని చెప్పారు. కోడి పందేల పేరుతో సంక్రాంతిని కూడా క్రాంతి లేకుండా చేసే ప్రయత్నాలను ప్రశ్నించాలని కోరారు. మద్య నియంత్రణ కోసం ప్రయత్నం చేస్తూ కొత్త ఏడాదికి ఆహ్వానం పలకాలని కోరారు. ఈ నెల 30, 31 జనవరి 1వ తేదీల్లో అర్ధరాత్రి వరకు మద్యం షాపులకు అనుమతినివ్వొద్దని, రాత్రి ఏడు గంటలకే మూసివేయాలని డిమాండ్ చేశారు. ఈ ధర్నాలో మహిళా సంఘం నాయకులు గురమ్మ, ప్రమీలమ్మ, విజయ కుమారి, ఝాన్సీ, అన్నపూర?, సూరమ్మ వెంకటలక్ష్మి, శాంతి మరియు సిఐటియునాయకులు పాల్గొన్నారు.

# చెస్ క్రీడాకారున్నీ అభినందించిన మున్సిపల్ కమిషనర్..



**గుంతకల్లు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** ఆదివారం కరా?టకలో ని సింధనూరు లో జరిగిన జాతీయ స్థాయి రాపిడ్ చెస్ టోర్నమెంట్లో 6 రౌండ్లకు గాను 5 రౌండ్ల లో విజయం సాధించి అండర్ 18 విభాగం లో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నా గుంతకల్లు పట్టణానికి చెందిన భూమి రెడ్డి పునీత్ రెడ్డిని మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్ మరియు కార్యాలయ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించారు. భవిషత్తులో మరిన్ని విజయా లు సాధించి పట్టణానికి మంచి పేరు తీసుకు రావాలని పేర్కొన్నారు.

# మహిళల భద్రతకు,ధైర్యానికి, నమ్మకం శక్తి యాప్

## కళాశాల అధ్యక్షులు డా కే మెహబూబ్ భాష



**ఎమ్మిగనూరు డిసెంబర్ 29(ప్రజా జ్యోతి):** మహిళల భద్రతకు ధైర్యానికి నమ్మకం శక్తియాప్ అని ఎస్ఎంఎల్ కళాశాల అధ్యక్షులు డాక్టర్ కే మెహబూబ్ భాష అన్నారు.ఎమ్మిగనూరు పట్టణంలో స్థానిక శ్రీ మహాయోగి లక్ష్మమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ కే మెహబూబ్ భాష అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ హెచ్ కిరణ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పోలీస్ డిపార్ట్మెంట్ వారిచే విద్యార్థినులకు మొబైల్లో శక్తి యాప్ ఉండటం వల్ల చేకూరే లాభం గురించి అవగాహన కల్పించారు.ఈ కళాశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ శక్తి యాప్ మహిళలకు భద్రత,ధైర్యం,నమ్మకం అందించే ఒక ముఖ్యమైన డిజిటల్ సాధనం.ఇది మహిళల రక్షణలో కీలక పాత్ర పోషిస్తోంది అని విద్యార్థినులకు తెలియజేశారు.ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ హెచ్ కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ శక్తి యాప్ అనేది మహిళల భద్రత కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్.ఇది ముఖ్యంగా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే సహాయం అందించడానికి ఉపయోగపడుతుంది అని విద్యార్థినులకు అవగాహన కల్పించారు.పోలీస్ డిపార్ట్మెంట్ కు చెందిన నటరాజు,నాగన్న మాట్లాడుతూ ప్రమాదంలో ఉన్నప్పుడు ఒక్క క్లిక్‌తో పోలీసులకు సమాచారం చేరుతుంది.అత్యవసర బటన్ నొక్కగానే మీ లొకేషన్ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు వెళ్తుంది. వినియోగదారుని స్థానాన్ని కుటుంబ సభ్యులు లేదా పోలీసులు రియల్ టైమ్‌లో తెలుసుకోవచ్చు.సమీప పోలీస్ స్టేషన్ నుంచి వెంటనే సహాయం అందుతుంది అని వారి అనుభవాలతో పాటు,విద్యార్థుల జీవితానికి ఉపయోగపడే పాఠాలు కూడా ఈ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# విధి నిర్వహణలో వివిధ రంగాలలో విశేష ప్రతిభ, అంకితభావం కనబరిచిన రైల్వే ఉద్యోగులను సత్కరించన: ఏడిఆర్ఎం



**గుంతకల్లు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే డివిజన్లలో విధి నిర్వహణలో వివిధ రంగాలలో విశేష ప్రతిభ, అంకితభావం కనబరిచిన రైల్వే ఉద్యోగులను దక్షిణ మధ్య రైల్వే (ఎస్ సి ఆర్) గుంతకల్లు డివిజన్ అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ (ఏడిఆర్ఎం) సోమవారం సత్కరించారు. విధి నిర్వహణలో చూపిన అత్యుత్తమ సేవలు మరియు మంచి పనికి గుర్తింపుగా సిబ్బందికి మెరిట్ సర్టిఫికెట్లు అందజేశారు. అవార్డు పొందిన సిబ్బందిని అభినందిస్తూ, భద్రత, సమయ పాలన మరియు ప్రయాణికుల సౌకర్యాల మెరుగుదల పట్ల వారి నిబద్ధతను ఏడిఆర్ఎం ప్రశంసించారు. రైల్లో ప్రయాణిం చే ప్రజల విస్త ృత ప్రయోజనాల కోసం ఇలాంటి ఉత్తమ పనిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సిబ్బందిని ప్రోత్సహించారు.

# కృష్ణపట్నం సి ఆర్ జెడ్ లో ఆక్రమణలు తొలగించండి మహాప్రభో.

## సునామీ లాంటి ఉప్పెన వస్తే గ్రామం జలమయం.

## జిల్లాస్థాయి అధికారులకు వినతిపత్రం ఇచ్చిన గ్రామస్తులు.




**ముత్తుకూరు, డిసెంబర్ 29( ప్రజా జ్యోతి)** కృషపట్నం సముద్ర తీర ప్రాంతంలో కొంతమంది ఇతర ప్రాంతాల వారు అక్రమంగా ఏర్పాటు చేసుకున్న కోస్టల్ రెగ్యులేషన్ జోన్ ప్రాంతంలోని అక్రమ ఆక్వా గుంటలను తక్షణమే తొలగించాలని న్యాయం చేయండి మహాప్రభోఅంటూ రాష్ట్ర ప్రభుత్వాన్ని క ృష?పట్నం గ్రామస్తులు వేడుకున్నారు. సోమవారం ప్రజా విజ్ఞప్తుల దినం కార్యక్రమంలో గ్రామానికి చెందిన కొంతమంది ఈ దురాక్రమణ పై ఆవేదన వ్యక్తం చేస్తూ గ్రామాన్ని కాపాడండి, పర్యావరణ పరిరక్షణ చట్టాలను సంరక్షించాలి, సునామి లాంటి ఉప్పెన వస్తే క ృష?పట్నం గ్రామం జలమయం అయిపోతుంది అంటూ కన్నీళ్లు పెట్టుకుంటూ జిల్లా స్థాయి అధికారులకు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ చట్టాలను తుంగలో తొక్కి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ ప్రాంతంలో వందల ఎకరాల్లో ఆక్వా సాగు చేస్తున్నారని గ్రామస్తులు కె భవాని శంకర్ తెలియజేశారు. ఇప్పటికే 100 మీటర్ల లోపే ఆక్రమణలు ఉన్నాయన్నారు. గ్రామస్తుల అర్జీ పరిశీలించిన అధికారులు స్పందించారు. సముద్ర తీర ప్రాంత నియంత్రణ మండలి భూభాగంలో ఆక్రమణలను పరిశీలించి తొలగించి తీరుతామని అధికారులు హామీ ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# బొకేలు వద్దు-జ్ఞానం ముద్దు

## పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్



**పత్తికొండ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి) ...** పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాం కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయుటకు హాజరయ్యే కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రభుత్వ అధికారులు మరియు శ్రేయోభిలాషులు పూలు బొకేలు, పూలదండలు, శాలువాలు వంటి సంప్రదాయ వస్తువులు ఇకపై తీసుకురావద్దని నేను స్పష్టంగా కోరుకుంటున్నాను. వాటికి బదులుగా సామాజిక బాధ్యతను ప్రతి బింబించే విధంగా విద్యార్థుల అభ్యున్నతికు ఉపయోగపడే నోటు పుస్తకాలు, పెన్నులు, కథల పుస్తకాలు, అలాగే పర్యావరణ పరిరక్షణకు తోడ్పడే పూల మొక్కలు మరియు ఆరోగ్యానికి ఉపయోగపరమైన పండ్లు మాత్రమే తీసుకొచ్చి అందజేయవలని వినమ్రంగా విజ్ఞప్తి చేయిస్తున్నాను పత్తికొండ శాసనసభ్యులు ఎమ్మెల్యే శ్యామ్ కుమార్ తెలిపారు.

# అక్కయ్య గారికి మాజీ మంత్రి కాకాణి పరామర్శ.



**ముత్తుకూరు, డిసెంబర్ 29 (ప్రజాజ్యోతి)** క ృషపట్నం గ్రామపంచాయతీ ఆర్కాటిపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అక్కయ్య గారి అంకయ్య ఇటీవల కొంత ప్రమాదానికి గురై వైద్య సేవలు తీసుకుంటూ ఇంటి వద్ద ఉండగా సోమవారం రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పరామర్శించారు. ఆరోగ్యం గురించి అడిగి తెలుసుకున్నారు. జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మాజీ మంత్రి పరామర్శ పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా అక్కయ్య గారి వెంకటేశ్వర్లను పరామర్శించారు. ఆపరేషన్ చేయించుకున్న సందర్భంలో ఈ పరామర్శ చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు విషువర్ధన్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లను పరిశీలించిన సీఐ దస్తగిరి బాబు



**రుద్రవరం ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 29 ..** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని రుద్రవరం మండల సమీపంలోని శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి దేవస్థానం మరియు మండల కేంద్రంలో వెలసిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానాల్లో జరుగుతున్న ఏర్పాట్లను సీఐ దస్తగిరి బాబు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆలయాల వద్ద భక్తుల కోసం ఏర్పాటు చేసిన క్యూలైన్లను ఆయన నిశితంగా పరిశీలించి, భక్తుల రద్దీని ద ృష్టిలో ఉంచుకుని పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. దర్శనానికి వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, వసతుల కల్పనలో నిర్లక్ష్యం వహించరాదని ఆయన ఆలయ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ జయప్ప, ఏఎస్ఐ బాలన్న మరియు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ స్మారకార్థం దివ్యాంగులకు దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి రైస్ కుక్కర్లు వితరణ

**మానవతామూర్తి దేవిరెడ్డి లక్ష్మీనరసమ్మ చరితార్థురాలు**

**– వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు రఘునాథరెడ్డి**



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** ... సౌమ్యురాలు, సహృదయురాలు, మంచికి మారుపేరు, మానవతామూర్తి, ఆకలిగొన్నవారి కడుపు నింపే అన్నపూరగా, పరోపకారిగా, ఉత్తమ సహధర్మచారిణిగా, కోరగుంటపల్లి గ్రామంలో గ్రామ స్తులదరి మన్ననలు చూరగొన్న దేవిరెడ్డి కుటుంబంలో మణిదీపం స్వర్గీయ దేవిరెడ్డి లక్ష్మీన రసమ్మ పరిపూర జీవితం అనుభవించి, చరితార్థురాలిగా ఆపరమాత్ముని సాన్నిద్యం చేరుకున్నారని, కోరగుంటపల్లె దేవిరెడ్డి కుటుంబ సభ్యులు త్యాగనిరతి, నాయకత్వలక్షణాలు, సేవాతత్పరత కలిగిన వ్యక్తులుగా జిల్లాలోనే పేరుప్రఖ్యాతలు పొందారని, వారి కుటుంబానికి ఆ దేవుని ఆశీస్సులు ఎల్లవేళలా మెండుగా ఉండాలని వికలాంగుల నెట్ వర్క్ అధ్యక్షులు డాక్టర్ ఇరికిరెడ్డి రఘునాథరెడ్డి పేర్కొన్నారు. వైఎస్ఆర్సిపి సింహాద్రిపురం మండల ఇంచార్జ్ దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి మాత ృమూర్తి దివంగత లక్ష్మీనరసమ్మ ప్రథమవర్ధంతిని పురస్కరించుకుని పట్టణంలోని ముద్దనూరు రోడ్డులోగల వికలాంగుల కమ్యూనిటీ భవనంలో దేవరెడ్డి కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సంస్మరణ కార్యక్రమంలో ప్రముఖులు, ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళి అర్పించారు. వారి పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని రెండునిమిషాల పాటు మౌనం పాటించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి సమకూర్చిన ఎలక్ట్రికల్ రైస్ కుక్కర్లు 20 మంది దివ్యాంగుల కుటుంబాలకు పంపిణీ చేశారు. ఈసందరరేగా దేవిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి సేవాసూర్తేని పలువురు అభినందించారు. ఈకార్యక్రమంలో శ్రీకాంత్ రెడ్డి బావ సారెడ్డి కృషారెడ్డి, వారి సహచరులు సురేష్ నాయక్, పార్నపల్లె నాయుడు, ఎర్రగుడిపల్లె కౌన్సిలర్ బొగ్గిటి పురుషోత్తం, వైఎస్ఆర్సిపి చేనేత విభాగం అధ్యక్షులు ఈశ్వరయ్య, అరుణ్, వాసు తదితరులు పాల్గొన్నారు.

# నెరవేరనున్న నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కోరిక

**భూసేకరణ నివేదికను ప్రభుత్వానికి అందజేసిన జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**ఆమోదించిన కేబినెట్**



**నెల్లూరు, డిసెంబర్ 29 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి ) :** నెల్లూరు జిల్లా వాసుల చిరకాల కోరిక అయిన దగదర్తి విమనాశ్రయం ఏర్పాటుకు ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. ఈ నేపథ్యంలో దగదర్తి విమనాశ్రయం భూసేకరణకు సంబంధించిన సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల రాష్ట్ర ప్రభుత్వానికి అందజేశారు. సోమవారం అమరావతి సచివాలయంలో జిల్లా కలెక్టర్, దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుకు సంబంధించి ప్రభుత్వపరంగా చేపట్టిన కార్యాచరణ, భూసేకరణ పురోగతి నివేదికను ప్రభుత్వానికి అందజేయగా, సదరు నివేదికను క్యాబినెట్ ఆమోదించింది. దగదర్తి విమనాశ్రయం ఏర్పాటు దిశగా విశేషంగా కృషి చేస్తున్న మంత్రులు పొంగూరు నారాయణ, ఆనం రామనారాయణ రెడ్డి, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, కావలి శాసనసభ్యులు డివి కృషా?రెడ్డి ..కి జిల్లా కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. దగదర్తి విమానాశ్రయం ఏర్పాటుతో నెల్లూ రు జిల్లా పారిశ్రామికంగా, ఆర్థికంగా మరింత అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలు పెరిగి జిల్లా సర్వతోముఖాభివృద్ధికి ఇది దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# వైకాపా కార్యకర్తలు, నాయకులకు అండగా ఉంటాము

**రాష్ట్ర మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి భరోసా.**




**ముత్తుకూరు డిసెంబర్ 29( ప్రజా జ్యోతి)** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలకు అండగా ఉంటామని రాష్ట్ర మాజీ మంత్రి డాక్టర్ కాకాని గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం మాజీ మంత్రి బ్రహ్మదేవి గ్రామంలో మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో అక్రమ కేసులతో పాటు వేధింపులు ఎక్కువగా ఉన్నాయని ఆయన ఆరోపించారు. కార్యకర్తకు అన్యాయం జరిగితే పోరాటం చేస్తామని మాజీ మంత్రి పేర్కొన్నారు. సర్వేపల్లి నియోజకవర్గంలో అవినీతి జరుగుతుందని విమర్శించారు. ఇరిగేషన్ శాఖలో దోపిడీకి ప్రణాళిక ఉందని అధికార పార్టీ పైన ఆయన ఆరోపణ గుప్పించారు. గత వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలో సంక్షేమ అభివృద్ధి జరిగిందని నేడు ఈ ప్రభుత్వంలో ఏమీ లేదని మాజీ మంత్రి విమర్శించారు. తమ పరిపాలనలో ప్యాకేజీ అందజేసి పేదలకు న్యాయం చేశామన్నారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షులు విషు?వర్ధన్ రెడ్డి పాల్గొన్నారు

# స్కూల్ లకు ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్ అందజేత



**ఉదయగిరి, డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్)..** సోమవారం నాడు మండల విద్యాశాఖ ాధికారి తోట శ్రీనివాసులు విద్యార్థులకు సంబంధించిన ఎఫ్ ఎల్ ఎన్ మెటీరియల్ ను ప్రధానోపాధ్యా యులకు అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఎఫ్ ఎల్ ఎన్ 75 రోజుల ప్రణాళికలో భాగంగా 75 రోజుల యాక్షన్ ప్లాన్ బుక్లెట్స్, గణిత నంబర్, గేమ్స్ బుక్లెట్స్, చార్టులు, ఫ్లాష్ కార్డ్స్, గణిత విషయ బ్యానర్స్ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేయడం జరిగిందని, స్కై సామర్థ్య విద్యార్థులు, మౌంటెన్ సామర్థ్య విద్యార్థులు, స్ట్రీమ్ సామర్థ్య విద్యార్థులు ఈ మెటీరియల్ను ఉపయోగించుకుని వారి సామర్థ్యాలు, నైపుణ్యాలు మెరుగుపరుచు కొనే విధంగా ఉపాధ్యాయులు బోధించాలని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానో పాధ్యాయులు శ్రీను, మండల విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేసిన జిల్లా వైసీపీ అధ్యక్షులు కాటసాని రాంభూపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే గంగుల నాని



**శిరివెళ్ళ ప్రజా జ్యోతి న్యూస్ డిసెంబర్ 29 ...** శిరివెళ్ల మండల పరిధిలోని మహాదేవపురం గ్రామంలో గ్రామం పుట్టినప్పటి నుండి ఉన్నటువంటి పోలేరమ్మ రస్తా, పొలాలకు మరియు సర్వ నరసింహస్వామి ఆలయానికి రాకపోకలకు సౌకర్యంగా ఉన్న రస్తా ను మట్టి వ్యాపారస్తులు జెసిబి యంత్రాలతో ధ్వంసం చేసి మట్టిని తోడేసి ఇతర ప్రాంతాలకు తరలించి అమ్ముకున్నారని. నిబంధనలకు విరుద్ధంగా అధిక లోతు గుంతలు ఏర్పడే విధంగా మట్టిని తోడేసిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పార్టీలకు కులమతాలకు అతీతంగా తరలివచ్చిన మహదేవాపురం గ్రామ ప్రజల సమక్షంలో ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నంద్యాల జిల్లా అధ్యక్షులు కాటసాని రామ్ భూపాల్ రెడ్డి ఇతర వైసీపీ నేతలు ప్రముఖులు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియ గారికి వినతి పత్రం అందజేశారు. ప్రజలు మండల స్థాయి అధికారులకు ఫిర్యాదులు చేయడం జరిగిందని. 2025 డిసెంబర్14వ తేదీ అర్ధరాత్రి, మరియు 2025 డిసెంబర్ 26వ తేదీ అర్ధరాత్రి పోలేరమ్మ రస్తాను తోడేస్తూ మట్టిని అమ్ముకొనుచున్నారని వినతి పత్రంలో పేర్కొన్నారు. మట్టి వ్యాపారులు అర్ధరాత్రిలు అలజడులు సృష్టిస్తూ భయభ్రాంతులకు పాల్పడుతూ గ్రామస్తులు ఎవరూ అడ్డు రాకుండా రాత్రులకు రాత్రిళ్ళు పోలేరమ్మ రస్తాను త్రవ్వి మట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు పేర్కొన్నారు. శిరివెళ్ల ఎస్ఐ వారి వద్దకు వెళ్లి జెసిబి యంత్రాలను టిప్పర్లను స్వాధీనం చేసుకోవాలని గ్రామస్తులు అందరూ కోరినప్పటికీ ఎటువంటి స్పందన లేదని. ఎంపీడీ సి శివ మల్లేశ్వరప్ప రోడ్డు అభివృద్ధికి గాను ఇచ్చిన తీర్మానం లెటర్ ఆసరాగా చేసుకుని పూర్వం నుండి ఉన్నటువంటి పోలేరమ్మ రస్తా ధ్వంసం చేశారన్నారు. మట్టిని త్రవ్వమని ఎక్కడే గాని అనుమతి ఇవ్వలేదని ఎంపీడీవో అన్నారు. తాసిల్దార్ గారిని కలిసి మట్టి వ్యాపారులపై తగిన చర్యలు తీసుకోవాలని కోరగా మట్టి తవ్వకాలు ఆపాలని స్థానిక పోలీసులకు తెలియజేశారు. జిల్లా ఎస్పీ గారికి కలెక్టర్ గారికి స్థానిక పోలీసులకు తాసిల్దార్ గారికి తెలియజేసి నప్పటికీ ప్రేక్షకపాత్ర వహించడం పట్ల మాజీ ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. చట్ట పరిధిలో ప్రభుత్వ అనుమతులు లేకుండా విలువైన మట్టిని పూర్వం నుండి ఉన్న రహదారిని జెసిబి మిషన్లతో తోడిసి గుర్తు తెలియని వ్యక్తులు అమ్ముకుంటున్నారన్నారు. స్థానిక అధికారులు ఏమి చేయలేక ప్రేక్షక పాత్ర వహిస్తూ ఒకరిపై మరొకరు చర్యలు తీసుకుంటామని పొంతన లేని కాలయాపనతో ఉదాసీన వైఖరి అవలంబిస్తూ మట్టి వ్యాపారులకు అడ్డుకట్ట వేయలేకపోతున్నారని తెలిపారు. పోలేరమ్మ దారిలో గ్రామస్తులం అందరు పొలాలకు వెళ్లి పంటల సాగు చేస్తూ దిగుబడులను సాధిస్తూ గ్రామ ప్రజలందరూ రాకపోకలు సాగించేవారని రెవెన్యూ రికార్డులలో సె_తం దారి ఉన్నదని. ఈ దారి శిరివెళ్ల మండలం లోని పలు గ్రామాల నుండి సర్వ నరసింహస్వామి ఆలయానికి వెళ్లేవారని ఈ దారిలో పూర్వం ఆధ్యాత్మిక పారువేట పల్లకి ఉత్సవాలు సైతం నిర్వహించేవారని ఎంతో చరిత్ర కలిగిన పూర్వపు పోలేరమ్మ రహదారిని మట్టి వ్యాపారులు కొల్లగొట్టి ధ్వంసం చేసి రాకపోకలు లేకుండా దొంగ చాటుగా రాత్రి సమయంలో అన్యాయంగా అక్రమంగా చట్ట విరుద్ధంగా ఎటువంటి అనుమతులు లేకుండా రహదారి తొడేసి అమ్ముకొని సొమ్ము చేసుకుంటూ గ్రామ ప్రజల యొక్క అభిప్రాయాన్ని తీర్మానాలను తుంగలో తొక్కు తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కావున పోలేరమ్మ రస్తాను ధ్వంసం చేసి అక్రమంగా మట్టిని తరలించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జెసిబి యంత్రాలను టిప్పర్లను ట్రాక్టర్లను స్వాధీనం చేసుకొని గ్రామ ప్రజలఅందరికీ న్యాయం చేయాలని పార్టీలకు అతీతంగా తరలివచ్చిన గ్రామ ప్రజల సమక్షంలో జిల్లా కలెక్టర్ కి మాజీ ఎమ్మెల్యే గంగుల నాని వినతి పత్రం అందజేశారు.

# ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి

**జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్.**



**డిసెంబర్ 29 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ ..** వై.ఎస్.ఆర్ కడప జిల్లా పోలీస్ కార్యాలయంలో "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక" కార్యక్రమంలో జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పాల్గొని, జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి వివిధ సమస్యలపై అర్జీలు స్వీకరించారు. ఫిర్యాదు దారులతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను తెలుసుకున్నారు. మొత్తం 106 ఫిర్యాదులు పి జి ఆర్ ఎస్ కు వచ్చాయి. ఈ సందరరేగా ఎస్పీ, ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించి, వాటిని పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులతో ప్రత్యక్షంగా ఫోన్లో మాట్లాడారు. చట్టపరమైన పరిమితులలో నిరీ?త గడువులోపు వాటిని పరిష్కరించాలంటూ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగుల కోసం ప్రత్యేకంగా వీల్ చైర్లను ఏర్పాటు చేశారు. వారి వద్దకు వెళ్లి జిల్లా ఎస్పీ స్వయంగా వెళ్లి ఫిర్యాదు లను స్వీకరించారు. న్యాయం చేస్తామని భరోసా ఇచ్చారు.

ఎస్పీ పేర్కొన్న ముఖ్య అంశాలు :పోలీస్ శాఖ ద్వారా పరిష్కారం అయ్యే ప్రతి ఫిర్యాదును ప్రజలు స్వేఛగా మా దృష్టికి తీసుకురావాలని కోరుతున్నాం. ప్రజల నుండి అందిన సదరు ఫిర్యాదులను నిరీ?త సమయంలో చట్ట పరిధిలో పరిష్కరిస్తాం. ఈ కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు తమ వినతులను విన్నవించుకున్నారు. వాటిపై సంబంధిత పోలీస్ అధికారులతో జిల్లా ఎస్.పి నేరుగా మాట్లాడి సమస్యను చట్టపరిధిలో పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డి.ఎస్.పి ఎన్. సుధాకర్, మహిళా పి.ఎస్ డి.ఎస్.పి బాలస్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డోన్ నుండి జిల్లా శాఖకు ఇద్దరు: యూటీఎఫ్



**డోన్ ప్రజా జ్యోతి...** నంద్యాల జిల్లాలోని నేషనల్ పీజీ కళాశాలలో నిన్న నిర్వహించిన యూటీఎఫ్ యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా 4వ కౌన్సిల్ సభలు ఘనంగా జరిగాయి. ఈ సమావేశానికి నంద్యాల జిల్లా యూటీఎఫ్ అధ్యక్షులు ప్రసాద్ అధ్యక్షత వహించగా, విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయుల సంక్షేమం, భవిష్యత్ కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు.

అనంతరం నిర్వహించిన జిల్లా కమిటీ ఎన్నికల్లో యూటీఎఫ్ రాష్ట్ర పూర్వ గౌరవాధ్యక్షులు నరసింహుడు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎన్నికల అధికారిగా సురేష్ కుమార్, ఎన్నికల పరిశీలకులుగా సుబ్బారెడ్డి వ్యవహరించారు. ఈ ఎన్నికల్లో యూటీఎఫ్ నంద్యాల జిల్లా కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నంద్యాల జిల్లాలో యూటీఎఫ్ సభ్యత్వ విస్తరణ, జనరల్ ఫండ్ బలోపేతం, పోరాటాలు%–ఉద్యమాల నిర్వహణ, ఉపాధ్యాయులకు సేవలు అందించడం, అలాగే సామాజిక స్పృహతో సేవా కార్యక్రమాలు చేపట్టడంలో ముందంజలో ఉన్న డోన్ మరియు ప్యాపలి మండల శాఖలకు గతంలో మాదిరిగానే కీలక పదవులు దక్కాయి. ఈ సందరరేగాయూటీఎఫ్ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులుగా సుబ్బారాయుడు రెండోసారియూటీఎఫ్ నంద్యాల జిల్లా కార్యదర్శిగా అబ్దుల్ లతీఫ్ నాలుగోసారిఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరి ఎన్నిక పట్ల యూటీఎఫ్ డోన్ మరియు ప్యాపలి మండల శాఖలు హర్షం వ్యక్తం చేస్తూ, జిల్లా స్థాయిలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి మరింత బలంగా కృషి చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశాయి.

# ఉద్యోగుల ప్రమోషన్లలో వర్గీకరణ పలాలు దక్కాలి.

**రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్.**




**ముత్తుకూరు ,డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి)** ఉద్యోగుల ప్రమోషన్ల ప్రక్రియలో వర్గీకరణ ఫలాలు దక్కాలని ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు సాల్మన్ అన్నారు. సోమవారం ఏపీ జెన్కో పినాకిని గెస్ట్ హౌస్ నందు ఆంధ్రప్రదేశ్ మాదిగ ఉద్యోగ సంక్షేమ సంఘం సర్వసభ్య సమావేశం జరిగింది. రాష్ట్ర జనరల్ సెక్రటరీ కిరణ్ బాబు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా శ్రీ దామోదరం సంజీవయ్య థర్మల్ పవర్ స్టేషన్ రీజనల్ కమిటీ నాయకులను ఎన్నుకున్నారు. రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ పి భూపతి, రీజినల్ ప్రెసిడెంట్ ఎన్ శివ శంకర్, రీజినల్ కార్యదర్శి ప్రేమ కుమార్, కోశాధికారి మహేష్ బాబు, జాయింట్ సెక్రటరీ శివకృష్ణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ శీనయ్య ను ఎన్నుకున్నారు. ఎగ్జిక్యూటివ్ నెంబర్ గా బాలాజీ, లేడీ రిప్రంజెంటేటివ్ గా సుజాత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఏడిఈ అనంత కుమార్, ఈ ఈ శ్యాం కుమార్, ఏ డి ఈ మస్తాన్ రావు, రమేష్, కిషోర్, మోషే, రాందాస్, గురవప్ప ,తదితరులు పాల్గొన్నారు.

# కాంస్య పతకాలు సాధించిన కోనేరు హంపి

**– శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అభినందనలు..**

**ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకాలు సాధించిన కోనేరు హంపి.**

**అర్జున్ ఇరగేశిలకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు.**



**డిసెంబర్..29( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి)**ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకాలు సాధించిన కోనేరు హంపి, అర్జున్ ఇరగేశిలకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా పోలవరం మండలం చేగొండపల్లి శాప్ డైరెక్టర్ కార్యాల యంలో కొవ్వాసు జగదీశ్వరి మాట్లా డుతూ ఖతార్ లో తెలుగు తేజాలు సాధించిన ఈ విజయం తెలుగు వారితో పాటు, దేశ ప్రజలందరికీ గర్వ కారణం అన్నారు. వరల్డ్ ర్యాపిడ్ చెస్ లో 5 పతకాలు గెలిచిన తొలి క్రీడా కారిణిగా కోనేరు హంపి రికార్డు సృష్టించారని అన్నారు. ఈ రికార్డు, ప్రపంచ ర్యాపిడ్ చెస్ ఛాంపియన్ షిప్ లో కాంస్య పతకాలు నేటియువతకు స్ఫూర్తిప్రదాయకం అని మహిళా లోకానికి ఆదర్శప్రాయమన్నారు. మహిళలు అన్ని రంగాలతో పాటు క్రీడారంగంలోనూ అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ దేశం గర్వించదగ్గ స్థాయికి విజయాలు సాధిస్తున్నారనిఇటువంటి విజయాలను ఆదర్శంగా తీసుకుని కూటమి ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుంటూ ప్రతి ఒక్క క్రీడాకారుడు విజయాలు సాధించే విధంగా తమ ప్రతిభను పెంచుకోవాలని ఆమె సూచించారు. గెలుపే గుర్తింపును తీసుకువస్తుందని అన్నారు.

# కోదండ రామస్వామి ఆలయంలో ఘనంగా ధనుర్మాస పూజలు





- చిన్నారులు , వివాహం కాని కన్నెలతో గొబ్బెమ్మల ఏర్పాటు
- గొబ్బెమ్మలు పెట్టడం ద్వారా చిన్నారులకు ఆరోగ్యం ,విద్య , కన్నెలకీ గ్రహదోషాలు వివాహ యోగం సిద్ధిస్తుంది
- ముక్కోటి ఏకాదశి కి ముమ్మరంగా ఏర్పాట్లు
- ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్** :.ధనుర్మాసాన్ని పురస్కరించుకుని పొందూరు మండల కేంద్రంలో మార్కెట్ ఆవరణంలో వెలసియున్న శ్రీ కోదండ రామస్వామి ఆలయంలో ధనుర్మాస పూజలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఇందులో భాగంగా చిన్నారులు ,వివాహం కాని కన్నెలతో గొబ్బెమ్మల కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమం ఎంతో వైభవంగా జరిగింది. చిన్నారులు ,మహిళలు భక్తిశ్రద్ధలతో ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణంలో రంగవల్లులతో ఏర్పాటు చేసిన ప్రదేశాలలో ఉంచి వాటిని గంధం ,కుంకుమ ,పుష్ప అక్షింతలతో అలంకరించి ఆలయ ప్రాంగణంలో ఉంచారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు పొందూరు జగన్నాథ ఆచార్యులు వేద మంత్రోర్చనల మధ్య గోదా రంగనాథ స్వామి వారిని అర్చించి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు . ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ ధనుర్మాసంలో గొబ్బెమ్మలను పెట్టి పూజించడం ద్వారా గోదా రంగనాథ స్వామి కృపకు అటునత పాత్రులు కాగలరని తెలిపారు. వీటితోపాటు చిన్నారులకు ఆరోగ్యం ,విద్య , కన్నెలకు గ్రహదోషాలు తొలగి వివాహ యోగం సిద్ధిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా నేడు మంగళవారం నాడు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణంలో. ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతున్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాట్లు ముమ్మరంగా చేశామని పేర్కొన్నారు.

## గుర్తు తెలియని మహిళ వైద్యం అందిస్తూ ఉండగా మృతి



**కూనవరం ప్రజాజ్యోతి డిసెంబర్ 29:** మండలంలోని చూచిరేవుల గ్రామంలో గుర్తుతెలియని మతిస్థిమితం లేని ప్రతిరోజూ భిక్షాటన చేసుకునే ఆమె స్థానిక కాటా జనార్ధన్ రావు ఇంటి ముందు ఉన్న చెట్టు కింద స్పృహ కోల్పోయి ఉండటం చూసిన అక్కడివారు సర్పంచ్ సెక్రటరీ కి సమాచారం అందించడంతో వారు ఆమె పరిస్థితిని గమనించి పోలీస్ వారికి సమాచారం అందించారు పోలీస్ వారు అక్కడికి చేరుకొని ఆమెను వెనువెంటనే 108 సహాయంతో కోతులు గుట్ట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యం అందిస్తూ ఉండగా ఆమె మృతి చెందినట్టు వైద్యులు నిర్ధారించారు మృతురాలి వయసు సుమారు 56 నుంచి 60 సంవత్సరాలు ఉండవచ్చునని ఎవరికైనా ఏమైనా తెలిసి ఉంటే మృతదేహాన్ని గుర్తించి సమాచారం అందించాలని అలాగే వారి బంధువులు ఉంటే పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని తీసుకు వెళ్ళవలసిందిగా ఎస్ఐ బొడ్డు రామకృష్ణ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారని పోలీసు వారు మృతదేహం ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉంచినట్టు వారు తెలియజేశారు.

## మున్సిపల్ సమావేశంలో చైర్మన్ సప్త శైల రాజేష్




**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణం నందు మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశము సోమవారం మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి వార్డు సభ్యులు కోఆప్షన్ నెంబర్లు హాజరయ్యారు. వివిధ అంశములపై తీర్మానము చేశారు. అందులో ప్రజారాజ్య శాఖలో ప్రతిదినము ఇంటింటి చెత్తలను తీసుకొని పోవుటకు ఆటోలు, సిసి రోడ్లు, మురికి కాలువలు, కరెంటు స్తంభాలు, కొళాయి కనెక్షన్లు వివిధ రకాల అంశాలపై ర్యాటిపై రయాటిఫై చేయుటకు కౌన్సిల్ వారి ఆముదం కొరకు ఉంచడం అయినది. వైయస్ నగర్ జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్, నెహ్రూ నగర్ పట్టణంలోని వివిధ కాలనీ లలో అభివృద్ధి కొరకు మొత్తం 25 అంశాలపై 2026 హ 2027 సంవత్సరమునకు 120790000 రూపాయలు మొత్తములను ఖర్చు చేయుటకు గాను పరిపాలన మంజూరు నిమిత్తం కౌన్సిల్ వారు ఆమోదం తెలిపారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ కమిషనర్ ప్రసాద్ గౌడ్, వార్డ్ మెంబర్లు కో ఆప్షన్ నెంబర్లు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకత పాటించాలి - తహసీల్దార్ సంజీవ రెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 29 ( ప్రజా జ్యోతి )** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన వినతులను తక్షణమే పరిష్కరించాలని తహసీల్దార్ సంజీవ రెడ్డి తెలిపారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఎ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జీలకు పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఎఈ శివ కుమార్, ఎపిఓ లక్ష్మి నారాయణ పాల్గొన్నారు.

## సి.కె.దిన్నె గంగమ్మ దేవస్థానంలో శాశ్వత హుండీల లెక్కింపు



**చింతకొమ్మ దిన్నె ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** చింతకొమ్మదిన్నె మండలం కొత్తపేట గ్రామంలో ఉన్న శ్రీ గంగమ్మ దేవత దేవస్థానంలో శాశ్వత హుండీల లెక్కింపు కార్యక్రమం ఈరోజు (30-12-2025, మంగళవారం) ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి శ్రీ ఎం. కృష్ణనాయక్ గారు తెలిపారు. ఈ హుండీల లెక్కింపు కార్యక్రమం దేవాదాయ శాఖ అధికారులు మరియు ఆలయ పాలక మండలి సభ్యుల సమక్షంలో జరుగుతుందని ఆయన వెల్లడించారు. భక్తుల నుండి హుండీల ద్వారా వచ్చిన కానుకలను నిబంధనల ప్రకారం లెక్కించి నమోదు చేయనున్నట్లు తెలిపారు.

# పీ4 టీమ్ ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి.

సీఎం చంద్రబాబు ఆశయ సాధన కృషి చేయాలని కొవ్వాసు జగదీశ్వరి

నియోజకవర్గంలో పేదరికాన్ని పీ 4 తో నిర్మూలించే అంశంపై చర్చ కొవ్వాసు జగదీశ్వరి

. సమాజంలో పేద - ధనిక మధ్య వ్యత్యాసం తగ్గేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన- పీ 4 కార్యక్రమాన్ని.

చంద్రబాబు ఆశయ సాధన మేరకు సమాజంలో పేద - ధనిక మధ్య వ్యత్యాసం తగ్గేందుకు పీ 4 టీమ్ క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలన్నారు.




**డిసెంబర్.. 29( ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** సమాజంలో పేద - ధనిక మధ్య వ్యత్యాసం తగ్గేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పీ 4 కార్యక్రమాన్ని సక్రమంగా అమలు చేసి సీఎం చంద్రబాబు ఆశయ సాధన కృషి చేయాలని రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. పోలవరం నియోజకవర్గంలోని క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ (శాప్) డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ని నియోజకవర్గ పి4 టీమ్ సభ్యులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పోలవరం నియోజకవర్గంలో పేదరికాన్ని పీ 4 తో నిర్మూలించే అంశంపై చర్చ కొవ్వాసు జగదీశ్వరి తో చర్చించినారు. ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ పీ4 ను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన ఆవశ్యకతను పి4 టీం సభ్యులకు వివరించారు. నియోజకవర్గంలో పేదరికాన్ని అరికట్టడమే లక్ష్యంగా దాతలను ప్రేరేపించి, ముందుకొచ్చే విధంగా పీ4 టీమ్ పనిచేయాలని సూచించారు. పి4 కింద పేదరిక నిర్మూలనకు ముందుకు వచ్చే దాతలకు అన్ని విధాలుగా సహకరించాలన్నారు. బంగారు కుటుంబాల ఎంపికలో కూడా పీ4 టీమ్ ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు. సీఎం చంద్రబాబు ఆశయ సాధన మేరకు సమాజంలో పేద %-% ధనిక మధ్య వ్యత్యాసం తగ్గేందుకు పీ 4 టీమ్ క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, పి ఫోర్ టీం సభ్యులు తదితరులు ఉన్నారు..

## కడపలో నూతన సంవత్సరం సందర్భంగా బేకరీలపై మునిసిపల్ అధికారుల తనిఖీలు



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 29** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి ఆదేశాల మేరకు, కడప నగరంలో నూతన సంవత్సరం సందర్భంగా భారీగా కేకులు తయారు చేస్తున్న పలు బేకరీ షాపులలో మునిసిపల్ అధికారులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ తయారీ జరుగుతున్న ప్రదేశాలు శుభ్రంగా ఉన్నాయా లేదా, ఉపయోగిస్తున్న ముడి పదార్థాల నాణ్యత ఎలా ఉందో స్వయంగా పరిశీలించారు. కేక్ తయారీ సమయంలో శుభ్రత, నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని బేకరీ యాజమాన్యాలకు సూచించారు. నాణ్యత, శుభ్రత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ డా. రమేష్, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ హరిణి, మునిసిపల్ ఎడ్యుకేషన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం సభ్యులు, ఇంచార్జ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు, పూజిత్ తదితరులు పాల్గొన్నారు.

## భూములు రిసర్వేపై అవగాహన ర్యాలీ




**గుంతకల్లు డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి):** రైతుల భూములు ఎటువంటి ఇబ్బందులు లేకుండా రీసర్వే చేసి పట్టాదారు పుస్తకాలు ఇవ్వడం ద్వారా సమస్యలు పూర్తిగా తొలగిపోతాయని రిసర్వే డిప్యూటీ తహసీల్దార్ యమ్. రాజ్ కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ చేపడుతున్న ఈ సర్వే ప్రాజెక్టులో భాగంగా పేస్- 4లో భాగంగా సోమవారం మండలంలోని నెలగొండ, కసాపురం గ్రామాలలో రీసర్వేపై రెవెన్యూ అధికారులు అవగాహన సదస్సు ర్యాలీ నిర్వహించి, గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ మాట్లాడుతూ రైతులు రీసర్వే సిబ్బందికి సహకరించి తమ భూములను రీసర్వే చేయించుకోవాలని కోరారు. కార్యక్రమంలో జడ్పిటిసి కె.కదిరప్ప, ఎంపీపీ హేమలత, నెలగొడ ఇన్చార్జి బి. రమేష్, మండల సర్వేయర్ మంజుల, గ్రామ రెవెన్యూ అధికారి చంద్ర, గ్రామ సర్వేయర్ సత్యవీరుడు పాల్గొన్నారు.

## కడప నగరపాలక సంస్థలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక పి జి ఆర్ ఎస్ కార్యక్రమం



**కడప ప్రజాజ్యోతి డిసెంబర్ 29 :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి సోమవారం నాడు నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నగర ప్రజల నుంచి అందిన వివిధ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను కమిషనర్ ప్రత్యక్షంగా స్వీకరించి, వాటి పరిష్కారానికి సంబంధించి సంబంధిత శాఖాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల సమస్యలు వేగంగా పరిష్కారమయ్యేలా తగిన సూచనలు, ఆదేశాలను అధికారులకు జారీ చేశారు. ఏ విభాగానికి సంబంధించిన సమస్యలు అయినా ఆలస్యం చేయకుండా తక్షణ చర్యలు తీసుకుని, ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని కమిషనర్ గారు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శ్రీ రాకేష్, ఎస్ఈ చెన్నకేశవ రెడ్డి, డెప్యూటీ కమిషనర్ రాంబాబు, సిటీ ప్లానర్ శైలజ, హెల్త్ ఆఫీసర్ రమేష్‌తో పాటు అన్ని శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మోటార్ సైకిళ్ల సైలెన్సర్లు ధ్వంసం



**డోన్ ప్రజాజ్యోతి :** పట్టణంలో 34 మోటార్ సైకిళ్లకు చట్టవిరుద్ధంగా సైలెన్సర్లు మార్పు చేసినట్లు పోలీసులు గుర్తించారు. మార్పు చేసిన సైలెన్సర్ల వల్ల అధిక శబ్దం ఉత్పన్నమై శబ్ద కాలుష్యం ఏర్పడుతోంది. ఈ శబ్దాల కారణంగా ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలిగి అశాంతి నెలకొంటోంది. ఇలాంటి విచక్షణ లేని చర్యలపై కఠిన చర్యలు తప్పవని డోన్ పట్టణ పోలీసులు హెచ్చరించారు. నూతన సంవత్సరం వేడుకల దృష్ట్యా నిబంధనలు విరుద్ధంగా ఉల్లంఘించిన వాహనాలను సీజ్ చేస్తారు. నిబంధనలు అతిక్రమించిన వాహనదారులపై చట్టప్రకారం కేసులు నమోదు చేస్తారు. నంద్యాల ఎస్పీ,డోన్ డీఎస్పీ ఆదేశాల మేరకు ఈ ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయి. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ ఇంతియాజ్ భాష, పట్టణ ఎస్ఐలు శరత్ కుమార్ రెడ్డి,నాగేంద్ర మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రూ. 35. 87 కోట్ల అంచనాతో మండలపరిషత్ బడ్జెట్

- ఆమోదించిన కార్యవర్గం
- మండల ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపకల్పన
- ఎంపీపీ కిల్లి ఉషారాణి





**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్:**మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. 2026 - 27 ఏడాదికి 35 కోట్ల 87 లక్షల 51 వేయిగా ఆదాయాన్ని అంచనాగా చూపగా రూ.35 కోట్ల 70 లక్షల 73 వేల వ్యయంగా అంచనా వేస్తారు. దీంతో రూ.16 లక్షల 78 వేలు మిగులుగా నిర్ణయించారు. 2025 - 26 ఏడాదికి రూ.35 కోట్ల 38 లక్షలు ఆదాయాన్ని చూపగా రూ. 35 కోట్ల 21 లక్షలు వ్యయంగా 16కోట్ల 29 లక్షల 954 మిగులు ఆదాయాన్ని చూపారు. 2026 - 27 ఏడాదిలో సిబ్బంది జీతాలకు 3 కోట్ల 35 లక్ష్యాలు గాను ఉపాధి పథకానికి రూ.31 కోటి 50 లక్షలు గా నిర్ణయించారు. బడ్జెట్ తీర్మానానికి సభ్యులందరూ ఏకగ్రీవంగా తీర్మానించడం తో బడ్జెట్ ఆమోదమైంది. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయం నుండి మంజూరు అవుతున్న డెత్ సర్టిఫికెట్ల మంజూరు లో తీవ్ర జాప్యం జరుగుతుందని పొందూరు తహసీల్దార్ కార్యాలయం దీనిపై శ్రద్ధ తీసుకోవాలని తుంగపేట సర్పంచ్ వేణుగోపాల్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిల్లి ఉషారాణి మాట్లాడుతూ మండల అభివృద్దే లక్ష్యంగా ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్ రూపొందించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల, ఎంపిడిఓ వాసుదేవ రావు, పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ, దుంపల అప్పన్న డిప్యూటీ ఎంపిడిఓ , సర్పంచులు బుడుమూరు పోలినాయుడు , పప్పల వేణుగోపాల్,కిలాన జ్యోతి, ఎంపిటిసిలు వాడగా పద్మ ,చెల్లమాంబ ,తాడివలస ,కింతలి వైద్య సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

# టిడిపి పట్టణ అధ్యక్షుడిగా కాజా సాహెబ్



**ఉదయగిరి,డిసెంబర్ 29 ( ప్రజా జ్యోతి న్యూస్) :** : ఉదయగిరి శాసనసభ్యులతో పట్టణ అధ్యక్షుడు గాజులు సాహెబ్ టిడిపి ఉదయగిరి పట్టణ అధ్యక్షుడిగా గాజుల కాజా సాహెబ్(బాబు) ను నియమిం చినట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం నాడు సాయంత్రం బస్టాండ్ సెంటర్లో ఆయన అభిమానులు బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. అనంతరం ఖాజా సాహెబ్ మాట్లాడుతూ పార్టీ కోసం తన సేవలను గుర్తించి తనను పట్టణ టిడిపి అధ్యక్షుడుగా నియమించినందుకు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ కు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వహించి అందరికి న్యాయం జరిగేటట్టు తన వంతు కృషి చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి పార్టీ నాయకులు మట్ల లక్ష్మయ్య మట్ల రామయ్య,బిచ్చల సురేష్, అల్లూరి అంకయ్య,వెంకటేశు,నారాయణ, జమీర్, ముస్తఫా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు సంస్థల విధులు , భాధ్యతలపై అవగాహన కార్యక్రమం






**జి సిగడాం, ప్రజా జ్యోతి న్యూస్ :**జి సిగడం మండలంలో యూత్ క్లబ్ బెజ్జిపురం పురం స్వచ్ఛంద సేవా సంస్థ ఇండియా లిటరసీ ప్రాజెక్ట్ సహకారంతో జి.సిగడాం మండలంలోని హై స్కూల్స్ ,కేజీబీవీ, ఏపీ మోడల్ ,కళాశాలల నుంచి ఇద్దరు చొప్పున ఇద్దరు బాలల హక్కుల సంఘాల లీడర్స్ కి ఎక్స్పోజర్ విజిట్ లో భాగంగా పలు సంస్థల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జి.సిగడంలోని పోలీస్ స్టేషన్, ప్రైమరీ హెల్త్ సెంటర్, ఎం .ఆర్. సి. లకు తీసుకొని వెళ్లి ఆయా సంస్థల యొక్క విధులు , బాధ్యతలు మరియు అందించే సేవలు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్. ఐ వి .సందీప్ కుమార్, (ఉమెన్ కానిస్టేబుల్) డి .వాసంతి కుమారి, హాస్పిటల్లో (కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎన్. సత్యం నాయుడు , టి సతీష్ కుమార్ ,సిహెచ్ శ్రీనివాసరావు (ఫైలెట్), సిహెచ్ .కిరణ్ (సీనియర్ అసిస్టెంట్ , డి రాఘవ స్టాఫ్ నర్స్, జి కృష్ణవేణి హెల్త్ సూపర్వైజర్ , జి మహేష్ బాబు ల్యాబ్ టెక్నీషియన్ , ఎంఆర్సి లో ఎంఈఓ 2 ఎం శ్రీనివాసరావు ,సి. ఆర్. ఎం. టి నాగరాజు ,డేటా కె.శ్రావణి ,పి అప్పలనాయుడు, ఎ అప్పలనాయుడు, విద్యాసాధి ,విజయ్ కుమార్ ,విద్యార్థులు పాల్గొన్నారు.

# తక్కువ ధరకే మొబైల్ ఫోన్ వస్తుందనుకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదు




**బాపట్ల డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ల రికవరీలో బాపట్ల జిల్లా పోలీసులు విశేష ప్రతిభ కనబరిచారని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ తెలిపారు. గత మూడు నెలల కాలంలో సుమారు రూ.74.60 లక్షల విలువైన 373 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేసినట్లు సోమవారం జిల్లా పోలీస్ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా బాధితులకు మొబైల్ ఫోన్లను ఎస్పీ స్వయంగా అందజేశారు.ప్రస్తుత జీవన విధానంలో మొబైల్ ఫోన్ మన జీవితంలో కీలక భాగంగా మారిందని ఎస్పీ పేర్కొన్నారు. మొబైల్ పోతే కేవలం ఫోన్ మాత్రమే కాకుండా అందులోని విలువైన వ్యక్తిగత సమాచారం, డేటా కోల్పోయే ప్రమాదం ఉందన్నారు. ఈ నేపథ్యంలో మిస్సింగ్ మొబైల్ ఫోన్లను ట్రేస్ చేసేందుకు జిల్లాలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ వేగంగా రికవరీ చర్యలు చేపట్టామని తెలిపారు. స్పెషల్ డ్రైవ్ ద్వారా గత 15 రోజుల్లోనే 253 మొబైల్ ఫోన్లను గుర్తించి స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జిల్లా ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు మొత్తం రూ.7.17 కోట్ల విలువైన 3,301 మొబైల్ ఫోన్లను రికవరీ చేసి సంబంధిత బాధితులకు అందజేసినట్లు ఎస్పీ వివరించారు. ఈ ఫోన్లను రాష్ట్రంతో పాటు ఇతర రాష్ట్రాల్లోనూ గుర్తించి తిరిగి అందించడం జరిగిందన్నారు. ఈ విజయంలో కృషి చేసిన ప్రత్యేక బృందం, జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని ఆయన అభినందించారు. ప్రజలు తమ మొబైల్ ఫోన్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించిన ఎస్పీ, ఫోన్ పోయిన వెంటనే సిమ్ కార్డును బ్లాక్ చేయించి, బ్యాంక్‌కు లింక్ అయిన మొబైల్ నంబర్‌ను మార్చుకోవాలని తెలిపారు. అలాగే మొబైల్ యొక్క ఐ,ఎం,ఈ,ఐ నంబర్లు, బిల్లుతో కలిసి సమీప పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయవచ్చని లేదా కేంద్ర ప్రభుత్వ సి,ఈ,ఐ,ఆర్ పోర్టల్‌లో ఫిర్యాదు నమోదు చేసుకోవచ్చన్నారు. తక్కువ ధరకు ఎక్కువ విలువ గల సెకండ్ హ్యాండ్ మొబైల్ ఫోన్లు విక్రయించేందుకు ఎవరైనా ప్రయత్నిస్తే ప్రజలు కొనుగోలు చేయరాదని ఎస్పీ హెచ్చరించారు. అనుమానాస్పదంగా మొబైల్ ఫోన్లు అమ్మేవారిపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. బహిరంగ ప్రదేశాల్లో దొరికిన మొబైల్ ఫోన్లను వాడకుండా సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని ఆయన కోరారు.

# కనిపించని కలివికోడి పేరుతో కోట్ల రూపాయలు గోల్ మాల్

-సమగ్ర దర్యాప్తు చేయాలి సిపిఐ డిమాండ్

అట్లూరు మండలంలో బినామీ పట్టాలతో కలివికోడి డబ్బులు మటుమాయం

హైకోర్టు ,రెవెన్యూ వ్యవస్థలను మోసగించి కాసుల వర్షం కురిపించిన ఒక ప్రముఖ రాజకీయ నాయకుడు




**బద్వేల్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్):** బద్వేల్ నియోజకవర్గం అట్లూరు మండలంలో ప్రపంచంలోనే అరుదైన కలిగి కోడి నల్లమల ఫారెస్ట్ నందు ఉందని ఆ మండలంలో కొంతమంది లబ్ధిదారుల నుండి భూములు తీసుకున్నారని వారికి అరకోరా పరిహారం చెల్లించారని అయితే కొంతమంది చేతివాటం ప్రదర్శిస్తూ నకిలీ పట్టాదారు పాస్ పుస్తకాలు ఆధార్ కార్డులు సేకరించి ఒకే వ్యక్తి రెండు చోట్ల ఏ విధంగా లబ్ధి పొందుతారని వారు ప్రశ్నించారు సోమవారం సిపిఐ కార్యాలయం జేవిభవన్లో జరిగిన సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ ఏరియా కార్యదర్శి మస్తాన్ మాట్లాడుతూ. .....ఇప్పటికే దీనిపైన వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నటువంటి నేపథ్యంలో కొంతమంది అవినీతి అక్రమార్కులు అధికార ఆర్థిక అండ దండలతో కోర్టును ఆశ్రయించి కోట్ల రూపాయలు ప్రభుత్వం నుండి తీసుకున్నారని జరిగినటువంటి అవినీతిలో సమగ్రమైన దర్యాప్తు చేపట్టాలని ఇంకా మరిన్ని విషయాలు బయటకు వచ్చే పరిస్థితులు ఉన్నాయని మనసులే మాయం చేస్తూ అబ్రకదబ్ర అన్నచందంగా భూములు లేకపోయినా కలివికోడి పేరుతో నకిలీలు సృష్టించిన వైనం అనేక ఉన్నాయని ఇప్పటికే వన్య మృగాల పేరుట కలివికోడి పేరుతో హెచ్చిస్తున్న డబ్బు వృధా అవుతుందే తప్ప మరొకటి కాదని కనిపించని కలివి కోడి కోసం కోట్ల రూపాయలు కుమ్మరంచడం ఏమిటని అందులో ఇలాంటి అక్రమార్కులు చొరబడి ప్రభుత్వ ధనాన్ని లూటీ చేస్తా ఉంటే అరికట్టలేని పాలక ప్రభుత్వాలు అధికార యంత్రాంగం ఏం చేస్తున్నాయని వారు ప్రశ్నించారు కలివికోడి దందా అంతా ఇంతా జరగలేదని అందుకే ఉన్నత స్థాయి అధికారులతో విచారణ చేపట్టి రెవిన్యూ హైకోర్టును తప్పుదోవ పట్టించిన అక్రమార్కుల పై కేసు నమోదు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమస్య అధికారులు పట్టించుకోకపోతే ఆందో ళన చేస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిపిఐ పట్టణ కార్యదర్శి బాలు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ నాయకులు ఏసన్న పాల్గొన్నారు.

# విద్యార్థిని నిజాయితీని మెచ్చుకున్న అర్బన్ సీఐ లింగప్ప




**బద్వేల్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మండలం రఘునాధపురం గ్రామానికి చెందిన పారం వెంకటరమణ గాండ్ల వీధిలో నడుచుకుంటూ పోతూ తన పర్స్ పోగొట్టుకున్నాడు. పోగొట్టుకున్న పర్సు శ్రీ చైతన్య స్కూల్ లో ఆరవ తరగతి చదువుతున్న ఏక వర్ణిక కు దొరికింది దొరికిన పర్సును ఏక వర్ణిక వెంటనే తల్లిదండ్రులతో కలిసి పోలీస్ స్టేషన్కు తీసుకొని వచ్చి పర్సును యజమానికి అందజేయవలసినదిగా అర్బన్ సిఐ లింగప్ప కు తెలిపింది పర్సును పోగొట్టుకున్న పారం వెంకటరమణ గారిని గుర్తించి స్టేషన్కు పిలిపించి బద్వేల్ అర్బన్ సీఐ లింగప్ప పాప చేతనే పర్సును వెంకటరమణ గారికి అందజేశారు. ఈ పర్సులో 11500 రూపాయలు నగదు ఏటీఎం కార్డ్స్ క్రెడిట్ కార్డ్స్ ఉండినాయి పర్సు తీసుకున్న వెంకటరమణ విద్యార్థినికి పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు పోలీసులు పాప మంచితనాన్ని మరియు ఒక విద్యార్థిగా చూపించిన బాధ్యతను అభినందించి పాపను మంచి విలువలతో పెంచిన తల్లిదండ్రులను అభినందించారు ఇదేవిధంగా ప్రతి విద్యార్థిని విద్యార్థులు కూడా మంచి నడవడికను ఏర్పరచుకొని విలువలతో జీవించాలని అర్బన్ సిఐ లింగప్ప తెలిపారు.

# యోగ విద్య శాశ్వత సంపద

తరతరాలపాటు నిలిచే జీవన శాస్త్రం : ఎమ్మెల్యే నరేంద్ర వర్మ




**బాపట్ల డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** యోగ విద్య ఒక అద్భుతమైన జీవన విధానమని, తరతరాలపాటు అజరామరంగా నిలిచే భారతీయ సంపద యోగ అని బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు పేర్కొన్నారు.బాపట్ల జిల్లా జిల్లెల్లమూడిలో మూడు రోజుల పాటు నిర్వహించిన జాతీయస్థాయి యోగాసన ఛాంపియన్షిప్%-%2025 ముగింపు సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ%ఔ% యోగ అభ్యాసకులు చేసిన శాస్త్రీయ ఆసనాల ప్రదర్శనలు ప్రేక్షకులను విస్మయానికి గురిచేశాయని అన్నారు. శరీరాన్ని ధనుస్సు వలె సులువుగా మలుచుకుంటూ చేసిన ఆసనాలు యోగ శక్తిని చాటాయని కొనియాడారు.దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భిన్న సంస్కృతులు, జీవన శైలుల ప్రజలను ఒకే వేదికపై ఏకతాటిపైకి తీసుకువచ్చే శక్తి యోగకు మాత్రమే ఉందని ఎమ్మెల్యే వ్యాఖ్యానించారు. జాతీయస్థాయిలో విజేతలుగా నిలిచిన వారు అంతర్జాతీయ వేదికపై దేశానికి గౌరవం తీసుకురావాలని ఆకాంక్షించారు.యోగాసనాల పట్ల సమాజంలో ఆసక్తి పెంపొందించడంలో ఇలాంటి ఛాంపియన్షిప్‌లు కీలక పాత్ర పోషిస్తాయని, ప్రతి ఒక్కరూ అపోహలు విడిచిపెట్టి మంచి గురువుల వద్ద శిక్షణ పొంది నిత్య యోగాభ్యాసం చేయాలని పిలుపునిచ్చారు.పశ్చిమ బెంగాల్‌కు చెందిన అనీషా భౌమిక్‌కు ‘ఛాంపియన్ ఆఫ్ ఛాంపియన్షిప్’ ట్రోఫీని ఎమ్మెల్యే నరేంద్ర వర్మ చేతుల మీదుగా అందజేశారు. మూడు రోజుల పాటు పండుగ వాతావరణంలో పోటీలకు ఆతిథ్యం ఇచ్చిన జిల్లెల్లమూడి శ్రీ విశ్వజనని పరిషత్ యాజమాన్యాన్ని ఆయన ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో ఇండియన్ యోగ ఫెడరేషన్, రాష్ట్ర యోగ అసోసియేషన్ ప్రతినిధులు, నిర్వాహకులు, క్రీడాకారులు, యోగాభ్యాసకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అన్నమయ్య జిల్లాను యధావిధిగా కొనసాగించండి

## ఏపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి




**రాయచోటి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** గతంలో ఉన్న మాదిరిగానే అన్నమయ్య జిల్లాను కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అన్నమయ్య జిల్లా ప్రధాన కార్యదర్శి వంగిమల్ల రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.సోమవారం డిఆర్ఓ కు వినతిపత్రం అందజేసిన అనంతరం అన్నమయ్య జిల్లా రైతు సంఘం కార్యదర్శి హరినాధ నాయుడుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఈ ప్రాంత ప్రజలు జీర్ణించుకోలేనిదన్నారు.జిల్లా కేంద్రం ఏర్పడి సుమారు మూడు సంవత్సరాలు పూర్తి అయిందని,ఇప్పుడిప్పుడే ఈ ప్రాంతం అభివృద్ధి పథంలో పయనిస్తున్నదని,అటువంటి సమయంలో జిల్లాను తొలగించడం సమంజసం కాదని ఆయన అభిప్రాయపడ్డారు.ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని తిరిగి అన్నమయ్య జిల్లాను యధావిధిగా కొనసాగించాలని ఆయన ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు.జిల్లా కేంద్రం సమీపంలో ఉండటం వల్ల ఈ ప్రాంత రైతులకు ఎంతో సౌకర్యంగా ఉందని, అనవసర ఖర్చులు తగ్గి ఆర్థికంగా నిలదొక్కుకుం టున్నారని,ఈ పరిస్థితుల్లో జిల్లాను తొలగించడం వంటి ఆలోచన ఈ ప్రాంతానికి శరాఘాతమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు .రాయచోటి జిల్లా కేంద్రంగా ఉండడంవల్ల నిరుద్యోగులకు సైతం ఉపాధి అవకాశాలు మెరుగయ్యాయని, వెనుకబడిన ఈ ప్రాంతానికి జిల్లా కేంద్రం వల్ల ఇప్పుడిప్పుడే ఉపాధి అవకాశాలు ఊపందుకున్నాయని ఆయన తెలిపారు.రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై అన్నమయ్య జిల్లాను తొలగించి,రాయచోటి నియోజకవర్గాన్ని మదనపల్లి జిల్లాలో విలీనం చేస్తున్నట్టు వార్తలు వస్తున్నాయని,ఈ వార్తలు ఈ ప్రాంతానికి చెందిన ప్రతి ఒక్కరిని ఆవేదనకు గురి చేస్తున్నాయని,వెంటనేనిర్ణయాన్ని సమీక్షించుకోవాలని రంగారెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

# మదనపల్లె వద్దు రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగించాలి

## మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి




**రామాపురం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** మదనపల్లి వద్దు రాయచోటి అన్నమయ్య జిల్లా కేంద్రంగా కొనసాగించాలని మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథ్ రెడ్డి డిమాండ్ చేశారు, రామాపురం లో సోమవారం మండల నాయకులు కార్యకర్తలు తో కలసి ద్వారకనాథ్ రెడ్డి నివాసము నుండి భారీ ర్యాలీ తో కార్యాలయాల సముదాయం నుంచి మూడు రోడ్లు కూడలి వరకు ర్యాలీగా వచ్చి అనంతరం రోడ్డుపై టైర్లతో మంటలు వేసి మదనపల్లి వద్దు రాయచోటి ముద్దు అంటూ వినాదాలు చేశారు. అనంతరం తాసిల్దార్ కార్యాలయం కు వచ్చి వినతి పత్రాన్ని వారు తహశీల్దార్ కు అందించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రాయచోటి అన్నమయ్య జిల్లాను జిల్లా కేంద్రంగా చేసి పరిపాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు. అందరికీ అందుబాటులో ఉన్న అన్నమయ్య జిల్లా రాయచోటిని జిల్లా కేంద్రం చేశారని. ప్రస్తుతం మదనపల్లి జిల్లాలో కలపడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. మదనపల్లిలో కలపడం వల్ల రాయచోటి నియోజకవర్గం ప్రజలకు మదనపల్లి జిల్లాకు వెళ్లాలంటే 100 కిలోమీటర్లు దూరం వెళ్ళాల్సి ఉంది అన్నారు. జిల్లాలను కలిపే ముందు ప్రజా అభిప్రాయాలను తెలుసుకోకుండా మదనపల్లి కలపడం చాలా బాధాకరంగా ఉందన్నారు. రాయచోటి ని జిల్లా కేంద్రంగా చేయకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆయన అన్నారు.జిల్లా కేంద్రాన్ని తొలగింపు తో ప్రజలు మనోవేదనకు గురవుతున్నారని ఆయన తెలిపారు. ఈ విషయాలను ప్రియతమా ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దృష్టికి యువ నాయకులు, మంత్రివర్యులు నారా లోకేష్ దృష్టికి తీసుకొని వెళ్ళి అన్నమయ్య జిల్లా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సురేందర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్ రమేష్ రెడ్డి. యూనిట్ ఇంచార్జ్ ఎస్ మహబూబ్ బాషా. నాగభూషరెడ్డి. ఎం ఎల్ వెంకట్రామిరెడ్డి. సహదేవరెడ్డి. రేఖం బ్రదర్స్ ఆంజనేయులు. ప్రదీప్ కుమార్ రెడ్డి. భయ్యా రెడ్డి.వినోద్ కుమార్ రెడ్డి. మాజీ జెడ్పిటిసి నాగ సుబ్బారెడ్డి. అజాంబాషా. హరి ప్రసాద్. బూత్ ఇన్చార్జులు. చిట్టి రెడ్డి. తిమ్మారెడ్డి సుధాకర్. కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

# పందులను తరలించండి మహాప్రభో నివాసితుల ఆవేదన...!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 29,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** మండల కేంద్రమైన జి. కొండూరులో గవర్నమెంట్ హాస్పటల్ వెళ్లే దారిలో పందులు విచ్చలవిడిగా సంచరిస్తూ స్వైర విహారం చేస్తుండటంతో,నివాసితులు పందులను తరలించి మమ్ములను ఆదుకోవాలి మహాప్రభో అని వేడుకుంటున్నారు. ఈ పందుల స్వైర విహారంతో అనేక అంటూ వ్యాధులు ప్రభావితం అవుతాయేమోని, భయపడుతూ ఉన్నామని, నివాసితులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా పట్టించుకునే వారు కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పందులు ఇండ్ల ఆవరణల్లో వంటపాత్రలను దుర్గంధం చేస్తున్నాయని, తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై నడవాలంటే చిన్నపిల్లలు జంకుతున్నారని ఆరోపిస్తున్నారు. నిత్యం అనేక మంది రోగులు గవర్నమెంట్ హాస్పిటల్ కు ఇదే దారిలో వెళ్లే క్రమంలో వందులు గుంపులు, గుంపులుగా స్వైర విహారం చేస్తుంటే భయపడుతూ, వేళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సం బంధించిన అధికారులు పందులు బెడద లేకుండా తగు చర్యలు తీసుకోవాలని నివాసతులు కోరుతున్నారు.

# దారి సమస్య పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపిన తమటం వారి పల్లె గ్రామ ప్రజలు



**రాయచోటి, డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** రాయచోటి మండలం మాధవరం గ్రామంలోని కంచరపల్లి కాలనీ నుంచి తమటం వారి పల్లె గ్రామానికి దారి సమస్య పరిష్కరించినందుకు జిల్లా కలెక్టర్కు ఆ గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా దారి సమస్యతో తాము ఇబ్బంది పడుతున్నామని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు రాయచోటి తాసిల్దార్ ఈ సమస్యను పరిష్కరించారని ఆ గ్రామ ప్రజలు పేర్కొన్నారు. సోమవారం ఉదయం రాయచోటి కలెక్టరేట్లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా డిఆర్ఓ మధుసూదన రావును కలిసి జిల్లా కలెక్టర్కు, రాయచోటి తాసిల్దార్ కు మరియు జిల్లా పాలన యంత్రాంగానికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

# రాయచోటి ప్రజల ఆత్మఘోష ర్యాలీకి పిలుపు

**రాయచోటిని అన్నమయ్య జిల్లా కేంద్రంగా యథాతథంగా కొనసాగించాలని కోరుతూ, ఈ నెల 31వ తేదీ (బుధవారం) నాడు శాంతియుత ప్రజా ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలియజేస్తున్నాం.**

**స్థలం: రాయచోటి ఎస్.ఎన్. కాలనీ –వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం**

**సమయం: ఉదయం 9:00 గంటలకు ప్రారంభం**





**రాయచోటి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలనే న్యాయమైన, ప్రజాస్వామ్య డిమాండ్తో నిర్వహించనున్న ఈ “అన్నమయ్య జిల్లా ప్రజల ఆత్మఘోష ర్యాలీ” నేడు చారిత్రాత్మక అవసరంగా మారింది. కూటమి ప్రభుత్వ వైఖరితో రాయచోటికి జరుగుతున్న అన్యాయాన్ని తిప్పికొట్టాలంటే, ప్రజలంతా ఏకతాటిపై నిలబడి తమ గళాన్ని గట్టిగా వినిపించాల్సిన అవసరం ఉందని నాయకులు పిలుపునిస్తున్నారు.రాయచోటి జిల్లా కేంద్రంగా కొనసాగాలనే ప్రజల ఆకాంక్షను బలంగా వ్యక్తపరుస్తూ, రాయచోటి ప్రజల ఆత్మాభిమానాన్ని, గౌరవాన్ని కాపాడే దిశగా ఈ ర్యాలీ నిర్వహించనున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న ప్రతి మండలం, ప్రతి గ్రామం, ప్రతి పల్లె నుంచి ప్రతి పౌరుడు పెద్ద ఎత్తున పాల్గొని, తమ ఐక్యతను చాటాలని విజ్ఞప్తి చేస్తున్నారు.అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని యథాతథంగా కొనసాగించాలని కోరుతూ, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో, ఈ నెల 31వ తేదీ (బుధవారం) ఉదయం 9 గంటలకు, రాయచోటి ఎస్.ఎన్. కాలనీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుంచి బంగ్లా వరకు శాంతియుత ర్యాలీ నిర్వహించబడుతుంది.ఈ శాంతియుత ప్రజా ఉద్యమంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా పాల్గొని, రాయచోటి హక్కుల కోసం, అన్నమయ్య జిల్లా గౌరవం కోసం తమ గళాన్ని వినిపించాలని మనవి చేస్తున్నాము.

# ఎంపి కేశినేని చిన్ని ని మర్యాదపూర్వకంగా కలిసిన అంకెం ఇందిరా ప్రియదర్శిని...!!!



**జి.కొండూరు:( డిసెంబర్ 29,ప్రజా జ్యోతి బ్యూరో బి.నాగేశ్వరరావు జి.కొండూరు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు మైలవరం నియోజకవర్గ రైతు ప్రధాన కార్యదర్శి అంకేం సురేష్,సతీమణి రాష్ట్ర ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకేం ఇందిరా ప్రియదర్శిని ఎన్టీఆర్ జిల్లా తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం వినగడప గ్రామ రైతులు మర్యాదపూర్వకంగా కలిశారు. వినగడప, అనుముల్ లంక పంప్ హౌస్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని పైప్ లయన్ రిపేర్, మోటార్ రిపేర్ చెయ్యించాలని ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) ని రాష్ట్ర ఇరిగేషన్ డెవెలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ అంకెం ఇందిరా ప్రియదర్శిని తో పాటు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు.రబీ సీజన్ కు ఈ పంప్ హౌస్ లు చాలా ముఖ్యమని కావున త్వరగా చెయ్యించాలని కోరగా ఎంపీ కేశినేని చిన్ని సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గంపలగూడెం మండల పార్టీ అధ్యక్షులు మానికొండ రామకృష్ణ, ఎన్టీఆర్ జిల్లా రైతు అధ్యక్షులు మాచినేని రాజేశ్వరరావు, వినగడప నీటి సంఘం అధ్యక్షులు, పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రామాపురంలో. గొప్పగా హిందూ సమ్మేళనం






**రామాపురం డిసెంబర్ 29 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లో ఈరోజు హిందూ సమ్మేళనం కార్యక్రమం గొప్పగా జరిగినది ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కమలానంద భారతి స్వామీజీ భువనేశ్వర్. పీఠం. గన్నవరం స్వామీజీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో భయావుల శ్రీనివాస్ గారు హిందూ ధర్మ ఆర్ఎస్ఎస్ గూర్చి హిందువులకు వివరంగా మాట్లాడారు తర్వాత స్వామీజీ కూడా ప్రజలకు హిందువుల సంప్రదాయం గూర్చి మనం ఎలా ఉండాలి ఏమి చేయాలి . ఎలా ఉండాలి భార్య భర్త ఎలా ఉండాలి అన్నదమ్ములు ఎలా ఉండాలి హిందూ ధర్మం ఎలా కాపాడుకోవాలి పలు ధర్మ ఇందు సంప్రదాయాల గురించి ఆయన తెలిపారు కార్యక్రమంలో మాన్యశ్రీ కమలనంద భారతి స్వామీజీ మరియు పయ్యావుల శ్రీనివాసులు లక్కిరెడ్డిపల్లి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి. సరస్వతి పల్లె మాజీ సింగల్ విండోఅధ్యక్షుడు. పెద్దిరెడ్డి సర్పంచ్ అయోధ్య పురంనాగభూషణ్ రెడ్డి సర్పంచ్ వెంకటరెడ్డి . మండల టిడిపి నాయకుడు సురేందర్ రెడ్డిఅన్నమయ్య జిల్లా విశ్వ హిందూ పరిషత్ ఉపాధ్యక్షులు వీరారెడ్డి లక్కిరెడ్డిపల్లె ప్రఖండ అధ్యక్షులు ప్రసాద్ రెడ్డి. చిన్న రెడ్డి. దామోదర్ నాయుడు. సాయిబాబా. రాజశేఖర్. వెంకట నారాయణ రెడ్డి. మళ్ళి రెడ్డి రెడ్డప్ప రెడ్డి. హిందూ బంధువులందరూ భారీ సంఖ్యలో పాల్గొన్నారు

# రాయచోటీని జిల్లా కేంద్రంగా కొనసాగించాలి


## పిడిఎస్ యు ఆధ్వర్యంలో ఆందోళన




**రాయచోటి డిసెంబర్ 29 ప్రజాజ్యోతి :** అన్నమయ్య జిల్లా కేంద్రంగా రాయచోటిని కొనసాగించాలని కోరుతూ పిడిఎస్ యు ఆధ్వర్యంలో రాయచోటి పట్టణంలో సోమవారం మాసాపేట ప్రాంతంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద ఆందోళన వ్యక్తం చేసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పిడిఎస్ యు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.అంకన్న మాట్లాడుతూ .. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటిలోని అన్ని ప్రాంతాలకు పరిపాలన రవాణా సులభతరం అవుతుందని, మదనపల్లె జిల్లా ప్రకటించారని, నేడు జరిగిన మంత్రివర్గ ఆమోదం తెలపడం బాధాకరమని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. 2024 లో సార్వత్రిక ఎన్నికల ప్రచారానికి రాయచోటికి వచ్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాయచోటినిఅన్నమయ్య జిల్లాగా కొనసాగిస్తామని వేలాది మంది ప్రజల ముందు హామీ ఇచ్చారని గుర్తుకు చేశారు.అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న రాయచోటి ప్రాంతం తీవ్ర కరువు పీడత ప్రాంతమని కరువుతో తీవ్రత కారణంగా ఇతర ప్రాంతాలకు ప్రధానంగా యువత వలసలు వెళుతున్నారన్నారు. కావున ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పునరాలోచన చేసి అన్నమయ్య జిల్లాను రాయచోటి కేంద్రంగానే కొనసాగించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్ యు రాయచోటి నియోజకవర్గం నాయకులు సుబ్బయ్య, బాబ్జాన్, మురళి, మధు, హనుమంతరావు , మన్సూర్, సలీం, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

# నూతన సంవత్సరం సందర్భంగా మద్యం అమ్మకాల వేళలను సవరించాలి

## ఎక్సైజ్ సిఐ కి వినతి పత్రం ఇచ్చిన ఐద్వా సంఘం బద్వేల్ పట్టణ కమిటీ




**బద్వేల్ డిసెంబర్ 29 (ప్రజా జ్యోతి న్యూస్) :** అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం బద్వేల్ పట్టణ గౌరవాధ్యక్షులు కే శ్రీనివాసులు మాట్లాడుతూ నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డిసెంబర్ 30 నుండి జనవరి ఒకటో తేదీ తెల్లవారు జాము వరకు మద్యం అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నట్లు గత అనుభవాలు తెలుపుతున్నాయన్నాయన్నారు. యువత మద్యం అధికంగా సేవించి రోడ్లపై అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ప్రజలకు ముఖ్యంగా మహిళలకు తీవ్ర అసౌకర్యం కలిగిస్తున్నారన్నారు. అలాగే రోడ్లపై ప్రమాదాలకు గురి అయ్యి కొందరు ప్రాణాలు కోల్పోతున్నారు. కావున డిసెంబర్ 30 నుండి జనవరి వరకు మద్యం అమ్మకాలను రాత్రి 7 గంటల వరకే జరిగేలా ప్రభుత్వము నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నామన్నారు. ఆదాయం కోసం మద్యాన్ని ప్రోత్సహిస్తున్న ప్రభుత్వాన్ని నిలవేస్తేనే కొత్త సంవత్సరం మహిళల జీవితాల్లో వెలుగులు నింపుతుందన్నారు. మా సమస్యలను సీఐ ఎక్సైజ్ ద్వారా ప్రభుత్వానికి తెలపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం బద్వేల్ పట్టణ ఉపాధ్యక్షురాలు బాలమ్మ ఐరన్ బి మస్తాన్ బి పద్మ రత్నమ్మ కమిటీ సభ్యురాలు మళ్ళీ రోసమ్మ ఫాతిమా కూరాకు. రామలక్ష్మమ్మ కాలువపల్లె రాములక్షుమ్మ , మా బున్ని జాన్వి ఖాదర్ బీ మల్లీశ్వరి ఆంధ్రప్రదేశ్ చేతి వృత్తి దారుల సంఘం బద్వేల్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు సుబ్బరాయుడు శ్రీనివాసులు నాగార్జున ఆవాజ్ నాయకులు షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# రిలీజ్ ముంగిట మరో ట్రైలర్.. చూశారా?




ప్రభాస్ 'రాజాసాబ్' నుంచి మరో ట్రైలర్ వచ్చేసింది. రెండు రోజుల క్రితం హైదరాబాద్‌లో ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగింది. ఈ కార్యక్రమంలోనే ట్రైలర్ రిలీజ్ చేస్తారేమోనని అభిమానులు ఆశపడ్డారు కానీ ఆదికాస్త ఆలస్యమైంది. ఇప్పుడు దాన్ని విడుదల చేశారు. గతంలో తీసుకొచ్చిన ట్రైలర్‌కి ఏ మాత్రం తగ్గకుండా ఇది ఉంది. ఇందులో కామెడీ, హారర్ లాంటి ఎమోషన్స్ బాగానే చూపించారు. ఈ సినిమా.. జనవరి 9న థియేటర్లలోకి రానుంది. 8వ తేదీన రాత్రి ప్రీమియర్లు కూడా వేస్తున్నారు. అయితే ప్రభుత్వం నుంచి అనుమతి వస్తే ప్రీమియర్లు, టికెట్ రేట్ల గురించి క్లారిటీ రావొచ్చు. లేదంటే మాత్రం 8వ తేదీ సెకండ్ షోల నుంచి సినిమా రిలీజ్ అవుతుంది. ఇందులో ప్రభాస్ సరసన మాళవిక, నిధి అగర్వాల్, రిద్ధి కుమార్ హీరోయిన్లుగా చేశారు. సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. మారుతి దర్శకుడు. తమన్ సంగీతమందించాడు.

# ట్రెండింగ్ రీల్‌తో.. పెళ్లి తేదీని ప్రకటించిన అల్లు శిరీష్



అల్లువారి ఇంట త్వరలో పెళ్లి బాజాలు మోగనున్నాయి. టాలీవుడ్ ప్రముఖ నిర్మాత అల్లు అరవింద్ చిన్న కుమారుడు, స్టార్ హీరో అల్లు అర్జున తమ్ముడు అల్లు శిరీష్ త్వరలో వివాహబంధంలోకి అడుగుపెట్టబోతున్న విషయం తెలిసిందే. తన ప్రియురాలు నయనిక తో అల్లు శిరీష్ నిశ్చితార్థం ఇటీవలే ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. దీంతో వీరి పెళ్లి గురించి అభిమానులు ఆతృతగా ఎదురుచూస్తున్నారు. ఈ నేపథ్యంలో వెడ్డింగ్ డేట్‌ను అల్లు శిరీష్ అధికారికంగా ప్రకటించారు. వచ్చే ఏడాది మార్చి 6న వివాహం జరగనున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా ఆసక్తికర వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోన్న ఓ పాటతో అల్లు అర్హ, అల్లు అయాన్‌తో కలిసి రీల్ చేస్తూ పెళ్లి తేదీని ప్రకటించారు అల్లు శిరీష్. 'బాబాయ్ పెళ్లి ఎప్పుడు..?' అని పిల్లలు అడగ్గా.. 'మార్చి 6, 2026' అని సమాధానం ఇచ్చారు. ఆ తర్వాత 'సంగీత్ ఎప్పుడు ఉంటుంది..?' అని ప్రశ్నించగా.. 'మనం దక్షిణాదివాళ్లం.. అలాంటివి చేసుకోం' అని చెప్పారు. ఈ రీల్ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతోంది. ఇది చూసిన నెటిజన్లు సంతోషం వ్యక్తం చేస్తూ కామెంట్స్ పెడుతున్నారు. కాగా, శిరీష్-నయనకది ప్రేమ వివాహం. వారిద్దరికీ హీరో నితిన్ భార్య ఏర్పాటు చేసిన ఫంక్షన్‌లో తొలిసారి పరిచయం ఏర్పడింది. ఆ సమయంలో ఏర్పడిన పరిచయం ప్రేమగా మారి, ఇప్పుడు పెళ్లికి దారి తీసింది. ఇరు కుటుంబ సభ్యుల అంగీకారంతో వీరు వివాహబంధంలోకి అడుగుపెట్టనున్నారు. అల్లు శిరీష్ చివరిసారిగా 2024లో విడుదలైన యాక్షన్-కామెడీ ఫాంటసీ చిత్రం 'బడ్డీ' లో కనిపించారు.




# పెద్ది నుండి సర్‌ప్రైజ్.. అసలు ఈ నటుడిని గుర్తు పట్టలేకపోతున్నాముగా!

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ నేషనల్ అవార్డు విన్నర్ బుచ్చిబాబు సానా కాంబినేషన్‌లో తెరకెక్కుతున్న భారీ చిత్రం 'పెద్ది' నుంచి మరో ఆసక్తికర అప్‌డేట్ బయటకు వచ్చింది. ఈ సినిమాలో అప్పలసూరి అనే కీలక పాత్ర ఫస్ట్ లుక్‌ను మేకర్స్ సోమవారం (డిసెంబర్ 29) విడుదల చేశారు. అయితే ఈ పోస్టర్ చూసిన అభిమానులు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. పోస్టర్‌లో కనిపిస్తున్న వ్యక్తి ఎవరో గుర్తుపట్టలేక చాలా మంది ఫ్యాన్స్ ముక్కున వేలేసుకున్నారు. తర్వాత అది జగపతి బాబు అని తెలిసి ఆశ్చర్యానికి లోనయ్యారు. స్టైలిష్, పవర్‌ఫుల్ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న జగపతి బాబు, ఈసారి మాత్రం పూర్తిగా భిన్నమైన అవతారంలో దర్శనమివ్వబోతున్నారు. 'పెద్ది' సినిమాలో అప్పలసూరి పాత్ర కోసం జగపతి బాబు పూర్తిగా తన రూపాన్ని మార్చుకున్నట్లు ఈ ఫస్ట్ లుక్ స్పష్టంగా చెబుతోంది. గడ్డం, రఫ్ లుక్, కళ్లలో కనిపించే ఇంటెన్సిటీతో ఆయన పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉండబోతుందో అర్థమవుతోంది. ఈ మధ్య కాలంలో తనకు సరిపోయే బలమైన పాత్రలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న జగపతి బాబు, ఈ సినిమాలో మరో మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ ఇవ్వబోతున్నాడని టాక్. ఈ ఫస్ట్ లుక్‌ను విడుదల చేస్తూ 'పెద్ది' మూవీ టీమ్ తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) అకౌంట్‌లో పెద్దిలో అప్పలసూరిగా అద్భుతమైన జగపతి బాబు. ఓ బలమైన, ప్రభావవంతమైన పాత్రలో అతని మాస్టర్‌క్లాస్ పర్ఫార్మెన్స్ చూడటానికి సిద్ధంగా ఉండండి. పెద్ది మార్చి 27, 2026న ప్రపంచవ్యాప్తంగా రిలీజ్ కానుంది అని ట్వీట్ చేసింది. ఈ పోస్టర్‌ను రామ్ చరణ్ కూడా తన సోషల్ మీడియా అకౌంట్‌లో షేర్ చేస్తూ ప్రశంసలు కురిపించారు. "స్క్రీన్‌కు అతడు తీసుకొచ్చే ఇంటెన్సిటీ మరెవరి వల్లా సాధ్యం కాదు. జగపతి బాబు గారిని పెద్దిలో అప్పలసూరిగా చూడటం చాలా సంతోషంగా ఉంది" అని ట్వీట్ చేశారు. రామ్ చరణ్, జాన్వీ కపూర్ జంటగా నటిస్తున్న ఈ చిత్రాన్ని ఉప్పెన ఫేమ్ బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాకు లెజెండరీ కంపోజర్ ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తున్నారు.




# మళ్లీ మాతృగడ్డపై ప్రియాంక మోహన్

బహుభాషా నటీనటులకు అడ్వాంటేజ్ ఏమిటంటే ఏదో ఓ భాషలో అవకాశాలు వస్తూనే ఉండటం. అలా 2016లో వంద కథే హెల్లా అనే కన్నడ చిత్రం ద్వారా కథానాయికగా పరిచయం అయిన శాండిల్ వుడ్ బ్యూటీ ప్రియాంక మోహన్. ఆ తరువాత తెలుగులో శ్రీకారం, నాని 'గ్యాంగ్ లీడర్' వంటి చిత్రాల్లో నటించే అవకాశాలను పొందారు.ఆ తరువాత వెంటనే కోలీవుడ్ ఆహ్వానించింది. ఇక్కడ డాక్టర్, డాన్ వంటి హిట్ చిత్రాల్లో నటించారు. సూర్య సరసన ఎదర్కుమ్ తుణిందవన్, ధనుష్‌తో కలిసి కెప్టెన్ మిల్లర్ చిత్రాల్లో నటించారు.

అలా ఈమె చివరిగా ధనుష్ స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'జాబిలమ్మ నీకు అంత కోపమా' చిత్రంలో ఓ స్పెషల్ సాంగ్‌లో నటించారు. అదేవిధంగా తెలుగులో ఓజీ చిత్రంలో నటించారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రియాంక మోహన్‌ను మళ్లీ మాతృభాష ఆహ్వానించింది. ఈమె చాలా గ్యాప్ తరువాత కన్నడంలో భారీ చిత్రంలో నటిస్తున్నారు. శివరాజ్ కుమార్, యువ నటుడు డాలీ ధనుంజయ హీరోలుగా నటిస్తున్న తాజా చిత్రం 666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్..

ఇందులో నటి ప్రియాంక మోహన్ కథానాయకిగా నటిస్తున్నారు. వైశాక్ జే.ఫిలింస్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రానికి హేమంత్ ఎం.రావ్ దర్శకత్వం వహిస్తున్నారు. కాగా ఈ చిత్రంలో నటి ప్రియాంక మోహన్ ఫస్ట్‌లుక్ పోస్టర్ విడుదల చేశారు. అది ఇప్పుడు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతోంది. తాను ఇంతకుముందు నటించిన చిత్రాలకు పూర్తి భిన్నంగా నటనకు అవకాశం ఉన్న పాత్రను ఈ చిత్రంలో పోషిస్తున్నట్లు ప్రియాంక మోహన్ పేర్కొన్నారు.




# అఖండ 2తో మరోసారి సత్తా చాటిన బాలయ్య.. యూఎస్ మార్కెట్‌లో అరుదైన రికార్డు

నందమూరి నటసింహం బాలకృష్ణ హీరోగా, సంయుక్త మీనన్ హీరోయిన్‌గా దర్శకుడు బోయపాటి శ్రీను తెరకెక్కించిన భారీ అవైటెడ్ సీక్వెల్ 'అఖండ 2' బాక్సాఫీస్ వద్ద మంచి ఓపెనింగ్స్‌తో దూసుకెళ్తోంది. కొన్నేళ్ల క్రితం సంచలన విజయం సాధించిన 'అఖండ'కు సీక్వెల్‌గా 'అఖండ 2: తాండవం' పేరుతో విడుదలైన ఈ చిత్రం, మిశ్రమ స్పందనలు వచ్చినప్పటికీ బాలయ్య రికార్డుల పరంపరను కొనసాగిస్తోంది. ముఖ్యంగా నార్త్ అమెరికా మార్కెట్‌లో బాలకృష్ణకు ఉన్న క్రేజ్ మరోసారి రుజువైంది. 'అఖండ 2'తో కలిపి బాలయ్య వరుసగా ఐదు సినిమాలు యూఎస్‌లో 1 మిలియన్ డాలర్ల గ్రాస్ వసూళ్ల మార్క్‌ను అందుకోవడం విశేషంగా మారింది. ఈ జాబితాలో అఖండ 1, వీరసింహారెడ్డి, భగవంత్ కేసరి, డాకు మహారాజ్, అఖండ 2 ఉన్నాయి. సీనియర్ హీరోగా ఇలా వరుసగా ఐదు సినిమాలు ఈ స్థాయిలో వసూళ్లు సాధించడం చాలా అరుదైన రికార్డుగా నిలుస్తోంది. ఇదే కాకుండా, బాలయ్య నార్త్ అమెరికాలో మొత్తం ఆరు 1 మిలియన్ డాలర్ల సినిమాలు కలిగిన ఏకైక సీనియర్ హీరోగా కూడా రికార్డు సృష్టించారు. ఈ లిస్ట్‌లో 'గౌతమీపుత్ర శాతకర్ణి' సినిమా కూడా ఉండటం విశేషం. దీంతో టాలీవుడ్ సీనియర్ హీరోలలో యూఎస్ మార్కెట్ విషయంలో బాలకృష్ణదే స్పష్టమైన ఆధిపత్యంగా సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. క్రిటిక్స్ టాక్ ఎలా ఉన్నా, అభిమానుల మద్దతు మరియు బాక్సాఫీస్ స్థిరత్వంతో బాలయ్య తన మార్కెట్ పవర్‌ను మరోసారి నిరూపించారు. 'అఖండ 2' విజయం నందమూరి అభిమానులకు మాత్రమే కాకుండా, సీనియర్ హీరోలకూ స్ఫూర్తినిచ్చే రికార్డుగా నిలుస్తోంది. ఇక బాలయ్య ప్రస్తుతం గోపిచంద్ మలినేని దర్శకత్వంలో ప్రస్తుతం ఎన్బీకే 111 చిత్రం చేస్తున్నాడు. ఈ మూవీ కూడా శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. వచ్చే ఏడాది చిత్రాన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఈ చిత్రం కూడా బాలయ్యకి బంపర్ హిట్ అందిస్తుందని విశ్వసిస్తున్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com